Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 179 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 22-07-2025 పేజీలు :12 వెల :2/-

# అధికారులూ.. అలర్ట్

హైదరాబాద్ : వర్షాల నేపథ్యం లో జిల్లా కలెక్టర్లు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాల ని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. సోమవారం స చివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమం త్రి వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువ నమోదైనప్పటి కి, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో రాజధాని హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.వాతావరణ సూచనలకు అనుగుణం గా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీమ్‌లను పంపించడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు ఫీల్డ్ లో హైదరాబాద్ నగరం లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయం తో పనిచేయాలన్నారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జ రిగే నష్టాల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు.



సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమం త్రి వీడియోకాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం తక్కువ నమోదైనప్పటి కి, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో రాజధాని హైదరాబాద్ నగరంలో 150 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు.వాతావరణ సూచనలకు అనుగుణం గా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే టీమ్‌లను పంపించడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్లకు సంబంధించిన ఉన్నతాధికారులు ఫీల్డ్ లో హైదరాబాద్ నగరం లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయం తో పనిచేయాలన్నారు. జిల్లాల్లో పిడుగుపాటుతో జ రిగే నష్టాల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ అందించే వర్ష సూచనలను వెంటనే అన్ని గ్రామాలకు చేరవేసేలా కలెక్టర్లు బాధ్యత వహించాలన్నారు. దీంతో కనీసం

- ప్రజలకు ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత మీదే
- నిరంతరం గ్రామాలకు వాతావరణశాఖ సమాచారం చేరవేయండ
- మూడు గంటల ముందే రైతులు, ప్రజలను అప్రమత్తం చేయాలి
- ఏజెన్సీ, మారుమూల గిరిజన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు



# ఆపరేషన్ సింధూర్‌పై కేంద్రం కీలక వ్యూహం

## పార్లమెంట్‌లో ప్రధాని కార్యాలయంలో కీలక భేటీ

న్యూఢిల్లీ,: పార్లమెంట్ వర్షాకల సమావేశాలలో తాజాగా నెలకొన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని కార్యాలయంలో మంగళవారం కీలక సమీక్షా సమావేశం జరిగింది. భేటీకి ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షత వహించారు. సమావేశానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర న్యాయమంత్రి కిరణ్ రిజిజు, మాజీ మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్లమెంట్‌లో పార్టీ దృష్టికి తీసుకురావాల్సిన కీలక విషయాలు, నిర్ధారించాల్సిన వ్యూహాలపై చర్చ జరిగింది. ఇటీవలి కాలంలో ప్రతిపక్షాల దూకుడు, తమ దెబ్బకు తాళలేక ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న సందర్భాలపై సమీక్షించారు. దీనిలో భాగంగా వచ్చే వారం లోక్‌సభలో చర్చకు రానున్న ఆపరేషన్ సింధూర్ అంశంపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. దీనికి సంబంధించి వివరణాత్మకంగా సభ్యులను సిద్ధం చేయాలని, ప్రతిపక్షాల దాడులకు సమర్థవంతంగా ప్రతిఉత్తరాలు ఇవ్వాలని నిర్ణయించారు.

అలాగే అభివృద్ధి, సంక్షేమ పథకాలు, బడ్జెట్ విధానాలను పార్లమెంట్‌లో సమర్థంగా ప్రస్తావిస్తూ ప్రజల మద్దతు పెంచుకునేలా వ్యూహం రూపొందించనున్నారు. సమావేశం అనంతరం పలువురు నేతలు పార్లమెంట్ ప్రాంగణంలో పార్టీ ఎంపీలతో ప్రత్యేకంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇటీవల వచ్చిన విమర్శలు, సోషల్ మీడియా ప్రచారం, పశ్చిమ బెంగాల్, కేరళ వంటి రాష్ట్రాల్లో పాలనాపరమైన అంశాలపై ప్రతిపక్షాల దాడులపై ఎలా స్పందించాలో ఈ భేటీలో చర్చించారని సమాచారం. మొత్తం మీద మోదీ నేతృత్వంలో బీజేపీ కీలకమైన పార్లమెంటరీ వ్యూహాన్ని రూపొందిస్తోంది.

# అచ్యుతానందన్‌కు రెడ్ సెల్యూట్



కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్. అచ్యుతానందన్ (101) సోమవారం మధ్యాహ్నం 3.30గంటలకు కన్నుమూశారు. గతనెల 23న గుండెపోటుతో పట్టొం ఎస్‌యుటి ఆస్పత్రిలో చేరగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్టు) సంస్థాపక సభ్యుడైన అచ్యుతానందన్ జీవితాంతం కార్మికుల హక్కులు, భూసంస్కరణలు, సామాజిక న్యాయం కోసం అలుపెరుగని పోరాటం సాగించారు. 2006 నుంచి 2011 వరకు ఆయన కేరళ ముఖ్యమంత్రిగా పనిచేశారు. రాష్ట్ర అసెంబ్లీకి ఏడుసార్లు ఎన్నికయ్యారు. అసెంబ్లీ విపక్ష నాయకునిగా మూడు సార్లు పనిచేశారు.ఆస్పత్రి వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎంవి గోవందన్ విలేకరులతో మాట్లాడుతూ అచ్యుతానందన్ భౌతిక కాయం తిరువనంతపురం ఎకెజి స్టడీ అండ్ రీసెర్చ్ సెంటర్ కు తరలించిన తరువాత పార్టీ కార్యకర్తలు,

మిగితా 2లో

# తొలిరోజే రచ్చ

- పహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు విపక్షం పట్టు
- అధికార, విపక్ష సభ్యుల నినాదాలతో సభలో గందరగోళం
- లోక్‌సభలో వాయిదాల పర్వం
- వచ్చే వారం ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కేంద్రం
- సంసిద్ధత ఆపరేషన్ సిందూర్‌తో మేకిన్ ఇండియా ప్రాముఖ్యత



న్యూఢిల్లీ:పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం వాయిదాల పర్వంతో ఆరంభం అయిం ది. ఆపరేషన్ సింధూర ఇతర విషయాలపై తక్షణ చర్చకు ప్రతిపక్షాలు తొలిరోజున పట్టుపట్టాయి. దీనితో లోక్‌సభ పలు మార్లు వాయిదా పడి, నాలుగోసారి ఈ రోజుకు అర్థాంతరంగా ముగిసింది. నె ల రోజుల వర్షాకాల సమావేశాలు సోమవారం ఆ రంభం అయ్యాయి. లోక్‌సభ ఆరంభం కాగానే వి పక్షాలు చర్చకు పట్టుపట్టాయి. అధికార , విపక్ష సభ్యుల మధ్య పరస్పర కేకలు, నిరసనలతో గందరగోళం నెలకొంది. దేశ భద్రత విషయాలపై జాతి కి ప్రభుత్వం నుంచి సభ ద్వారా వివరణ

మిగతా 2లో



# ఉప రాష్ట్రపతి ధన్‌కర్ రాజీనామా

- పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే అనూహ్య నిర్ణయం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు లేఖ
- అనారోగ్య కారణాలు, వైద్యుల సలహా మేరకు పదవి నుంచి వైదొలుగుతున్నట్లు వెల్లడి
- పదవీకాలంలో మద్దతుగా నిలిచిన రాష్ట్రపతి ,ప్రధాని, పార్లమెంట్ సభ్యులకు కృతజ్ఞతలు

2లో

# సినీ సెలెబ్రిటీలకు ఇడి పిలుపు



హైదరాబాద్ : బెట్టింగ్ యాప్ కేసులో ఇడి అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో దర్యాప్తు వేగవం తం చేశారు. కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రెటీలకు ఇ డి అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. హీరో రానా, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మిలకు నోటీసులు ఇస్తూ విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో వె ల్లడించారు. ఈ నెల 23న రానా, 30న ప్రకాష్‌రాజ్ రావాలని ఆదేశించారు. వచ్చే నెల ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, 13న మంచు లక్ష్మిలు విచారణకు రావాలని నోటీసుల్లో స్పష్టం చే శారు.విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు గుర్తించారు. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దే వరకొండ, మంచు లక్ష్మీప్రసన్నలని మనీ లాండరింగ్ కోణం

మిగితా 2లో



# స్కూల్ పై కూలిన శిక్షణ విమానం.. 19 మంది మృతి

బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన శిక్షణ విమానం సోవవారం నాడు రాజధాని ఢాకాలో ఒక స్కూల్ భవనంపై కూలిపోవడంతో 19 మంది చనిపోయారు. 70 మందికి పైగా గాయపడ్డారు. చైనాలో తయారైన ఎఫ్ -7 జెట్ విమానం ఢాకాలోని ఉత్తరాప్రాంతంలోని మైల్ స్టోన్ స్కూల్ , కాలేజీ భవనంపై కూలిపోయింది. స్కూల్ లోనూ, కాలేజీలోనూ తరగతులు జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఫలితంగా విద్యార్థులు పెద్ద సంఖ్యలో గాయపడ్డారు. వారిని వెంటనేసమీపంలోని ఆరు ఆస్పత్రులకు తరలించేందుకు రిస్క్యూ టీమ్ లు , సిబ్బంది కృషి చేస్తుంటే ప్రమాద స్థలంలో పెద్దఎత్తున మంటలు,

మిగితా 2లో

# విపక్ష నేత హెూదా ఉన్నా బాధితుడినే: రాహుల్ గాంధీ



పాట్నాలోక్‌సభలో తనను అధికార పక్షం మాట్లాడనివ్వడం లేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా సభలో మాట్లాడే హక్కు తనకు ఉందని, అయితే తనకు అడ్డుతగులుతూ అధికార పక్షం తమ ప్రకటనలు సాగిస్తున్నారని తెలిపారు.పార్లమెంట్ తొలిరోజు వాయిదా తరువాత ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. సభలో ఇకపై కూడా ఏం జరుగుతుందనేది తెలిసిపోయింది. రక్షణ మంత్రి, బిజెపి ఎంపిలను పదేపదే మాట్లాడనిచ్చారు. కనీసం తన ప్రతిపక్ష నేత హెూదాకు అయినా గౌరవం ఇచ్చి స్పందించే అవకాశం ఇవ్వాలి కదా? ఇదెక్కడి న్యాయం అని మీడియాతో రాహుల్ తమ బాధ పంచుకున్నారు.తన హక్కును కాదనడం సబబా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీకి సభ అంటే భయం అని, వచ్చినట్లు వచ్చి సెకండులో మాయం అవుతారని వ్యాఖ్యానించారు. అధికార పక్షం అనుమతిస్తేనే కదా చర్చ జరిగేది. దీనికి వారు వీలు కల్పించరు కదా, ఇప్పుడు సభలో ఎవరు బాధితులు అనేది అందరికీ తెలిసిందే లేకపోతే తెలియచేస్తానని, అధికార పక్షం వారు చెప్పేది ప్రతిపక్షం

మిగితా 2లో

# ఉప రాష్ట్రపతి ధన్‌కర్ రాజీనామా

ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీష్ ధన్‌కర్ సోమవారం రాత్రి తమ పదవికి రాజీనామా చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ఆరంభం రోజునే ఆయన రాజీనామా కలకలం రేపింది. తొలిరోజు సెషన్‌కు సారథ్యం వహించిన తరువాత కొద్ది సేపటికి ఆయన రాజీనామా ప్రకటన వెలువడింది. రాష్ట్రపతి కార్యాలయానికి ఆయన రాజీనామా లేఖ పంపించారు. 74 సంవత్సరాల ధన్‌కర్ తన అనారోగ్య సమస్యల వల్ల రాజీనామా ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన ఉప రాష్ట్రపతిగా 2022 నుంచి పదవిలో ఉన్నారు. రాజ్యాంగ అధికరణ 67 ఎ మేరకు ఆయన రాజీనామా తక్షణం అమలులోకి వస్తుంది. రాష్ట్రపతికి, ప్రధానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. విధి నిర్వహణాలో వారి మద్దతు తనకు స్ఫూర్తినిచ్చిందని వ్యాఖ్యానించారు. ఆరోగ్యానికి తగు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

వైద్యుల సలహా మేరకు పదవి నుంచి వైదొలుగుతున్నానని ఆయన తమ ప్రకటనలో తెలిపారు. ఉప రాష్ట్రపతి కార్యాలయం నుంచి రాజీనామా ప్రకటన వెలువడింది. ఇన్నేళ్ల తమ పదవికాలంలో తనకు మంత్రి మండలి నుంచి, ఎంపిల నుంచి ఇతరుల నుంచి అందిన సహాయసహకారాలు ఎనలేనివి అని, ఇవి చిరకాలం గుర్తుంటాయని చెప్పారు. రాష్ట్రపతికి ధన్‌కర్ పంపించిన రాజీనామా లేఖ ఆ తరువాత పత్రికలకు విడుదల చేశారు. గొప్ప ప్రజాస్వామిక దేశానికి ఉప రాష్ట్రపతి హోదాలో విలువైన అనుభవం సంతరించుకున్నానని తెలిపారు. ఇందుకు సభకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. దేశం సమున్నత రీతిలో ముందుకు సాగుతున్న పరిణాత్మక దశలో ఈ పదవిలో ఉండటం తనకు గర్వకారణం అన్నారు. దేశం గణనీయ ఆర్థిక పురోగతిలో ఉంది. అన్ని రంగాలలో ప్రగతి పథంలో సాగుతోందని , ఇది అందరికీ గర్వకారణం అన్నారు.

# అధికారులూ.. అలర్ట్

మూడు గంటల ముందే రైతులు, ప్రజలను అప్రమత్తం చేసే వీలుకలుగుతుందని చెప్పారు. ఐటిడిఏ పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాల్లో గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(పిహెచ్‌సి)ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది ఎప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు చేయాలని, కలెక్టర్లు ఖచ్చితంగా క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను గుర్తించి ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విధుల నిర్వహణలో ఎంతటి అధికారులైనప్పటికీ అజాగ్రత్తగా ఉంటే ఎవ్వరినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి రోజు కలెక్టర్ల తమ కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టును అందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతి రోజు కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి రిపోర్టు అందించాలని సీఎస్ ను ఆదేశించారు.

రైతుల కంటే ప్రభుత్వానికి మరేదీ ముఖ్యం కాదని సిఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. జిల్లా, మండల కేంద్రాల్లో ఉండే రైతులు, ప్రజలు గుర్తించే విధంగా ప్రతి ఎరువుల షాప్ దగ్గర స్టాక్ వివరాలను బోర్డుపై డిస్ ప్లే చేయాలని, ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లకు ఆదేశాలు జారీచేశారు. స్టాక్ డిటైల్స్ ఆన్ లైన్ లో ఉండేలా కూడా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లుగా కొందరు కృత్రిమంగా క్రియేట్ చేస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కావాల్సినంత యూరియా నిల్వలు ఉన్నాయని, రైతాంగం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉచిత సన్న బియ్యం పంపిణీతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని, రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ కూడా పెరిగిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలను నిర్వహించాలని సిఎం ఆదేశించారు. శాసనసభ్యులు, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొనాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో-ఆర్డినేట్ చేసుకోవాలని సూచించారు. ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని తెలిపారు.

జిల్లాల పరిధిలో సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కుంటల నీటిని జాగ్రత్తగా ఒడిసిపట్టుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్లకు సూచించారు. నీటి నిల్వలను అంచనా వేసుకుంటూ వర్షాలకు అనుగుణంగా నీటి వినియోగ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. చెరువులు, కుంటలకు, కాల్వలకు గండ్లు పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కృష్ణా బేసిన్ పరిధిలో ఇప్పటికే కొన్ని ప్రాజెక్టుల కింద నీటి విడుదల మొదలైందన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్మెంట్ ఉండాలని, గత ఏడాది రికార్డు స్థాయిలో 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కొత్తగూడెం నుంచి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఖమ్మం నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తొలిరోజే రచ్చ


అవసరం అని ప్రతిపక్షాలు తెలిపాయి. వెంటనే ఆపరేషన్ సింధూర్‌పై చర్చకు అనుమతి కావాలని కోరాయి. నాలుగోసారి సభ కొలువు దీరిన తరువాత సభాధ్యక్ష స్థానంలో ఉన్నన దిలీప్ సైకియా ప్రతిపక్షాలకు సభ సజావుగా సాగేలా చూడాలని పదేపదే విజ్ఞప్తి చేశారు. గోవా అసెంబ్లీ స్థానాల సర్దుబాటు ప్రక్రియ బిల్లు ప్రవేశపెట్టేందుకు సహకరించాలని కోరారు. అయితే ప్రతిపక్షాలు పట్టించుకోలేదు. ఉగ్రవాద దాడి తదనంతర ఆపరేషన్ సింధూర్ పరిణామాలలోని నిజానిజాలు వెలుగులోకి రావల్సి ఉందని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. దీనితో సభ వాయిదా పడింది. స్పీకర్ అనుమతించే అన్ని విషయాలపై సమగ్ర చర్చ ఉంటుందని, ప్రతిపక్షాలు సహకరించాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఏ విషయంపై అయినా ప్రభుత్వం సుదీర్ఘ చర్చలకు సిద్ధంగా ఉందని ప్రతిపక్షాలకు హామీ ఇచ్చారు. అన్ని ప్రశ్నలకు సమాధానాలు దొరుకుతాయని, ముందు సభ సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ కూడా ఇదే విధమైన ప్రకటన వెలువరించారు. బిజినెస్ అడ్వయిజరీ కమిటీ (బిఎసి) సమావేశంలో అంగీకారం కుదిరే అన్ని అంశాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, దీని మేరకే సభ కార్యక్రమాలు నిర్ణీత రీతిలో సజావుగా సాగుతాయని వివరించారు. అయితే ఈ దశలో సభ్యులు చాలా మంది తమ స్థానాల నుంచి వెల్‌లోకి వెళ్లారు. వారంతా తమ స్థానాలకు వెళ్లాలని సభాధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబిక పాల్ విజ్ఞప్తి చేశారు. ప్రజలు అంతా కూడా పార్లమెంట్ సెషన్‌ను గమనిస్తున్నారని, ప్రజా ప్రతినిధుల పనితీరు ఏ విధంగా ఉందనేది గుర్తించారని చెప్పారు. ప్రభుత్వం అన్ని విషయాలపై మాట్లాడేందుకు సిద్ధంగా ఉందనేది , ప్రతిపక్షాలు సభ సాగకుండా చేయాలనే రీతిన వ్యవహరిస్తున్నది అందరికీ తెలిసిపోయిందని వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న రాహుల్ గాంధీ తమ వారిని వెనకకు రప్పించాల్సి ఉందని తెలిపారు.

సోమవారం ఉదయం 11 గంటలకు ఉభయ సభలు ప్రారంభం అయ్యాయి. సంతాప ప్రస్తావనల తరువాత ప్రతిపక్షాలు వెంటనే ఆపరేషన్ సింధూర్ అంశాన్ని ప్రస్తావించాయి, చర్చకు పట్టుపట్టాయి. అయితే అన్ని అంశాలపై చర్చ ఉంటుందని స్పీకర్ చెప్పారు. క్వశ్చన్ అవర్ కానివ్వండని కోరారు. సభా నియమ నిబంధనల మేరకు చర్చ ఉంటుందన్నారు. క్వశ్చన్ అవర్‌లో ప్రజలకు సంబంధించిన పలు సమస్యలు, ప్రభుత్వ విభాగాల చర్యలపై ప్రశ్నలకు వీలుంటుంది. ఇది ప్రజలకు అవసరం అని స్పీకర్ తెలిపారు. సభ్యులు ముందు నోటీసు వెలువరించాల్సి ఉంటుంది. దీనిని బట్టి సభ్యులు ఎంతసేపైనా ఏ విషయంపై ఉన్నా చర్చకు అవకాశం ఉంటుందన్నారు. గౌరవ సభ్యులు ఇది క్వశ్చన్ అవర్ అని గుర్తుంచుకుంటే ఈ విధంగా వ్యవహరించడం జరగదన్నారు. కావాలనే రాద్ధాంతానికి దిగి, సభలో కేకలు అరుపులు నినాదాలకు దిగితే ప్రయోజనం లేదన్నారు. నినాదాలకు దిగాలనుకుంటే సభ వెలుపలికి వెళ్లి చేసుకోవచ్చునని హెచ్చరించారు. ప్రతిపక్షాలకు ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కావాలనుకుంటే , ముందు క్వశ్చన్ అవర్ సాగాల్సిందే . దీని తరువాత తాను చర్చకు అనుమతిని ఇస్తానని స్పీకర్ చెప్పారు. ప్రభుత్వం అన్ని విషయాలపై సమాధానాలకు సిద్ధంగా ఉందన్నారు. ప్రతిపక్షాలు కూడా చర్చకు సిద్ధం కావాల్సి ఉందన్నారు.

## గ్రామాల్లో పడకేసిన పాలన..పారిశుద్ధ్యంపై ప్రజలకు చెప్పాలి: కెటిఆర్

రేవంత్ ప్రభుత్వ చేతకానితనంతో పాలన అస్తవ్యస్తంగా మారి గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేసిందన్న సంగతిని ప్రజలకు చెప్పాలని కెటిఆర్ పార్టీ నేతలకు చెప్పారు. బిసిలకు ఇస్తానన్న 42 శాతం రిజర్వేషన్ల విషయంలో చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ సర్కార్ ఆర్డినెన్స్ పేరుతో ఆడుతున్న డ్రామాలను ప్రజలకు విడమిరిచి చెప్పాలని పేర్కొన్నారు. అంతేకాకుండా వివిధ రంగాలకు డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఆయా రంగాలను మోసం చేసిన తీరును వివరించాలని అన్నారు. వృద్ధులకు పెంచుతానన్న 4 వేల రూపాయల పెన్షన్‌తో పాటు ఆడబిడ్డలకు నెలకుఇస్తానన్న 2500 రూపాయలతో పాటు ఇతర హామీలను అమలుచేయకుండా కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న ద్రోహాలను విడమరిచి చెప్పాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల తరఫున గత 20 నెలల కాలం నుంచి కాంగ్రెస్ పార్టీ పైన భారత రాష్ట్ర సమితి చేస్తున్న ప్రజా పోరాటాలు, నిరసన కార్యక్రమాలను ప్రజలకు గుర్తుచేసేలా పార్టీ కార్యకర్తలను సమాయత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలను ఈ వారంలోనే ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు జరిగేలా చూడాలని కెటిఆర్ తెలిపారు.

# పెళ్లంటే భయమేస్తుంది.. అమ్మో పెళ్లి వద్దు బాబు.. అంటున్న యువకులు





ఇల్లు అనేది కేవలం ఆకలి తీర్చే భోజనశాల కాదు,సుఖాన్ని ఇచ్చే వసతి కాదు. ఇల్లు ధర్మాన్ని నేర్పించే పాఠశాల, సంస్కార జ్ఞానాన్ని చేయించే పర్ణశాల , అత: శక్తినిచ్చే ధ్యాన మందిరం, అంతర్ముకుడి నీ చేసే ధ్యాన మందిరం, నిన్ను రక్షించే అమ్మఒడి, మోక్షాన్నిచ్చే గర్భగుడి, అందుకే గృహస్థుడే ఋషి అంటారు. గృహస్థుడు సాంప్రదాయాలు, పద్ధతులు, కట్టుబాట్లకు లోబడి జీవన విధానం సాగిస్తూ ఆచార వ్యవహారాలలో జీవిస్తున్న భారతీయ వ్యవస్థలోకి "లివింగ్ రిలేషన్"అని ఒక కొత్త ఆలోచన వివాహ వ్యవస్థను ధ్వంసం చేసింది. బంధాలు, అనుబంధాలు, ఆప్యాయతలు, సుఖదుఃఖాలు, ప్రేమ, సంతోషం, బాధల మధ్య అల్లుకున్న చక్కని పొదరిల్లు మన వివాహ వ్యవస్థ. అవసరాలు, కోరికలు అనేవి తీర్చుకోవటానికి ప్రేమ పేరుతో "లివింగ్ రిలేషన్ "చేస్తున్నారు.

తల్లి దండ్రుల మాట, ఇటు అమ్మాయిలు కానీ, అటు అబ్బాయిలు కానీ వినే పరిస్థితి లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికి ఆర్థిక సమానత్వం వచ్చింది. స్వేచ్ఛ కోరుకుంటున్నారు అందరూ %ఱఅర్ఖ శ్రీఱటవ%ని ఎంజాయ్ చేస్తున్నారు. ఈరోజు, ఈ క్షణం, ఇప్పుడు సుఖంగా, సంతోషంగా ఉంటే చాలు రేపటి గురించి ఆలోచన లేదు. ఒకప్పుడు అమ్మాయికి పెళ్లి చేయాలంటే తల్లితండ్రులు ఎంత హైరానా పడేవారు.

ఈరోజు వాళ్లకు శ్రమ లేకుండా వీళ్లే లైఫ్ పార్టనర్ ని తెచ్చుకుంటున్నారు. అంతగా ఈనాటి యువతి, యువకుల ఆలోచనలు మారిపోయాయి. ఒక అబ్బాయిని ఏమయ్యా నీకు చూస్తే 30 ఏళ్లు సంవత్సరాలు వచ్చాయి, పెళ్లి ఎప్పుడు చేసుకుంటావు అని అడిగితే ఆ అబ్బాయి చెప్పిన సమాధానం,

పెళ్లి చేసుకోవడం పెద్ద ప్రాబ్లం కాదండి, పెళ్లిలో రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి, ప్రేమ పెళ్లి? లేక పెద్ద కుదించిన పెళ్లి? ప్రేమ పెళ్లి అయితే పెద్ద ప్రాబ్లం లేదండి, పెద్దలు కుదిరించిన పెళ్లి అయితే రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి, మనకు తగిన అమ్మాయి దొరుకుతుందా, దొరకదా, దొరకకపోతే పెద్ద ప్రాబ్లం లేదండి, దొరికితే మనకు రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి.

**ఆ అమ్మాయికి మన నచ్చుతామా? లేదా?**

నచ్చకపోతే పెద్ద ప్రాబ్లం లేదండి, నచ్చితే మళ్ళీ రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి, ఆ అమ్మాయికి గతంలో ప్రేమ వ్యవహారం ఉందా లేదా? ఒకవేళ ప్రేమ వివాహం లేకుంటే ప్రాబ్లం లేదండి, ప్రేమ వ్యవహారం ఉంటే మరల రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఇంకా ప్రేమలో ఉన్నారా? లేదా? ఒకవేళ ప్రేమలో లేకుంటే ఏం ప్రాబ్లం లేదండి, అలాకాకుండా ప్రేమలో ఉంటే మరలా రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి? ఆ అమ్మాయి ఒప్పుకుంటుందా? ఒప్పుకోదా? ఒప్పుకోకపోతే ప్రాబ్లం లేదండి. ఒప్పుకుంటే మరల రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వీళ్ళిద్దరూ మళ్లీ టచ్ లో ఉండొచ్చు, ఉండకపోవచ్చు. ఉండకపోతే పెద్ద ప్రాబ్లం లేదండి, వీళ్లిద్దరూ టచ్ లో ఉంటేనే మరలా రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి. వీళ్లు టచ్ లో ఉండి సైలెంట్ గా నడిపించవచ్చు, ఇంకా ఎక్కువ ఆలోచించవచ్చు, సైలెంట్ గా ఉన్నారనుకోండి ఏం ప్రాబ్లం లేదు, ఎక్కువగా ఆలోచించారు అనుకోండి, మళ్లీ రెండు ప్రాబ్లమ్స్ ఉన్నాయి. డైవర్స్ తీసుకోవచ్చు లేదా మరి ఏదైనా ఆలోచించవచ్చు.

అంటే వీళ్లిద్దరూ ఏదైనా ఆలోచించి డిసైడ్ అవుదామని అన్నమాట. డైవర్స్ అనుకోండి ప్రాబ్లం లేదు, ఇంకేదన్నా అనుకుంటారు చూశారా అక్కడ రెండు ప్రాబ్లమ్స్ ఉంటాయి,

కాంప్రమైజ్ అవ్వచ్చు, లేదా వైలెంట్ గా ఉండొచ్చు, కాంప్రమైజ్ అయి జీవితం బాగుంటే ఏం ప్రాబ్లం లేదు, అలాకాకుండా హనీమూన్ కి అని తీసుకువెళ్లి తన ప్రేమికుడితో కలిసి నన్ను చంపేస్తే, నావల్ల కాదు, అందుకే నేను పెళ్లి చేసుకోను.

**ఏమంటారు ఇప్పుడు చెప్పండి పెళ్లి అవసరమా?**

అంటే ఒక సగటు యువకుడు పెళ్లి చేసుకోవాలంటే ఎంతగా ఆలోచిస్తున్నాడు, కారణం ఏదైనా కావచ్చు చంపడం పరిష్కారం కాదు గదా.... రాబోయే రోజుల్లో ఇంకా ఎన్ని ఇలాంటి ఆకృత్యాలు చూస్తాము అందుకే ఏవండీ ప్రసాద్ గారు పెళ్లంటే భయమేస్తుంది.. వద్దురా సోదరా పెళ్లంటే నూరేళ్లు సున్నారా....

## సినీ సెలెబ్రిటీలకు ఇడి పిలుపు

లో విచారణ చేయనున్నట్లు సమాచారం. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రెటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చే యనున్నారు.

ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఇడి అధికారులు ఇసిఐఆర్ నమోదు చేశారు. సినీ సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్‌లని ప్రమోట్ చేయడం తోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఇడి అధికారులు, పోలీసులు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి అమాయకులు మోస పో యినట్లు అధికారులకు ఫిర్యాదులందాయి. ఎంతోమంది బె ట్టింగ్ యాప్‌ల బారిన పడి ఆత్మహత్యలు చేసుకోవడంతో ఇడి అధికారులు, పోలీసులు ఈ కేసుని సీరియస్‌గా తీసుకుని వి చారణ జరుపుతున్నారు. ఈ కేసులో సుమారు 29 మంది సెలబ్రిటీలపై కేసు నమోదు చేశారు. రానా, విజయ్ దేవరకొండ, లక్ష్మి మంచు, ప్రకాశ్ రాజ్, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, యాంకర్ శ్రీముఖీ, విష్ణు ప్రియ, రితూ చౌదరి, యాంకర్ శ్యామల వంటి తదితరులపై కేసు నమోదు చేశారు. అలాగే సోషల్ మీడియా ఇన్ ఫ్లూయేన్సర్లైనా వర్షిణి, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, నీతూ అగర్వాల, అమ్రతి చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి, పుండ, ఇమ్రాన ఖాన్, హర్ష సాయి, సన్నీ యాదవ్, తేజ, బండారు సుప్రీతలపై కేసు నమోదైంది. ఇక ఈ కేసు విచారణలో

భాగంగా పంజాగుట్ట పోలీసులు పలువురు సెలబ్రిటీలను విచారించిన సంగతి విదితమే. విష్ణు ప్రియ, రితూ చౌదరితో పాటు పలువురిని ఈ కేసులో మేలో పోలీసులు విచారించారు. కాగా ఈ బెట్టింగ్ యాప్స్ అరికట్టేందుకు ఏకంగా ఆర్‌టిసి ఎండి, మాజీ సిపి సజ్జనార్ రంగంలోకి దిగారు. బెట్టింగ్‌లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని రాష్ట్ర స్థాయిలో ప్రచారం కూడా నిర్వహించారు. పోలీసుల నుంచి ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఇడి ఇప్పటికే సేకరించింది. మరిన్ని వివరాలు రాబట్టేందుకు నిందితులను విచారించాలని ఇడి నిర్ణయించుకుంది. ఇందులో భాగంగానే నిందితులకు ఇడి నోటీసులు ఇచ్చింది. నటులు రానా, విజయ్ దేవర కొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి వంటి స్టార్ యాక్టర్లకు ఇడి నోటీసులు ఇవ్వడంతో ఈ కేసులో ఏం జరగబోతుందనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఇదిలా ఉండగా, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో గూగుల్ , మెటా సంస్థల ప్రతినిధులు ఇడి ఎదుట హాజరవలేదు. సంబంధిత సమాచారం, పత్రాలను సేకరించడానికి తమకు మరింత సమయం కావాలని ఆ సంస్థలు ఇడిని కోరినట్లు సమాచారం. దీంతో జూలై 28న ఆ సంస్థల ప్రతిని ధులు హాజరు కావాలంటూ ఇడి కొత్త సమన్లు జారీ చేసింది. పిఎంఎల్ఏ చట్టం కింద వారి వాంగ్మూలాలను ఇడి నమోదు చేయనుంది. ఆన్ లైన్ బెట్టింగ్ , గ్యాంబ్లింగ్‌లలో మనీలాండరింగ్ , హవాలా లావాదేవీలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఇడి కేసు నమోదు చేసింది. బెట్టింగ్ యాప్ లను తమ మాధ్యమాల్లో గూగుల్ , మెటాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. బెట్టింగ్ యాప్‌ల ప్రకటనలకు స్లాట్లు కేటా యిస్తూ వెబ్ సైట్ల లింక్‌లను అందుబాటులో ఉంచుతున్నాయని ఇడి వెల్లడించింది. మహదేవ్ బెట్టింగ్ యాప్ స్కాం విచారణలో ఇప్పటికే పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలను ఇడి విచారించింది.

## అచ్యుతానందన్‌కు రెడ్ సెల్యూట్

ప్రజలు నివాళులర్పిస్తారని చెప్పారు. మంగళవారం ఉదయం దర్బార్‌హాలులో ప్రజల సందర్శనార్థం భౌతిక కాయాన్ని ఉంచుతారని, ఆ తరువాత ఆయన స్వస్థలం అలప్పుఝాకు మంగళవారం మధ్యాహ్నం తరలిస్తారని చెప్పారు. అలప్పుఝా జిల్లా ప్రధాన కేంద్రం వద్ద కొంతసేపు ఉంచిన తరువాత బుధవారం మధ్యాహ్నం అలప్పుఝా వలియా చుడుకాడు వద్ద ప్రజా స్మశాన వాటికలో అంత్యక్రియలు జరుగుతాయన్నారు. సోమవారం ఉదయం అచ్యుతానందన్ ఆరోగ్యం క్షీణించిందని తెలియడంతో ముఖ్యమంత్రి పినరయి విజయన్, సిపిఎం నాయకులు ఆస్పత్రికి వెళ్లి సందర్శించారు.

అచ్యుతానందన్ జీవిత విశేషాలు

అలప్పుఝా జిల్లా పున్నప్ర గ్రామంలో 1923 అక్టోబర్ 20న అచ్యుతానందన్ జన్మించారు. బాల్యమంతా పేదరికంతో అష్టకష్టాలతో గడిచింది. నాలుగేళ్ల వయసు లోనే తల్లి చనిపోయింది. స్కూలు విద్యార్థిగా ఉన్నప్పుడే తండ్రి చనిపోయారు. దాంతో చదువుకు ఏడవ తరగతిలో స్వస్తి చెప్పి దర్జీ దుకాణంలో, కొబ్బరి పీచు ఫ్యాక్టరీలో పనిచేస్తూ కార్మిక ఉద్యమం లోకి అడుగుపెట్టారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు పి. క్రిష్ణపిళ్లై స్ఫూర్తితో 1940 లో రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1943లో కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో అలప్పుఝాకు ప్రాతినిధ్యం వహించారు. 1946 లో పున్నప్రవాయలార్ తిరుగుబాటులో అజ్ఞాత జీవితం గడిపారు. తరువాత అరెస్టు అయి పోలీసుల లాఠీ దెబ్బలకు గురై య్యారు. చనిపోయాడనుకొని సమాధి చేద్దామనుకున్న సమయంలో ఇంకా బతికి ఉన్నాడని తెలిసి ఆస్పత్రికి తరలించారు. 1946 తిరుగుబాటులో తీవ్ర చిత్రహింసలకు గురైనప్పటికీ, రాజకీయ కార్యకలాపాలు విడిచిపెట్టలేదు. 1956లో పార్టీ రాష్ట్ర కమిటీలో చేరి, క్రమంగా జాతీయ స్థాయి పదవుల్లో రాణించారు. 1985లో పొలిట్‌బ్యూరోలో చేరారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో వెనుకంజ వేయని అచ్యుతానందన్ , రాష్ట్రంలో భూ ఆక్రమణదారులపైనా ముఖ్యమంత్రిగా ఉక్కుపాదం మోపారు. ప్రజలు, పార్టీ మధ్య అంతరం వచ్చినప్పుడు మార్క్సిస్టు పార్టీ క్రమశిక్షణనూ పక్కనపెట్టి ప్రజల పక్షాన నిలబడడానికే పెద్ద పీట వేశారు. ఆధునిక అవసరాలను కూడా అర్థం చేసుకున్న నిత్య అధ్యయనశీలి. పాతతరంలో భూమి కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైనట్టుగా, సాంకేతిక ప్రపంచంలో సాఫ్ట్‌వేర్‌ల రూపంలో కొన్ని కంపెనీల గుత్తాధిపత్యం సాగుతోందని గుర్తించి, అందరికీ అందుబాటులో ఉండే ఓపెన్‌సోర్స్ సాఫ్ట్‌వేర్ కోసం ఉద్యమించారు.

## విపక్ష నేత హోదా ఉన్నా బాధితుడినే: రాహుల్ గాంధీ

వింటూ పోతూ ఉండాలి. ఇక తాము ఏదైనా రెండు మూడు మాటలకు దిగితే అధికార పక్షం అందుకు ససేమిరా అంటుందని నిరసన వ్యక్తం చేశారు. సభలలో తాను ఎప్పుడూ బాధితుడినే అని స్పందించారు.

దట్టమైన నల్లటి పొగ అలుముకోవడం టెలివిజన్ ఫుటేజ్ లో కన్పించింది. ఫలితంగా సహాయ కార్యక్రమాలకు అంతరాయం కలిగింది. బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన ఎఫ్ -7 బిజిఐ శిక్షణ విమానం మధ్యాహ్నం 1.06 ప్రాంతంలో

ఉత్తరాలో కూలిపోయిందని సైన్యం పబ్లిక్ రిలేషన్స్ విభాగం ప్రకటించింది.

## స్కూల్ పై కూలిన శిక్షణ విమానం..19 మంది మృతి

ప్రమాదం వార్త తెలిసిన వెంటనే అగ్నిమాపక దళ సిబ్బంది రంగంలోకి దిగి, కూప్పకూలిన విమానం శిథిలాలపై నీరు కుమ్మరించారని రాయిటర్స్ పేర్కొంది. కాగా, గాయపడిన 70 మందిలో దాదాపు 48 మంది పరిస్థితి విషమంగా ఉందని హెల్త్ డిపార్ట్ మెంట్ చీఫ్ అడ్వైజర్ , డాక్టర్ సయ్యదూర్ రెహమాన్ తెలిపారు. విద్యార్థులలో చాలా మంది కాలిన గాయాలతో, తీవ్రంగా రక్తం కారుతుండగా పరుగులు పెట్టడం కన్పించింది. మృతులలో మూడో క్లాస్ విద్యార్థి, 12,14 ఏళ్ల పిల్లలతో పాటు 40 ఏళ్ల వ్యక్తి , పలువురు కూడా తమ ఆస్పత్రిలో చేరినట్లు డాకా మెడికల్ కాలేజీ, బర్న్ యూనిట్ కు చెందిన బిధాన్ సర్కార్ తెలిపారు. అంబులెన్స్ లు వెంటనే అందుబాటులో లేకపోవడంతో ఆర్మీ సిబ్బంది విద్యార్థులను తమ చేతుల్లో మోస్తూ, రిక్షాలు, వ్యాన్ లలో వివిధ వాహనాల పైన అస్పత్రికి తరలించారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. విమానం మూడు అంతస్థుల పాఠశాల ముందు భాగంలో కూలిపోవడంతో ఎక్కువమంది విద్యార్థులే ప్రమాదం పాలయ్యారు. 19 మందికి పైగా మరణించగా చాలామంది గాయపడ్డారని ఓ టీచర్ తెలిపారు. స్కూల్, కాలేజీ టీచర్లు, ఇతర సిబ్బంది వెంటనే విద్యార్థులను రక్షించేందుకు చర్చలు చేపట్టారు. కాగా, బంగ్లాదేశ్ వైమానిక దళం ప్రమాద కారణాలను కానీ, కనీసం పైలెట్ బతికి ఉన్నాడా లేదా అన్న విషయాన్ని కానీ ప్రకటించలేదు. ప్రమాదంపై బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు మహమ్మద్ యూనస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేయిస్తామన్నారు. విద్యార్థులు, టీచర్లకు జరిగిన నష్టం పూడ్చలేదనిదని, ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు అన్నిరకాల సహాయాన్ని కల్పిస్తామన్నారు.

## జిఓ 49 నిలిపివేత

హైదరాబాద్: కొమురం భీం కన్సర్వేషన్ రిజర్వ్ ఏర్పాటు కోసం ఉద్దేశించిన జీవో 49 అమలును రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జీవోను నిలుపుదల చేస్తూ అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీం సోమవారం మోమో జారీ చేశారు. జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేస్తూ ముఖ్యమంత్రి ఆదేశించడం పట్ల పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి సీతక్క, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విటల్, మాజీ ఎంపీ సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్, ఇతర నేతలతో కలసి మంత్రి సీతక్క ముఖ్యమంత్రిని సచివాయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఈ జివోను రద్దు చేయాలని కోరుతూ జివో విడుదలైన నాటి నుంచే పెద్ద ఎత్తున ఆదివాసీలు, గిరిజనులు ఆందోళనలు చేస్తూ వచ్చారు. నిరసన కార్యక్రమాలు కూడా చేపట్టారు. దీంతో ప్రజావ్యతిరేకతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జివో అమలును నిలిపివేస్తూ ఆదేశించింది. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల కలిపేందుకు వాటి మధ్యలో ఉన్న ప్రాంతాన్ని కొమురం భీం కన్సర్వేషన్ రిజర్వ్‌గా ఏర్పాటు చేయాలని 2016లోనే బిఆర్ఎస్ పాలనలో బీజం పడింది. 2016 జూన్ 12న దీనికి గత ప్రభుత్వం అంకుర్పార్పణ చేసింది. రాష్ట్ర వన్యప్రాణి బోర్డు మొదటి సమావేశంలో ప్రతిపాదిత ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించాలనే ప్రతిపాదనపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం చర్చించింది.

## ఈ నెల23 న విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయండి... పి.డి.ఎస్.యు .




సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లావికారాబాద్ జిల్లా :తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23 న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు.

ఈ సందర్భంగా పిడిఎస్ యు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఖానాపురం రాజేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తామని చెప్పి తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందనీ అన్నారు. ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రి దిక్కులేదని తక్షణమే నియమించాలన్నారు. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను భర్తీ చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ, పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలనీ అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిధులు కేటాయించాలనీ కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలనీ,సంక్షేమ హాస్టల్ తో పాటు గురుకులాలకు సొంతభవనాలు నిర్మాణం చేయాలి, ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి, విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలనీ,నూతన జాతీయ విద్యా విధానాన్నీ తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ 23న వికారాబాద్ జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలల, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో భాగస్వామ్యం కావాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు వికారాబాద్ ఇంచార్జ్ కార్యదర్శి బొజ్జి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకి క్రీడా స్ఫూర్తి కల్పిస్తున్న గుర్రం శ్రీధర్ రెడ్డి.

### ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.

### 30 టీమ్స్ తో క్రికెట్ ట్రోఫీ,టాస్ వేసి ప్రారంభించిన మల్లారెడ్డి.



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా,కీసర మండలం జులై 22/ సత్యమేవజయతే.కీసర మండల కేంద్రం,కీసర గ్రామంలో గుర్రం శ్రీధర్ రెడ్డి యువతకి క్రీడా స్ఫూర్తి కల్పిస్తూ 30 క్రికెట్ టీమ్స్ తో పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆధునిక సమాజంలో సెల్ ఫోన్ పై వున్న శ్రద్ధ యువతకి క్రీడలపై లేదని,చెడు వ్యసనాలకి యువకులు బానిస అవుతున్నారని ఇలాంటి వాటికీ దూరంగా ఉండాలంటే యువత శారీరకంగా, మానసికంగా,ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలపై దృష్టి పెట్టాలని కోరారు. పార్టీలకి అతీతంగా ప్రజలకి నిత్యం ప్రజా సమస్యల సేవకై స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు నిర్వహించడం, పేద ప్రజలకి అండగా నిలుస్తూ,యువతకి నేనున్నానంటూ క్రీడా స్ఫూర్తి కలిగించే కార్యక్రమాలు చేయడం పట్ల స్థానిక నాయకులు,ప్రజలు,యువకులు హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ ప్రారంభించాడు. యువతకి పలు సలహాలు సూచనలు చేస్తూ క్రీడలపై అశేక్తి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవో 49పై ఆదివాసీల ఆగ్రహం..

### ప్రశాంతంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : జీవో 49కు వ్యతిరేకంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, విద్యాసంస్థలు స్వచ్ఛంగా బంద్ పాటిస్తున్నాయి. సోమవారం ఉదయం నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఒక్క దుకాణం కూడా తెరచుకోలేదు. బస్సులు కూడా నడవకపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. కోన్ని చోట్ల ఆర్టీసీ బస్సులు డిపోల నుంచి బయటకు రాకుండా అడ్డగించారు. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ఉట్నూర్ ఏజెన్సీలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతున్నది. నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లోనూ ప్రజలు స్వచ్ఛంగా బంద్ పాటిస్తున్నారు.
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐదో షెడ్యూల్ ప్రాంతంలోని భారత రాజ్యాంగంలో పొందుపరిచిన 1/70, పెసా, ఆదివాసి చట్టాలను, ఆదివాసీల అస్తిత్వాన్ని, ఆదివాసీల మనుగడను ఆదివాసిల హక్కులను జీవోలను ఉల్లంఘిస్తూ ఏటువంటి గ్రామసభ తీర్మానాలు లేకుండానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్రం భీం కన్జర్వేషన్ కారిడార్ పేరిట తీసుకువచ్చిన జీవో 49ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదిలాబాద్ జిల్లా బంద్‌కు ఆదివాసీ తుడుందెబ్బతోపాటు ఆదివాసి సంఘాలు పిలుపునిచ్చాయి. దీనికి సీపీఎం, సీపీఐ పార్టీలు సంఘీభావం ప్రకటించాయి.

# పల్లెల్లో మొదలైన స్థానిక సంస్థల ఎన్నికల పోరు





ఆదిలాబాద్ జిల్లా జులై 21 (సత్యమేవ జయతే న్యూస్):-
తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబర్ 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై అధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఎన్నికల సామగ్రి సేకరణ, వాటి పనితీరు, మండలాలు, గ్రామాల వారిగా తనిఖీలు చేసి నివేదికను అందించాలని కోరింది. ఇటీవలే రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించే వార్డులు, గ్రామాలు, ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థానాలను రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేయడంతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కుతుంది. రాష్ట్రంలో 566 జడ్పీటీసీ స్థానాలు,5,773 ఎంపీటీసీ స్థానాలు, 12,778 గ్రామ పంచాయతీలు, 1,12694 వార్డులు ఉన్నట్లు ప్రభుత్వం ఇటీవలే ఉత్తర్వులను జారీచేసింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు పంచాయతీ రాజ్ చట్టం-2018 లోని సెక్షన్ 285(ఏ) లో సవరణ చేయడానికి గవర్నర్ ఆమోదం కోసం ఇప్పటికే ఆర్డినెన్స్ ముసాయిదాను పంపింది. గవర్నర్ దగ్గరి నుండి ఆర్డినెన్స్ రావడమే తరువాయి అన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ ను ప్రకటించే అవకాశం కలదు. ఎన్నికల నిర్వహణకై ప్రభుత్వం వేస్తున్న అడుగులకు అనుగుణంగా స్థానిక పోరులో తమ సత్తా చాటి భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు బలమైన పునాదులు వేసుకునేందుకు రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్నాయి. గ్రామాలు, పట్టణాలలో తమ ప్రాబల్యాన్ని పెంచుకునేలా ఆయా పార్టీల నాయకులు, పార్టీలతో సంబంధం లేని ఔత్సాహికులు తమ తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు.

**కాంగ్రెస్ కు ప్రతిష్టాత్మకంగా మారిన స్థానిక ఎన్నికలు**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తొలిసారిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు ప్రతిష్టాత్మకంగా మారింది. కాంగ్రెస్ పార్టీ పాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం గా మారనున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారం చేపట్టిన నాటినుండి అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నప్పటికి కొన్ని పథకాల అమలులో జాప్యం జరగడం స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రభావం చూపే అవకాశం కలదని ప్రతి పక్ష పార్టీలు భావిస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డుల జారీ, రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ప్రతి పక్ష బీజేపీ, బీఆర్ఎస్ లు ఆయా పథకాల అమలులో లోపాలను ఎత్తి చూపుతూ కాంగ్రెస్ ను ఇరుకున పెట్టె ప్రయత్నాలు చేస్తున్నాయి. మహిళల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాలతో మహిళలు, రైతు భరోసా, రుణమాఫీ లతో రైతన్నలు, ఉద్యోగ నియామకాలతో నిరుద్యోగులు తమ వైపే నిలబడే అవకాశాలు కలవని కాంగ్రెస్ నమ్ముతుంది. నిరుద్యోగ యువతను ఆకట్టుకునేలా జాబ్ కాలెండర్ ప్రకటించినప్పటికి అమలులో జాప్యం జరుగుతుండటంతో నిరుద్యోగ యువత అధికార పార్టీ వైపు నిలబడడం కష్టం అని ప్రతి పక్ష బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు భావిస్తున్నాయి. అయితే అధికారంలో ఉండటం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చే అంశం. గ్రామానికి నిధులు రావాలంటే, పనులు కావాలంటే అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించడం మంచిదనే అభిప్రాయం సాధారణంగా గ్రామ ప్రజల్లో ఉంటుంది.

**స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపు తమదే అంటున్న బీఆర్ఎస్**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించి రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారం చేపట్టి పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన గులాబీ పార్టీ ప్రస్తుతం అంతర్గత కలహాలతో సతమతమవుతుంది. కేసీఆర్ చుట్టూ ఉన్నవారిపై లేఖ రూపంలో కవిత లేవనెత్తిన అంశాలు బీఆర్ఎస్ పార్టీని ఇరుకున పెడుతున్నాయి. ఈ అంతర్గత కుమ్ములాటలను ఆసరాగా తీసుకుని ప్రత్యర్థి పార్టీలు బీఆర్ఎస్ ను ఇబ్బంది పెట్టే ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. కానీ రాజకీయాలను అవపోసన పట్టిన కేసీఆర్ తన రాజకీయ చాణక్యతను ప్రదర్శించి పార్టీలో నెలకొన్న అంతర్గత కలహాలకు చెక్ పెట్టి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటే అవకాశాలు మెండుగా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. తమ నాయకుడు కేసీఆర్ ప్రజల్లోకి వస్తే ఆయనను నిలువరించడం అంత తేలిక కాదని బీఆర్ఎస్ శ్రేణులు గట్టిగా నమ్ముతున్నాయి. స్థానిక ఎన్నికల్లో సత్తా చాటి పార్టీకి పునర్వైభవం తీసుకురావడానికి ఈ ఎన్నికలను మంచి అవకాశం గా బీఆర్ఎస్ భావిస్తుంది.

**పల్లెల్లో పాగా వేయడం దిశగా బీజేపీ ప్రయత్నాలు**

దక్షిణాది రాష్ట్రాల్లో తమ సత్తా చాటాలని బీజేపీ ఎప్పటినుండో ప్రయత్నాలు చేస్తోంది. తెలంగాణ లో ఎలాగైనా తమ పార్టీ అధికారంలోకి తేవాలన్న బీజేపీ ఈ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గట్టి పునాది వేసుకునేలా ప్రయత్నాలు చేసే అవకాశం కలదు. ఇటీవలే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావు ను నియమించింది. ఆయన కూడా బాధ్యతలు చేపట్టిన నాటినుండి రాష్ట్రంలో బీజేపీ బలోపేతం చేసే దిశగా బలమైన అడుగులు వేస్తున్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వైఫల్యాలను, అవినీతిని , అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి బీజేపీ తమ ప్రయత్నాలను తీవ్రం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, అమలులో చూపుతున్న అలసత్వం ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని ఎండగట్టే గట్టి ప్రయత్నాలను చేస్తూ రాష్ట్రంలో బీఆర్ఎస్ కు కాంగ్రెస్ కు తామే ప్రత్యామ్నాయం అని బీజేపీ భావిస్తుంది. మొత్తానికి స్థానిక ఎన్నికలు ఈ మూడు పార్టీలకు జీవన్మరణ సమస్యగా మారింది. తెలంగాణ రాజకీయ ముఖ చిత్రానికి సెమి ఫైనల్ గా భావించే ఈ ఎన్నికల్లో ప్రజల నాడీ ఎవరి వైపు ఉంటాదో తెలియాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే..

# ఆదివాసీలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### జిల్లా ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యావాదాలు

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

ఆదిలాబాద్ జిల్లా జూలై 21 సత్యమేవ జయతే న్యూస్:- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ జంతువు పులిని కాపాడడానికి మహారాష్ట్రలోని తడోబా-అందారి, తెలంగాణలోని కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ తో పాటు కొమరం భీమ్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ పేరిట పులుల అభయారణ్యం జీవో నెంబర్ 49ని తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు నిలిపివేయాలని మధ్యంతర జీవో జారీ చేసింది.అదిలాబాద్ జిల్లా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విట్టల్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ప్రతినిధుల బృందం రాష్ట్ర అటవీ పర్యావరణ మంత్రివర్యులు, మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి తదితరులతో మాట్లాడి జీవో నిలుపుదల చేసినందుకు ఆ ప్రాంత ప్రజలు, ఆదివాసీల తరఫున, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున వారికి ప్రత్యేక




ధన్యవాదములు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి తెలిపారు.ఆదివాసీ సంక్షేమానికి, అస్తిత్వాన్ని కాపాడటానికి ఈ నిర్ణయమే తార్కానమని, త్వరలోనే పోడు భూములకు కూడా శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉన్నట్టు ఆయన తెలిపారు ఉమ్మడి ఆస్తుల పేరిట కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలకు మద్దతు ఇవ్వకుండా, అనుమతులు ఇవ్వకుండా అభ్యంతరాలు తెలపడం వెనకబడిన ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిని ఆపడమే అవుతుందని దీనిని బిజెపి నాయకులు వారి నాయకత్వానికి ఈ ప్రాంత అవసరాలను తీర్చే విధంగావిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు

# సోనారిలో గంగ నీళ్ల జాతర..

## వర్షాలు కురవాలని గ్రామదేవతలకు జలాభిషేకం



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : గత 15 రోజులుగా వర్షాలు ముఖం చాటేయడంతో పంటలు వేసుకున్న రైతులు ఎండు ముఖం పడుతుండడంతో రైతుల్లో గుబులు మొదలైంది. సోయా పత్తి మొలకలు ఎండల తీవ్రతకు తట్టుకోలేకపోతున్నాయి. దీంతో చేసేదేమీ లేక రైతులు ఆకాశం వైపు చూస్తూ దేవుని ప్రార్థిస్తున్నారు. ఈ క్రమంలోనిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని సోనారి గ్రామస్తులు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బాసర గోదావరి నుండి గంగ నీళ్లను తెప్పించి భాజా భజంత్రిలతో శోభయాత్రగా తరలివెళ్లి గ్రామంలోని గ్రామదేవతలతో పాటు గ్రామంలోని, ఆంజనేయస్వామి సాయిబాబా, దత్తాత్రేయ ఆలయాల్లో గ్రామ పొలిమేరల్లో గల పాప హరేశ్వర ఆలయంలో దేవతల విగ్రహాలకు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి వర్షాలు కురవాలని వేడుకున్నారు. వీడీసీ అధ్యక్షుడు నాగభూషణం, గ్రామస్థులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పొన్నారిలో తాగు నీటికి తండ్లాట.. అంతర్ రాష్ట్ర రహదారిపై గ్రామస్తుల రాస్తారోకో



సత్యమేవ జయతే – ఆదిలాబాద్ ఆదిలాబాద్ : మండలంలోని పొన్నారి గ్రామం నీటి కొరతతో అల్లాడుతోంది. నాలుగు రోజులుగా తాగునీటి సరఫరా లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి స్పందన లేకపోవడంతో గ్రామస్తులు సోమవారం అంతర రాష్ట్ర రహదారిపై రాస్తారోకోకు దిగారు. ప్రత్యేకంగా ఎస్సీ కాలనీలో నివసిస్తున్న కుటుంబాలు నీరు లేక పరేషాన్ అవుతున్నాయని, ఆమాత్రం కనీస వసతి కల్పించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాస్తారోకో కారణంగా గంటకు పైగా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అటుగా వెళుతున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి అక్కడికి చేరుకుని గ్రామస్తుల నుంచి సమస్య వివరాలు తెలుసుకున్నారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు నిరసన విరమించారు. ఈ విషయమై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా పైప్ లీకేజీ సమస్య కారణంగా నీటి సరఫరా నిలిచిందని తెలిపారు. అత్యవసరంగా మరమ్మతులు చేపట్టి తాగునీటిని అందుబాటులోకి తీసుకొస్తామని వివరాలు వెల్లడించారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మంత్రులకు జర్నలిస్టుల నిరసన సెగ



సత్యమేవ జయతే – జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నిర్వహించిన విలేకరుల సమావేశంలో విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టారు.

అలాగే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా వారి పర్యటనను పాత్రికేయులు బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే విలేకరులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని అన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీపై అపసవ్య దృశ్యం.. లబ్ధిదారుల గైర్హాజరు, ఎమ్మెల్యే అసంతృప్తి



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : తొర్రూరు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరాశ పరిచింది. ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఓ ఆశించిన వాస్తవం ఎదురైంది. మధ్యాహ్నం కార్యాలయానికి చేరుకున్న ఎమ్మెల్యే, కార్యకర్తలు, కాంగ్రెస్ లీడర్లు ఫొటోలు దిగారు. అయితే అద్భుతంగా సన్నాహాలు చేసినా.. ఒక్క లబ్ధిదారుడైనా హాజరుకాకపోవడం గమనార్హం.మధ్యాహ్నం 3 గంటలకు ఈ కార్యక్రమం చేపట్టినా, లబ్ధిదారుల గైర్హాజరు వల్ల అధికార యంత్రాంగంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల వరకు చేర్చే బాధ్యత అధికారులు తీసుకోవాల్సిందిగా ఆమె సూటిగా వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయిలో సమన్వయ లోపం కారణంగానే ఈ అపసవ్య పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజలకు పథకాల గురించి ముందుగానే సమాచారం ఇవ్వకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని పలువురు విమర్శిస్తున్నారు.

### ఇప్పటికైనా మార్చుకోండి.. నాయకులు మాట్లాడే భాషను ప్రజలు చీదరించుకుంటున్నారు: మండలి చైర్మన్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాజకీయ నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించుకుంటున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని సూచించారు. తద్వారా తమ గౌరవాన్ని నిలుపుకోవాలని చెప్పారు. నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాయకులు ఇప్పటికైనా తమ భాషను మార్చుకోవాలన్నారు.ఉచిత పథకాలు రాష్ట్ర, దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తున్నాయని చెప్పారు. అందువల్ల ఉచితాలను నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. లేనట్లయితే దేశ ఆర్థిక వ్యవస్థ నలిగిపోతుందని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా అవినీతి రోజురోజుకు పెరిగిపోతున్నదని తెలిపారు. ఎన్నికల ఖర్చులపై నియంత్రణ లేకపోవడమే అవినీతి పెరుగుదలకు ప్రధాన కారణమన్నారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని వ్యాఖ్యానించారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణ రాష్ట్రానికి నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. నేతల మధ్య పరస్పర దాడులు మంచివికాదని, సభ బయట సభ్యుల మధ్య జరిగే దాడులపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని వెల్లడించారు.

# సిరిసిల్ల లో ఎట్టకేలకు అధికారిక కార్యక్రమంలో కేటీఆర్ ఫొటో..!

**- సిరిసిల్ల లో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం**

**- ప్రొటో కాల్ లేని కాంగ్రెస్ నేత కేకే తో కలిసి కార్యక్రమం నిర్వహించిన కలెక్టర్**







సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : సిరిసిల్ల లో ఎట్టకేలకు అధికార యంత్రాంగం దిగొచ్చింది. బీఆర్ఎస్ నేతల ఒత్తిడికి, ఆందోళనకు అధికారిక కార్యక్రమమైన రేషన్ కార్డుల పంపిణీ లో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫొటో ను ఫ్లెక్సీ లో ఏర్పాటు చేశారు. కేటీఆర్ తో పాటు కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఫొటో కూడా ఏర్పాటు చేయడం గమనార్హం. సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్కసుతో కక్షపూరితంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. కేటీఆర్ ను అవమానించేలా ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే అయిన కేటీఆర్ ఫొటో లేకుండానే నిర్వహించడం కొంతకాలంగా పరిపాటిగా మారింది.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు తో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లోనూ కేటీఆర్ ఫొటో లేకుండానే, కనీసం సమాచారం ఇవ్వకుండానే అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా మండిపడిన విషయం తెలిసిందే. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు అధికారుల తీరు, కాంగ్రెస్ పార్టీ నేతల తీరుపై తీవ్రంగా వ్యతిరేకించారు. అంతేకాదు పోటాపోటీగా ప్రెస్ మీట్ లు పెట్టి ఖండించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి వచ్చిన కాంగ్రెస్ నేతల ను బీఆర్ఎస్ నేతలు తిప్పి కొట్టారు. ఈ క్రమంలో లాటి చార్జి జరగగా బీఆర్ఎస్ నేతలు గాయపడ్డారు. ఇది సిరిసిల్ల నియోజకవర్గంలో ఉద్రిక్తత నెలకొనగా, రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

కొన్ని రోజులుగా స్తబ్దతగా ఉండగా ఇటీవల తంగళ్ళపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఫొటో లేకుండానే, జిల్లెళ్ళ లో కేసీఆర్ కట్టించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇందిరమ్మ ఇండ్ల పేరిట పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దీనిపై కూడా ప్రొటోకాల్ ఉల్లంఘించారని, ప్రొటో కాల్ లేని వ్యక్తితో ఇంద్రమ్మ ఇండ్లు పంపిణీ చేశారని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. ఇలా వరుస ఆందోళన లు, అధికారుల తీరుపై ఎప్పటికప్పుడు బీఆర్ఎస్ నేతలు కలెక్టర్ తో పాటు ప్రభుత్వాన్ని. ప్రశ్నించారు. దీంతో అధికార యంత్రాంగం పెట్టకేలకు దిగివచ్చినట్లు కనిపించింది. సోమవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో ని జిల్లా రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార ఫొటోలు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నానిర్వహణ మాత్రం ప్రొటో కాల్ లేని కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి తో కలిసి కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రేషన్ కార్డులనీ సైతం ఆయన చేతుల మీదుగా పంపిణీ చేయడం పై మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## జనం సొమ్ముకు ఎసరు.. ఐదేళ్ల పాటు డిపాజిట్లు కట్టించుకొని బోర్డు తిప్పిన యూనిక్

**కట్టించుకొని బోర్డు తిప్పిన యూనిక్ కంపెనీ..?**

**- రెండు జిల్లాలో వందల సంఖ్యలో బాధితులు**

**- మధ్యలో ఇరుక్కున్న ఏజెంట్లు**

**- లబోదిబోమంటున్న డిపాజిట్ దారులు**



సత్యమేవ జయతే – కరీంనగర్ కరీంనగర్ : నెలకు రూ వెయ్యి ప్రీమియం కడితే%ొ% ఐదేళ్లకు లకారం వస్తుందని చెబితే.. పాపం బాధితులు కష్టమో. నష్టమో భరిస్తూ కూలీనాలి చేసుకొని కూడబెట్టుకున్న సొమ్మును ఆ సంస్థ ఎజెంట్ల చేతిలో పెట్టారు. తీరా ఐదేళ్లు గడిచాక%ొ% పాలసీ డబ్బులు ఇవ్వమని అడిగితే%ొ% ఉలుకు పలుకు లేదు. దీంతో తాము మోసపోయామా..? అని బాధితులు లబోదిబోమంటున్నారు. అయితే అలాంటి సంస్థ ఒకటుందనీ, అందులో ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లకు రెట్టింపు డబ్బులు వస్తాయని నమ్మబలికిన ఏజెంట్ల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో గల యూనిక్ మెర్కాంటైల్ ఇండియా ప్రై.లి సంస్థ ఆరేళ్ల క్రితం తెలంగాణ రాష్ట్రంలో బ్రాంచ్ లు ఏర్పాటు చేసింది. దాదాపు 2 వేల మంది ఏజెంట్లను నియమించుకుంది.ఆ సంస్థలో ఇన్వెస్ట్మెంట్ చేస్తే ఐదేళ్లకు 60 శాతం అదనంగా డబ్బులు వస్తాయని నమ్మబలికింది. ఉదాహరణకు ఒక వ్యక్తి నెలకు రూ.వెయ్యి చొప్పున ఐదేళ్ల పాటు చెల్లిస్తే రూ.లక్ష వరకు పాలసీ వస్తుందని చెప్పారు. దీంతో ఏజెంట్లు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో తిరుగుతూ అనేక మందిని చేర్పించారు. పెద్దపల్లి, జగిత్యాల, గోదావరిఖని, మంచిర్యాల, శ్రీరాంపూర్, చెన్నూరు, మంథని తదితర ప్రాంతాలలో వందల సంఖ్యలో ఆ సంస్థలో డిపాజిట్లు కడుతూ వచ్చారు. ఇక ఐదేళ్లు గడిచాక ఆ సంస్థ ప్రతినిధుల నుంచి స్పందన లేదు. దీంతో డిపాజిట్టాదారులు ఏజెంట్ల మీద ఒత్తిడి తీసుకవస్తున్నారు. ఇక లాభం లేదనుకొని జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి తదితర ప్రాంతాలకు చెందిన కొంతమంది బాధితులు పోలీసులను ఆశ్రయించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ నుంచి గుజరాత్లోని ఆ కంపెనీ ప్రతినిధులకు నోటీసులు కూడా పంపించినట్లు తెలిసింది. ఆ కంపెనీ ఏజెంట్లను కమిషనరేట్ కు పిలిపించి విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

ఇదిలా ఉండగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంతోపాటు పక్కనే ఉన్న మంచిర్యాల, చెన్నూరులో వందల సంఖ్యలో డబ్బులు ఇన్వెస్ట్ చేసిన బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. జనం సొమ్ముకు ఎసరు పెట్టారని తెలుసుకొని లబోదిబోమంటున్నారు. ఐతే తాము చెల్లించిన ఏజెంట్ల వెంటపడుతున్నారు. దీంతో కంపెనీ ప్రతినిధులను కలిసేందుకు ఏజెంట్లు గుజరాత్ కు వెళ్లినట్లు తెలిసింది. ఐదేళ్ల పాటు ప్రీమియం చెల్లించిన డిపాజిట్ దారులకు మరో రెండు నెలల్లో 50 శాతం డబ్బులు వస్తాయని ఏజెంట్లు చెబుతున్నారు. కంపెనీ ప్రతినిధులు ఎవరికీ అందుబాటులోకి రాకపోవడం అనుమానాలకు తావిస్తున్నది. ఇంతకీ ఆ కంపెనీ బోర్డు తిప్పేసిందా..? లేక ఇందులో ఏమైనా మతలబు ఉందా..? పోలీస్ ఉన్నతాధికారులు అన్ని కోణాల్లో కూపీ లాగితే బాధితులకు న్యాయం జరిగే అవకాశం ఉందని విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా కరీంనగర్ లోని ఆ కంపెనీ ప్రతినిధిని సంప్రదించగా డిపాజిట్ దారుల డబ్బుల చెల్లింపులు నిలిచిపోయిన మాట నిజమేననీ, అదే విషయమై కంపెనీ అధికారులతో చర్చిస్తున్నామని తెలిపారు.

# ఆరోపలన్నీ అవాస్తవం.. సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ



**- బ్యాక్ బిల్లింగ్ అంశంలో తప్పుడు ప్రచారం**

**- ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లో ఉన్నాం**

సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : తనపై వచ్చిన ఆరోపణలన్ని అవాస్తవమేనని, కావాలనే కొంత మంది బ్యాక్ బిల్లింగ్ అంశంలో తప్పుడు ప్రచారానికి తెరలేపారని సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని సెస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశాలీ సోదరులకు ఈఆర్సీ నిబంధనల ప్రకారం వేసిన బ్యాక్ బిల్లింగ్ గుదిబండగా మారిందన్నారు.

సెస్ డైరెక్టర్గా ఉన్న తనను వారు కలిసిన సందర్భంలో కోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని, దీంతో బ్యాక్ బిల్లింగ్ పై కోర్టు స్టే ఇచ్చిందని తెలిపారు. కోర్టు సంబందిత ఖర్చులు వారే భరించుకున్నారని తెలిపారు. ఆ డబ్బులతో తనకు ఎటువంటి సంబంధం లేదన్నారు. సెస్ డైరెక్టర్లకు నేను డబ్బులు పంపిణీ చేశామంటూ వచ్చిన ఆరోపణలు ఎటువంటి వాస్తవం లేదన్నారు. కోర్టుకు సంబంధించిన విషయంలో కేవలం అవసరమైన సలహాలు, సూచనలు మాత్రమే తాను చేశానని అన్నారు.

గత పదిహేను ఏండ్లుగా బీఆర్ఎస్ లో ఉంటూ పలు పదవుల్లో పని చేశానని తెలిపారు. సేవ చేసేందుకే తాము రాజకీయాల్లో ఉన్నామని చెప్పారు. తన సతీమణి దార్నం అరుణ కౌన్సిలర్ గా రెండు సార్లు పని చేశారన్నారు. అర్బన్ బ్యాంక్ చైర్మన్ గా తాను కౌన్సిలర్ గా అరుణ కేవలం సేవా మా పని చేస్తున్నామన్నారు. వార్డు పరిధిలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించామన్నారు. తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సెస్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డినెన్స్‌తో ఒరిగేదేం లేదు.. పార్లమెంట్ ఆమోదంతోనే బీసీలకు 42 శాతం కోటా: ఐపీఎస్ అధికారి నరహరి



సత్యమేవ జయతే – హైదరాబాద్

హైదరాబాద్ : సుప్రీంకోర్టు మార్గదర్శకాల ట్రిపుల్ టెస్ట్ పాసైతేనే తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కోటా దక్కుతుందని తెలం గాణకు చెందిన మధ్యప్రదేశ్ క్యాడర్ ఐపీఎస్ అధికారి నరహరి స్పష్టంచేశారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ద్వారా బల హీనవర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వడం సాధ్యం కాదని చెప్పారు. ఎవరైనా సుప్రీంకోర్టులో సవాల్ చేస్తే ఆర్డినెన్స్ ద్వారా ఇచ్చే రిజర్వేష న్లను కొట్టేసే అవకాశం ఉంటుందని వెల్లడిం చారు.

గతంలో బీహార్, జార్ఖండ్, మధ్యప్ర దేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక తదితర రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి ఎదురైందని ఉదహరిం చారు. ఆదివారం ఓ చానల్కు ఇచ్చిన ఇంట ర్వ్యూలో నరహరి దేశవ్యాప్తంగా బీసీల సామాజిక, ఆర్థిక స్థితిగతులు, చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం, తెలంగాణలో చేపట్టిన కులగణన సర్వే, భవిష్యత్తులో బీసీలు ఎదిగేందుకు దాని ప్రాధాన్యతలను వివరించారు. దేశవ్యాప్తంగా చేప ట్టనున్న కులగణన తదితర అంశాలపై అభి ప్రాయాలు వెల్లడించారు. తెలంగాణలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోటాకు సంబంధించి.. రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు, సూచన లు చేశారు. తెలంగాణలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న తరుణం లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు శాశ్వతంగా ఇవ్వడం సాధ్యంకాకపోవచ్చని చెప్పారు. ఈ పరిస్థితుల్లో సుప్రీంకోర్టు నిర్దేశించిన మేరకు డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు, సమ గ్రంగా కులాలవారీగా గణంకాలు, మొత్తంగా రిజర్వేషన్లు 50 శాతం దాటకుండా చూడటం వంటి మార్గదర్శకాలు పాటించాల్సిన అవస రమున్నదని వివరించారు.

– ఎలా నిర్ధారించారనేది ముఖ్యం

తెలంగాణలో కులగణన సర్వే ఏ విధంగా జరిగిందనే విషయంపై తాను మాట్లాడలేనని, అయితే 42 శాతం బీసీ రిజర్వేషన్ కోటాను ఏ విధంగా నిర్ధారించా రనేదే ముఖ్యమైనదని తెలిపారు. ఎందు కంటే సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి, సమ గ్రంగా కులగణన నిర్వహించాలని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం మొదట డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయ కుండానే బీసీ కోటా కేటాయించేందుకు ప్రయత్నించిందని గుర్తుచేశారు. తర్వాత జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకుడు ఆర్ కృష్ణయ్య కోర్టుకు వెళ్లిన తర్వాతనే.. రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను నియమించిందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో ఎవరైనా కోర్టుకు వెళ్తే '42 శాతం కోటా ఎలా నిర్ధారించారు?' అనే అంశంపై ప్రభావవంతంగా వాదనలు వినిపించాల్సి ఉంటుందని చెప్పారు. లేక పోతే కోర్టులో నిలవలేదని స్పష్టంచేశారు. తద్వారా బీసీల రిజర్వేషన్ అంశం మళ్లీ మొదటికొచ్చే అవకాశం ఉంటుందని అభి ప్రాయపడ్డారు.

– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి నిర్ణయించాలి

తెలంగాణలో బీసీలకు ఇప్పటికిప్పుడు 42 శాతం కోటా దక్కాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక నిర్ణయానికి రావాల్సి ఉంటుందని ఐపీఎస్ అధికారి నరహరి తెలిపారు. తెలంగాణ పంపించిన బీసీ బిల్లును పార్లమెంట్లో ఆమోదిం చాల్సి ఉంటుందని చెప్పారు. చట్టబద్ధత కల్పించినప్పుడే 42 శాతం కోటా దక్కు తుందని స్పష్టంచేశారు. అయితే ఇది ఇప్ప టికిప్పుడు సాధ్యమయ్యే అవకాశాలు తక్కు వగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

– మధ్యప్రదేశ్ మోడల్ ఉత్తమం

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం అనివార్యమైనందున.. చట్ట బద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అంత సులువు కాదని నరహరి చెప్పారు. ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ కోటా కేటాయింపు అసాధ్యమని పునరుద్ఘాటిం చారు. అయితే స్థానిక సంస్థల్లో కోటా ఇచ్చేందుకు మధ్యప్రదేశ్ మోడల్ను అనుస రించాలని సూచించారు. దీని ప్రకారం గ్రామం, మండలం, జిల్లా యూనిట్లుగా తీసుకొని జనాభా దామాషా ప్రకారం బీసీ లకు సీట్లు కేటాయించడం ద్వారా 42 శాతం కాకున్నా బీసీలకు గతం కంటే ఎక్కు వగా సీట్లు ఇచ్చే వీలు కలుగుతుందని తెలి పారు. అయితే ఈ విధానం కూడా తాత్కా లికమని స్పష్టంచేశారు.

– జనగణనలో కులగణన గేమ్‌ఛేంజర్

కేంద్ర ప్రభుత్వం.. 2026లో జనగణనలో భాగంగా చేసే కులగణన బీసీలకు గేమ్‌ఛేంజర్‌గా మారుతుందని నరహరి అభిప్రాయ పడ్డారు. 1931 తర్వాత కులాల వారీగా లెక్కలు తీయడం, ఇదే మొదటిసారి అని చెప్పారు. కులాలవారీగా వివరాలు తెలిస్తే బలహీనవర్గాలందరూ ఏకతాటిపైకి వచ్చే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. తద్వారా రాజకీయపార్టీలు అనివా ర్యంగా పంథా మార్చుకుంటాయని అభిప్రా యపడ్డారు. అంతిమంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు బల హీనవర్గాలకు దక్కుతాయని తెలిపారు.

– బీసీలు సంఘటితం కావాలి

దేశవ్యాప్తంగా బీసీల్లో చైతన్యం కనిపిస్తు న్నదని ఐపీఎస్ అధికారి నరహరి తెలి పారు. అంతిమంగా రాజ్యాధికారంతోనే తగిన న్యాయం జరుగుతుందనే విషయాన్ని గ్రహించి, చట్టసభల్లో ప్రాతినిధ్యం కోసం బీసీలు పోరాడాలని సూచించారు. తెలంగాణలో బలహీనవర్గాలు విడివిడిగా తమ డిమాండ్లను పాలకుల ముందుంచితే ప్రయోజనం ఉండదని, రాజకీయాల్లో, విద్య, ఉద్యోగాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్ ఫలాలు దక్కాలంటే బీసీలందరూ ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఆసన్నమైం దని తెలిపారు. జనాభాలో అధిక సంఖ్యలో ఉన్న రెండు, మూడు కులాలైనా సంఘటితంగా ఉంటూ మిగిలిన వర్గాలను కలుపుకొని పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు.

## తెలంగాణలో ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు.. ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. పశ్చిమ మధ్య–వాయువ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర, యానం మీదుగా సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. అలాగే, తూర్పు–పశ్చిమ ద్రోణి దక్షిణ కర్నాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకు సముద్రమట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని తెలిపింది. ఈ నెల 24 నాటికి ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వివరించింది.ఈ క్రమంలో సోమవారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, కామారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే సూచనలున్నాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.ఇక ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది. బుధవారం మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అతిభారీ వర్షాలు.. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, మహబూబాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. గురు, శుక్రవారాల్లో భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, ఖమ్మం జిల్లాల్లో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడేందుకు అవకాశం ఉందని వాతావరణశాఖ వివరించింది.ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, నాగర్ కర్నూల్, నల్గొండలో మోస్తరు నుంచి భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా నల్గొండ జిల్లా ఉరుమడ్లలో 7.5, నాగర్ కర్నూల్ జిల్లాలో అచ్చంపేట 7.8, అమ్రాబాద్ 7, కుమ్మెర 6.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని వాతావరణశాఖ వివరించింది.

## మహాకవి దాశరథిపై కాంగ్రెస్ చిన్న చూపు..

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అని గర్జించిన తెలంగాణ వైతాళికుడు, మహాకవి దాశరథి కృష్ణమా చార్యులను రేవంత్ రెడ్డి సర్కారు విస్మరిస్తున్నది. దాశరథి జయంతి సందర్భంగానైనా నిజామాబాద్లోని ఆయన స్మృతి చిహ్నాల పునరుద్ధరణను అసలే మరిచింది.

సమైక్య రా ష్ట్రంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత రోశయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి.. తెలంగాణకు వన్నె తెచ్చిన దాశరథి విగ్రహాలకు జీవం పోయాలన్న శ్రద్ధ లేకుండాపోయింది. అదుగడు గునా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన రోశయ్య విగ్రహాన్ని అంగరంగ వైభవంగా హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ పాల కులు ఆవిష్కరించారు. దాశరథి కృష్ణమాచా ర్యుల గొప్పతనాన్ని గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఆయన విగ్రహాన్ని ఇందూరు పురా తన జైలులో ఏర్పాటు చేసేందుకు చొరవ తీసు కున్నది. విగ్రహావిష్కరణ సమయానికి ఎన్ని కలు రావడం, ఎన్నికల కోడ్ అమల్లోకి రావ డంతో వాయిదా పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఖిల్లా జైలును పునరుద్ధ రణ చేయకుండా చేతులెత్తేసింది. పునరుద్ధరణ పనులు పూర్తయినా, ప్రారంభోత్సవానికి నోచ డంలేదు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చొరవతో నాడు రూ.40 లక్షల వ్యయంతో రూపుదిద్దిన ఆధునీకరణ పనులు, దాశరథి కృష్ణమాచా ర్యులు, వట్టికోట ఆళ్వార్ స్వామి విగ్రహాలు నేడు కళావిహీనంగా మారా యి. ఆగస్టు 24న దాశరథి జయంతి నాటికైనా విగ్రహాలను ఆవి ష్కరించి, మరింతగా అభివృద్ధి చేయాలని పలు వురు కోరుతున్నారు.

– చారిత్రక విశేషాలకు కేంద్ర బిందువు

చారిత్రక ఖిల్లా ప్రాంతానికి మంచి రోజులు వచ్చాయనుకుంటే అది కలగానే మిగిలింది. ఖిల్లా జైలును వేరే చోటుకు మార్చిన తర్వాత పదావుగా ఉన్న పురాతన జైలును బీఆర్ఎస్ ప్రభుత్వం పునరుద్ధరించింది. చారిత్రక విశే షాలకు కేంద్ర బిందువైన ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ముందు కొచ్చింది. పాత ఖిల్లా జైలును ఆధునీకరించి ప్రజ సందర్శనకు ఏర్పాట్లు చేసింది. దాశ రథి కృష్ణమాచార్యులు, వట్టికోట ఆళ్వార్ స్వామి ఒకే



సమయంలో ఒకే బ్యారక్ ఖిల్లా జైలులోనే శిక్షను అనుభవించారు. జైలు గో డల మధ్య ఆ ఇద్దరు మహానుభావులు ఎన్నో అనుభవాలను పంచుకున్నారు. ఇదే సమ యంలో తమ నైపుణ్యానికి పదునుపెట్టి అనేక రచనలకు పూనుకున్నారు. తనను బంధించిన బ్యారక్ గోడలపై పెన్ను, పేపర్ లేకపోయినా, బొగ్గు ముక్కతో 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అంటూ దాశరథి రాసిన నినాదం కోటి మెరుపులై తాకింది. అదే బ్యారక్లో ఇప్పుడు విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. పక్కనే వట్టికోటతోపాటు నలుగురు జైలు సిబ్బంది ఉన్నట్లు ఒక సాధారణ సన్నివేశాన్ని కండ్లకుకట్టే విధంగా విగ్రహాల కూర్పు చేస్తు న్నారు. సందర్శకులంతా పుష్పాంజలి ఘటించేందుకు గాను జైలు ప్రాంగణంలోనే దాశరథి కృష్ణమాచార్యులు కాంస్య విగ్రహాన్ని సైతం నెలకొల్పుతున్నారు. జైలు గదు ల్లో విగ్రహాల సందర్శనకు, వెలుపల ఏర్పాటుచేసే కాంస్య విగ్రహం నివాళులు అర్పించేందుకు వేర్వే రుగా ప్రతిష్టిస్తున్నారు.

– ఇందూరు చరిత్రపై సర్కారు చిన్నచూపు


నిజాం వ్యతిరేక పోరాటంలో భాగంగా దాశరథి కృష్ణమాచార్యులు, వట్టికోట ఆళ్వార్ స్వామి 1948లో నిజామాబాద్ జైలులో శిక్షను అనుభవించారు. 1949లో దాశరథి రచించిన అగ్నిధార కావ్యాన్ని ప్రచురించగా, ఇందులో కనీసం సగం కవితలు ఈ జైలులో రాసినవే. వట్టికోట ఆళ్వారుస్వామి 1955లో ప్రచురించిన ప్రజల మనిషి నవలలో హీరో కంఠీరవం జైలు జీవితం తెలియజెప్పిన ఒక అధ్యాయం ఇక్కడి అనుభవాలే. వట్టికోట రాసిన జైలు లోపలి కథలు అనే కావ్య సంపు టిలోనూ ఆయన స్వీయ జైలు అనుభవాలు ఉన్నాయి. దాశరథి కృష్ణమాచార్యులు రచిం చిన అగ్నిధార 1963లో మలి ముద్రణ జరి గింది. 1948లో జనవరి 30న మహాత్మా గాంధీ మరణించినప్పుడు క్షమామూర్తి అనే సంస్మరణ పద్యాన్ని ఇదే జైలులోనే దాశరథి రాయడం విశేషం. అంతటి చరిత్ర కలిగిన ఈ ప్రాంతంపై కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూస్తున్నది.

## అవినీతి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి




సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : నిడమనూరు మండల కేంద్రానికి చెందిన పంచాయతీ కార్యదర్శి గ్రామంలో అక్రమ పద్ధతిలో బిల్లులు వసూలు చేసి, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడని సీపీఎం నల్లగొండ జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో వారు మాట్లాడారు. గ్రామంలో గత 15 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్ను బకాయిలను వసూలు చేసి రెండు సంవత్సరాలకు సంబంధించి బిల్లులు చెల్లించినట్లు రశీదులు ఇచ్చారన్నారు. ఇంటి పర్మిషన్, డెత్ సర్టిఫికెట్, పంచాయతీ ట్రాక్టర్ రిపేర్, ఇంటి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఇలా ప్రతి దాంట్లో అవినీతికి పాల్పడుతున్నట్లు తెలిపారు. వసూలు చేసిన డబ్బులను గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా భాగాలు పంచుకుని ఇష్టారీతిన వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా గ్రామ పంచాయతీ కార్మికులను దళితులనే చిన్న చూపుతో హేళన చేస్తూ మాట్లాడుతున్నట్లు తెలిపారు. వారిపై పని ఒత్తిడి పెంచుతూ మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. పంచాయతీ కార్మికుల పట్ల వివక్ష, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వసూలు చేసిన నిధులను రికవరీ చేసి గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకుండా కాపాడాలని వారు కోరారు. లేకుంటే జిల్లా అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పార్టీ మండల కమిటీ సభ్యుడు కుంచం శేఖర్ ఉన్నారు.

## ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుకు తప్పని తిప్పలు.. రాష్ట్రంలో ఏమో నిధుల కొరత.. కేంద్రంలో నిధుల వరద!



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : ఓ వైపు నిధుల వరద.. మరోవైపు నిధుల కొరత. ఇదీ రహదారుల అభివృద్ధి విష యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న వ్యత్యాసం తాజాగా కేంద్రం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్ట్ (ఇన్విట్) ద్వారా బాండ్లు జారీచేసి, భారీగా నిధులను సమీకరిస్తుంటే.. మన రాష్ట్రంలో ప్రాంతీయ రింగు రోడ్డు (ట్రిపుల్ ఆర్) లాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు అవ సరమైన భూములను సేకరించేందుకు నిధు లు లేని దుస్థితి నెలకొన్నది.

కేంద్రం అమలు చేస్తున్న 'ఇన్విట్' విధానం ద్వారా తెలంగాణకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుతుందనేఅంశం ప్రస్తుతం ఇన్ఫ్రా రంగం నిపుణులో న్నది. కాగా, తెలంగాణ ప్రభుత్వ ఆసక్తి ఆర్ రోడ్ల అభివృద్ధికి నాలుగు విధానాలు చర్చనీయాంశంగా మారింది. ప్రతిష్ఠాత్మకమైనదిగా ట్రిపుల్ఆర్ ప్రాజెక్టు ఖర్చును పూర్తిగా కేంద్రమే భరిస్తే బాగుంటుందని వారు అభిప్రాయపడుతు న్నారు. దేశంలో రహదారుల అభివృద్ధి అవ సరమయ్యే నిధుల సమీకరించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) 'ఇన్విట్' విధానాన్ని అమలు చేస్తు న్నది. దీనిలో భాగంగా మ్యూచువల్ ఫండ్స్ తరహాలో బాండ్లను జారీచేసి ప్రైవేటు ఇన్వెస్టర్ల నుంచి నిధులను సమీకరిస్తున్నది. సెక్యూరి టీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ద్వారా నియంత్రించే ఈ విధానంలో బాండ్లు కొనుగోలు చేసినవారికి 8.05% వడ్డీ లభిస్తుందని కేంద్రం చెప్తున్నది.

ఈ ఏడాది మే నెలలో ప్రారంభించిన ఈ విధానం ద్వారా రాను న్న రోజుల్లో దాదాపు రూ.10 లక్షల కోట్లు సమీకరించి దేశవ్యాప్తంగా 30 వేల కి.మీ. రహదారులను 2 లేన్ల నుంచి 4 లేన్లకు విస్తరించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నది. దీనిలో భాగంగా కేంద్రం ఇప్పటికే మూడు దఫాల్లో బాండ్లు జారీచేసి రూ.20 వేల కోట్ల కుపైగా నిధులు సమకూర్చుకున్నట్లు తెలుస్తున్నది. కాగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకమైనదిగా భావిస్తున్న ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును దాదాపు రూ.35 వేల కోట్ల వ్యయంతో చేపడుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టును ఎన్హెచ్ఏఐ ఆధ్వర్యంలో నిర్మి స్తున్నప్పటికీ భూసేకరణకు అయ్యే రూ.5 వేల కోట్ల ఖర్చులో సగభాగాన్ని (రూ.2,500 కోట్లు) రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి ఉన్నది. కానీ, నిధుల కొరత, ఇతర ఇబ్బందుల వల్ల ఈ వ్యవహారం ముందుకు సాగడం లేదు.

– ట్రిపుల్ఆర్ వ్యయాన్ని పూర్తిగా కేంద్రమే భరించాలి

అంతర్రాష్ట్ర రహదారుల అభివృద్ధికయ్యే వ్యయాన్ని ఎన్హెచ్ఏఐ ఆధ్వర్యంలో పూర్తిగా కేంద్రమే భరిస్తున్నప్పటికీ ట్రిపుల్ఆర్ లాంటి రాష్ట్ర ప్రాజెక్టులకు మాత్రం ఖర్చులో రాష్ట్ర ప్రభుత్వ వాటా ఉండాలని కేంద్రం కోరుతు న్నది. ఒకవేళ పూర్తి ఖర్చును కేంద్రమే భరిస్తే ట్రిపుల్ఆర్ ప్రాజెక్టు వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందని మౌలిక సదుపాయాల రంగం నిపుణులు పేర్కొంటున్నారు. కేంద్రా నికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ సహా వివిధ ఆర్థిక సంస్థల నుంచి అతితక్కువ వడ్డీకి విరి విగా నిధులు సమకూరడంతోపాటు 'ఇన్విట్' లాంటి విధానాలతో సామాన్యుల నుంచి కూడా భారీగా నిధులు సమకూరుతున్నాయని చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా ట్రిపుల్ఆర్కు అయ్యే ఖర్చును పూర్తిగా కేంద్రమే భరించి టోల్ చార్జీల ద్వారా రాబట్టుకునే అవకాశం ఉన్నందున దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేస్తే బాగుంటుందని పేర్కొంటున్నారు.

– రోడ్ల అభివృద్ధికి నాలుగు విధానాలు

రహదారుల అభివృద్ధిలో కేంద్రం ప్రధానంగా బీవోటీ (బిల్ట్–ఆపరేట్–ట్రాన్స్‌ఫర్), ఈపీసీ (ఇంజినీరింగ్–ప్రొక్యూర్మెంట్–కన్‌స్ట్రక్షన్), ఇన్విట్, హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) విధానాలను అమలు చేస్తున్నది. బీవోటీ విధానంలో కాంట్రాక్టరే రోడ్డును నిర్మించి, ఒప్పంద గడువు ప్రకారం కనీసం 15 ఏండ్లపాటు దాన్ని నిర్వహించడంతో పాటు టోల్ ట్యాక్స్ వసూలు చేసుకుంటారు. కానీ, ఇటీవల కేంద్రం ఈ విధానంలో స్వల్ప మార్పులు చేసింది. దీంతో ప్రభుత్వ ఆధ్వర్యంలోనే టోల్ చార్జీలు వసూలు చేసి, ఒప్పందం మేరకు కాంట్రాక్టరుకు వార్షిక చెల్లింపులు చేయాల్సి ఉంటుంది.

ఈ 15 ఏండ్లు కాంట్రాక్టరే రోడ్డు నిర్వహణ చేపట్టాల్సి ఉంటుంది. ఈపీసీ విధానంలో డిజైన్ల రూపకల్పన నుంచి ప్రాజెక్టు పూర్తయ్యేవరకు కాంట్రాక్టరే బాధ్యత తీసుకుంటాడు. కానీ, దీనిలోపాలు స్పష్టం గుర్తించడం, నిధుల సమస్యతో ప్రాజెక్టులు నిలిచిపోవడంతో ఈ విధానంపై ఆసక్తి తగ్గుతున్నది. హ్యామ్ మోడల్లో కాంట్రాక్టర్ 60%, ప్రభుత్వం 40% నిధులు వెచ్చిం చాలి. కాంట్రాక్టరు వెచ్చించిన నిధులను 15 ఏండ్లపాటు టోల్ చార్జీల ద్వారా రాబట్టుకుం టారు. ప్రస్తుతం ఈ విధానం ప్రాచుర్యంలో ఉన్నది. తాజాగా 'ఇన్విట్' విధానం ద్వారా కేంద్రం భారీగా నిధులను సేకరిస్తున్నది. ఈ విధానంలో పెట్టుబడిదారుల నుంచి సమీక రించే నిధులను రహదారులపై వచ్చే ఆదాయం ద్వారా తిరిగి చెల్లిస్తారు.

సత్యమేవ జయతే



# ఆయన మీకేమైనా స్నేహితుడా..? మర్యాద ఇవ్వండి..!

# న్యాయవాదిని మందలించిన సుప్రీంకోర్టు..!

సత్యమేవ జయతే – అలహాబాద్

అలహాబాద్ : అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషనర్ తరఫు న్యాయవాదిని సుప్రీంకోర్టు మందలించింది. ఆయన ఇంట్లో నోట్ల కట్టలు బయటపడిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఇదే అంశంలో ఈ పిటిషన్ మూడోదని.. దీన్ని అత్యవసర విచారణ కోసం జాబితా చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ ధర్మాసనం ఎదుట న్యాయవాది మాథ్యూస్ నెడుంపారా కోరారు. ఇప్పుడు కొట్టివేయమంటారా? అని ప్రశ్నించారు. పిటిషన్‌ను తగిన సమయంలోనే జాబితా చేస్తామని సీజేఐ తెలిపారు.

న్యాయవాది నెడుంపారా మాట్లాడుతూ పిటిషన్‌ను కొట్టివేయడం అసాధ్యమని.. ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిందేనన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరపాలన్నారు. అయితే, హైకోర్టు న్యాయమూర్తిని వర్మ అని ఏకవచనంతో న్యాయవాది సంబోధించడంతో ధర్మాసనం సీనియస్‌గా తీసుకుంది. 'ఆయనకు



మీకు స్నేహితుడా? ఆయన ఇప్పటికే జస్టిస్ వర్మే. మీరు ఆయనను అలా ఎలా సంబోంధిస్తున్నారు? కొంత మర్యాద ఇవ్వండి. మీరు ఓ న్యాయమూర్తిని అలా సూచిస్తున్నారు. అతను ఇప్పటికీ న్యాయమూర్తే' అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. దానికి న్యాయవాది బదులిస్తూ 'ఈ గొప్పదనం ఆయనకు వర్తించదని అనుకున్నారు. పిటిషన్‌ను జాబితా చేయండి' అని పేర్కొనగా.. సీజేఐ స్పందిస్తూ 'మీరు కోర్టుకు దిశానిర్దేశం చేయొద్దు' అంటూ సీజేఐ హెచ్చరించారు.

ఇదిలా ఉండగా అంతర్గత దర్యాప్తు నకమిటీ నివేదికను సవాల్ చేస్తూ ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన విచారణ కమిటీ నివేదికను కొట్టివేయాలని జస్టిస్ వర్మ సుప్రీంకోర్టును కోరారు. కమిటీ నివేదిక తన హక్కులను ఉల్లంఘించిందని, కమిటీ రిపోర్టు ఆధారంగా తనపై అభిశంసన ప్రక్రియ ప్రారంభించాలన్న మాజీ చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా సూచనను పక్కన పెట్టాలని విజ్ఞప్తి చేశారు. వాస్తవాలను పరిశీలించకుండానే విచారణ కమిటీ తుది నిర్ణయానికి వచ్చిందని, బర్డెన్ ఆఫ్ ప్రూఫ్‌ను తనపై మోపడం తప్పని పేర్కొన్నారు. కమిటీ అభిప్రాయాలను తప్పని నిరూపించాల్సిన బాధ్యతను తప్పుగా తనపై మోపారని ఆరోపించారు. తనపై అభిశంసన ప్రక్రియ ప్రారంభించాలన్న సూచనపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మొదలైన విషయం తెలిసిందే. ఆయనపై అభిశంసనకు మార్గం సుగమమైంది. అభిశంసనకు సంబంధించిన మోషన్‌పై సభ్యులు సంతకాలు చేశారు.

# పల్లె పల్లె కు కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి ఫలాలు



.సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. చౌడాపూర్ మండలంలోని వాల్యా నాయక్ తండాలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును మరియు లింగంపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును,అడవి వెంకటాపూర్ గ్రామంలో పరిగి శాసనసభ్యులు %డ% డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తారు.అటవీశాఖ అధికారులు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులతో కలిసి పాల్గొని మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు.

ప్రతి గ్రామంలో %జజ% రోడ్లను 20 లక్షల నుండి 50 లక్షల వరకు ఇప్పటికే వేయడం జరిగింది అని తెలిపారు.ప్రతి గ్రామంలో హైమస్ట్ లైట్లను ఏర్పాటు చేశాం అని తెలిపారు.

ప్రభుత్వం వచ్చిన తర్వాత 10 లక్షల ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్సు,500 కే గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం,200 యూనిట్ల ఉచిత కరెంటు,రైతు భరోసా,భూమి లేని వారికి రాజీవ్ ఆత్మీయ భరోసా,రైతు రుణమాఫీ చేశామని మరియు రేషన్ కార్డులు 5143 మందికి నియోజకవర్గంలో ఇవ్వడం జరుగుతుంది.

3500 ఇందిరమ్మ ఇళ్లు ఇప్పటికే ప్రతి నియోజకవర్గం లో నిర్మాణ దశల్లో న్నాయని రాబోయే నెల రెండు నెలలో మరో 3500 ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

## ఇటీవల మృతి చెందిన కుటుంబాల వారికి పరామర్శించి అండగా నిలిచినా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్





సత్యమేవ జయతే – కొండాపూర్ కొండాపూర్ : కొండాపూర్ మండలంలోని మారేపల్లి , గంగారం, తమ్మలిభాయి తండా, హరిదాస్ పూర్ గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కుటుంబాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పరామర్శించారు .వారి కుటుంబాలకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు ధైర్యం చెప్పారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని తను అండగా ఉంటానని భరోసా కల్పించారు.మారేపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా నేడు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు కుటుంబాన్ని పరామర్శించారు.గంగారం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.హరిదాస్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ మాజీ ఎంపిటిసి సత్యాగౌడ్ మనవరాలు ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.తమ్మలిభాయి తండా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చక్ర నాయక్ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు విటల్, గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పాండురంగం, పిఎసిఎస్ చైర్మన్ రాజు, రుక్మొదిన్ , నాగయ్య, ఇంద్రారెడ్డి, రామచంద్రయ్య, మల్లా గౌడ్ ,మోహన్ గౌడ్, షఫీ, వినోద్, కుమార్ , అంజిరెడ్డి, ప్రభూ స్వామి, అంజిరెడ్డి, రవీందర్, శేఖర్...

# నూతన బీజేవైఎం మండల కమిటీ ఎన్నిక

సత్యమేవ జయతే –బాలనగర్ మండలం,ద్చర్ల నియోజకవర్గం

బీజేవైఎం అధ్యక్షులు కుమార్ నాయక్ ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది

ముఖ్య అతిథులుగా బిజెపి మండలాధ్యక్షులు గోపాల్ నాయక్ గారు, జిల్లా ఐటీ సెల్ బీజేవైఎం గణేష్ గారు, పాల్గొన్నారు బీజేవైఎం నూతన కమిటీలో మండల ప్రధాన కార్యదర్శులు భరత సింహాచారి, సందీప్ కుమార్, వైస్ ప్రెసిడెంట్గా శ్రీరామ్, నవీన్ కుమార్, సెక్రటరీలుగా దండు రఘు, రాఘవేందర్, శ్రీకాంత్, రమేష్, భాను, విష్ణు, ట్రెజరర్ అన్వేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రాజ్ కుమార్, నరేందర్, రాజు, సాయికిరణ్, అరవింద్, శ్రీశైలం, వీరితో బీజేవైఎం బాలానగర్ నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది




## వికారాబాద్ నూతన ఎస్ గా గిరి..




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. శాంతి భద్రతలను సమర్ధవంతంగా నిర్వహించి ప్రజలకు పోలీసు వ్యవస్థ పై నమ్మకం కలిగే విధంగా చర్యలు తీసుకుంటామని నూతన వికారాబాద్ ఎస్ ఐ గిరి తెలిపారు. ఆయన మాట్లాడుతూ గంజాయి గుట్కా మాదక ద్రవలకు బానిస కాకుండా యువత ను అప్రమత్తం చేస్తానని అన్నారు..

## మద్గుల్ చిట్టంపల్లి లో అమ్మ వారికి బోనాలు..



వికారాబాద్ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మ ర్ పల్లి గోపాల్... సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.... పోచమ్మ గ్రామదేవతలకటాక్షంతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ పాడిపంటలు శస్యశ్యామలం కావాలని వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ కుమ్మరుపల్లి గోపాల్ ముదిరాజ్ ఆకాంక్షించారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మద్గుల్ చిట్టెంపల్లి కాలనీలో పోచమ్మ అమ్మవారికి మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాడ మాస భవనాలు సమర్పించారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక దైవచింతన అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాండు ముదిరాజ్ మాజీ కౌన్సిలర్ నర్సింలు మాజీ ఎంపిటిసి సాయన్న మాజీ ఉప సర్పంచ్ అనంతయ్య కిష్టయ్య జంగయ్య బిచ్చయ్య గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలనీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరిన, సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన,ఎక్కేల్లి ప్రమీల అనే మహిళా ఆవేదన...



సత్యమే వ జయతే వికారాబాద్ జిల్లా.

వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన ఎక్కేల్లి ప్రమీలది పేద కుటుంబం. ఇటీవల కురిసిన వర్షాలకు, సిథిలావస్థలో వున్న ఇళ్ళు కూలిపోవడం జరిగింది,కిరాయి ఇంట్లో ఉండి జీవనం కొనసాగిస్తుంది, రోజు కూలీ చేస్తే కానీ పూట గడవని సంసారం.ఎక్కేల్లి ప్రమీలకు ఇద్దరు కూతుళ్లు,ఒక కుమారుడు.భర్త వినోద్ కుమార్ గత 5 సంవత్సరాల క్రితం మరణించాడు,తన రెక్కల కష్టంతో పిల్లలను చదివిస్తూ, ఇంటి పెద్ద దిక్కుగా సంసారం సాకుతుంది. దయచేసి ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ, వికారాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ స్పందించి, నాపై దయాతలచి, నాకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చెయ్యగలరని వేడుకుంటుంది..

## అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ: రేవంత్ రెడ్డి



వికారాబాద్ జిల్లా..: ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్ కార్డులు పంపిణీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, అధికారులు రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# “తెలంగాణలో జీవో 49 తాత్కాలిక రద్దు: ఆదివాసీ ఉద్యమం, బీఆర్ఎస్ ఒత్తిడితో విజయం”

సత్యమేవ జయతే – ఆసిఫాబాద్ఆసిఫాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొమరం భీం టైగర్ కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో 49ను తాత్కాలికంగా నిలిపివేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఆదివాసీ సంఘాలు, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాయకులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవా లక్ష్మీల నేతృత్వంలో చేపట్టిన ఉద్యమం, రాజకీయ ఒత్తిడి ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచింది. ఈ జీవో ఆదివాసీల భూమి హక్కులను కాలరాస్తుందని, వారి జీవనోపాధిని ప్రమాదంలోకి నెడుతుంది అని బీఆర్ఎస్ ముందునుండి ఆరోపిస్తూ వచ్చింది.కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలోని నేషనల్ టైగర్ కన్సర్వేటివ్ ఏజెన్సీ (ఎన్టీసీఏ), తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి కావల్–తాడోబా టైగర్ కారిడార్ విస్తరణ కోసం జీవో 49ను జారీ చేశాయి.ఆదివాసీలను వారి పూర్వీకుల భూముల నుండి తరలించే ఆందోళనలను రేకెత్తించింది.

ఈ కారిడార్ ఏర్పాటు వల్ల దాదాపు 7 లక్షల మంది ఆదివాసీలు తమ భూములను కోల్పోయే వారు అని బీఆర్ఎస్ ఆరోపించింది.

జీవో 49కు వ్యతిరేకంగా ఆదివాసీ సంఘాలు, రాజ్ గోండ్ సేవా సమితి, తుడుం దెబ్బ వంటి సంస్థలు ఉద్యమించాయి.

ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద బీఆర్ఎస్ నాయకులు నిర్వహించిన మహాధర్నా,

ఆదిలాబాద్ జిల్లాలో తుడుం దెబ్బ ఆధ్వర్యంలో జరిగిన బంద్, ర్యాలీలు ఈ ఉద్యమానికి బలం చేకూర్చాయి.

బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సిర్పూర్ నియోజకవర్గంలో అటవీ గ్రామాలను సందర్శించి, ఆదివాసీలకు మద్దతుగా నిలిచారు.

ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవా లక్ష్మీతో కలిసి తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 49ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



2025 జనవరి 23న ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేసిన ఎక్స్ పోస్ట్‌లో, టైగర్ కారిడార్ స్థాపన కోసం ఆదివాసీలను తరలించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, ఈ జీవో ఆదివాసీల హక్కులను హరిస్తుందని ఆరోపించారు.

“కేవలం ఏడు పులుల కోసం 7 లక్షల మంది ఆదివాసీల జీవనోపాధిని బలిచేయడం సమంజసం కాదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీ హక్కులను కాపాడింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలను మోసం చేస్తోంది,” అని ఆయన విమర్శించారు.

ఆదివాసీల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని, జీవో 49ను తాత్కాలికంగా నిలిపివేయాలని నిర్ణయించారు.

– “ఈ తాత్కాలిక నిలిపివేత కేవలం మొదటి అడుగు మాత్రమే. జీవో 49 పూర్తిగా రద్దు కావాలి. ఇంద్రవెల్లి స్థూపం వద్ద రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పే వరకు మా పోరాటం ఆగదు,”అని ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ రేవంత్ రెడ్డి ను హెచ్చరించారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు భూముల హక్కుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాన్ని ఉధృతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.

ఆదిలాబాద్ జిల్లాలో జరిగిన బంద్, ర్యాలీలు ఆదివాసీల ఐక్యత, బలంగా ఉండాలని.

ఈ పోరాటంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కోవా లక్ష్మీ కీలక పాత్ర పోషించారు. ఆదివాసీ సంఘాల ఉద్యమం, బీఆర్ఎస్ రాజకీయ ఒత్తిడి కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒడిగట్టినప్పటికీ, జీవో 49 పూర్తి రద్దు, ఆదివాసీల భూమి హక్కుల రక్షణ కోసం పోరాటం కొనసాగుతుందని బిఆర్ఎస్ నాయకులు ప్రకటించారు.

పూర్తి న్యాయం కోసం పోరాటం ఇంకా కొనసాగాల్సిన అవసరం ఉందని ఆదివాసీ సంఘాలు, బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.

# ఆరుతడి.. సిరుల దిగుబడి

**యాసంగిలో ఆరుతడి పంటలు పండించిన రైతులకు సిరుల వర్షం కురుస్తున్నది. అన్నదాతలు తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలను ఆర్జిస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవడం.. చెరువులు, కుంటలు, కాలువల్లో పుష్కలంగా నీరుండడంతో యాసంగిలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గత సీజన్ కన్నా 43 వేల ఎకరాల్లో పంటలు అధికంగా సాగయ్యాయి. ఇందులో ఆరుతడి పంటలైన మక్కజొన జొన్న, శనగ పంటల సాగు విస్తీర్ణం గత ఏడాదితో పోలిస్తే భారీగానే పెరిగింది. ప్రభుత్వం రైతులను ప్రతి వానకాలం, యాసంగి సీజన్లలో మొత్తానికి మొత్తం వరి పంటనే వేయకుండా ఇతరత్రా వాణిజ్య, ఆరుతడి పంటలు వేసుకోవాలని వ్యవసాయాధికారుల ద్వారా అవగాహన కల్పిస్తున్నది. అయితే కొంతమంది రైతులు వ్యవసాయాధికారుల సూచనలను పట్టించుకోకపోగా కొందరు రైతులు మాత్రం ఇతర పంటలు వేసి లాభాలను ఆర్జించారు. దీంట్లో భాగంగానే ఈ సంవత్సరం యాసంగి పంటలో జొన్న, మక్కజొన్న వేసిన రైతులు వరి పంటకు మించి లాభాలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**

**జొన్న, మక్కజొన్నకు**
**దక్కుతున్న మద్దతు ధర**
**వరికన్నా ఆరుతడి పంటలే**
**మేలంటున్న రైతులు**
**ఆశాజనకంగా దిగుబడులు**
**పంటల సాగులో**
**ఆదర్శంగా నిలుస్తున్న**
**ధర్పల్లి రైతులు**
**జొన్నకు రూ.5 వేలపైనే**
**మద్దతు ధర**



### జొన్నకు రూ.5వేల మద్దతు ధర

ధర్పల్లి మండలంలోని మైలారం, సల్లగరిగె గ్రామాల్లోని రైతులు సుమారు 200 ఎకరాల మేర జొన్న పంట వేశారు. రైతులు ప్రధానంగా జొన్న విత్తనాలు అందించిన కంపెనీతోనే బైబ్యాక్ ఒప్పందం చేసుకున్నారు. దిగుబడి సైతం ఎకరాకు సుమారు 30 క్వింటాళ్లకు రావడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మద్దతు ధర సైతం క్వింటా లుకు రూ.5వేలకు పైనే మద్దతు ధర చెల్లించి విత్తన కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ లెక్కన వరి పంటతో పోలిస్తే ఎంతో మేలని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### మక్కజొన్నకు రూ.2,200 మద్దతు ధర

ఈ యాసంగి పంటలో వరికి బదులు మక్కజొన్న పంటలు వేసిన రైతులు సైతం అధిక లాభాలను ఆర్జించారు. మండలంలో సుమారు 350 ఎకరాల మేర మక్కజొన్న పంటను వేయగా ప్రభుత్వం ప్రకటించిన రూ.1960ల మద్దతు ధర కన్నా ఎక్కువగానే వెచ్చించి ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేశారు. ఎకరానికి 35 నుంచి 40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది.

మక్కజొన్నకు మొదట రూ.2,100 నుంచి రూ.2,200 వరకు కూడా క్వింటాలుకు మద్దతు ధరను చెల్లించి వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో వరికి బదులు మక్కజొన్న పంట వేసినందుకు దిగుబడి బాగా వచ్చి మద్దతు ధర సైతం బాగా రావడంతో ఖర్చులు పోను నాలుగు రాళ్లు మిగిలాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

### ఆదర్శంగా నిలుస్తున్న ధర్పల్లి రైతులు

ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ఈ యాసంగిలో ధర్పల్లి మండలంలో 350 ఎకరాల్లో మక్కజొన్న, 200 ఎకరాల్లో జొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే పంట దిగుబడి సైతం బాగా వచ్చి పంటకు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే మార్కెట్‌లో మద్దతు ధర లభించడంతో రైతులకు అధిక లాభాలు వచ్చి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా రైతులు వరి పంటపైనే ఆధారపడకుండా ఆరుతడి, వాణిజ్య పంటలు వేసి అధిక లాభాలు గడించవచ్చని మక్కజొన్న, జొన్న వేసిన రైతులు నిరూపించారు.

### జొన్న పంటతో అధిక లాభాలు

యాసంగిలో నీటి ఇబ్బందులు ఉండకూడదన్న ఉద్దేశంతో వరికి ప్రత్యామ్నాయంగా జొన్న పంటను వేశాను. ఎకరం 12 గుంటల భూమిలో జిల్లా కేంద్రానికి చెందిన ప్రైవేట్ కంపెనీతో బైబ్యాక్ ఒప్పందం కింద విత్తనాలు కొనుగోలు చేసి పంట వేశాను. మొత్తంగా 38.40 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. క్వింటాలుకు రూ.5 వేల పైచిలుకు చెల్లించి కంపెనీ ప్రతినిధులు పంటను కొనుగోలు చేశారు. దీంతో ఈ సంవత్సరం జొన్న పంటను వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇదే విషయాన్ని ఇతర రైతులకు సైతం తెలియజేస్తున్నాను.

### ఈ సారి దిగుబడి బాగానే వచ్చింది

ఈ యాసంగిలో మక్కజొన్నపంటను వేసినందుకు దిగుబడి బాగానే వచ్చింది. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఖర్చులు పోను నాలుగు పైసల్ చూడగలుగుతున్నాం. క్వింటాలుకు రూ.2,060 చెల్లించి కొనుగోలు చేశారు. మా కన్నా ముందు ఇతరులకు రూ.2,200/–లకు క్వింటాలుకు చెల్లించారు. అయితే ఈ సంవత్సరం మక్కజొన్న వేసినందుకు చాలా సంతోషంగా ఉంది.

# పర్యాటక పండుగలు

పండుగలంటే దసరా, దీపావళిలే కాదు.. పండుగలంటే చాలా పండుగలున్నాయి. సాంప్రదాయ పండుగలు కొన్ని సాంస్కృతిక పండుగలు ఇంకొన్ని, పర్యావరణ పండుగలు కొన్నయితే, సాహిత్య పండుగలు ఇంకొన్ని.. ఇలాగే పర్యాటక పండుగలు కూడా జరుగుతాయి. మనకు తెలియని ఆ పండుగలేంటో చూద్దామా..భారతదేశవ్యాప్తంగా నిత్యం ఏదో ఒక సాంస్కృతిక సంగీత పండుగలు జరుగుతూనే ఉంటాయి. కొన్ని మతాలకు సంబంధించినవి అయితే ఇంకొన్ని కులాకు సంబంధించినవి. కొన్ని ప్రాంతాలకు సంబంధించినవి అయితే మరిన్ని వైవిధ్యాలకు సంబంధించినవి. అయితే ఈ ఉత్సవాలు ఉత్సాహాన్ని ఇచ్చేవిగా ఉంటాయి. అందుకోసం విదేశాల నుంచి కూడా వస్తుంటారు. సీజన్లను బట్టి రంగురంగుల అలంకరణలు చేసుకొని ఆకర్షిస్తుంటాయి. ప్రయాణాలను వివరించాలంటే, విశ్లేషించాలంటే అవి చేసి ఉండాలి. ప్రయాణాలు చేసేవాళ్లు తమ జీవితాన్ని సునాయసంగా బతికేస్తారని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మానవ జీవితంలో ప్రయాణమనేది అతి ఉత్తేరపరిచే అంశంగా కూడా పలువురు అభిప్రాయపడ్డారు.





**దుంగరి మేళ, మనాలి**

భూతల స్వర్గంగా పిలిచే మనాలిలో ఏడాది మొత్తం ఏదో ఒక ఉత్సవం జరుగుతూనే ఉంటుంది. అక్కడ నిత్యం పర్యాటకుల రద్దీతో పండుగ వాతావరణం కనిపిస్తూనే ఉంటుంది. మరీ ముఖ్యంగా మనాలీలో జరిగే దుంగరి మేళలో సంస్కృతి సంప్రదాయాలు వెల్లివిరుస్తాయి. మంచుకురుస్తుంటే కొండప్రాంతాల్లో ఉండే ప్రజలు అంతా ఏకమై జరిపే ఈ పండుగకు అతిథులు వేల సంఖ్యలో వస్తుంటారు. దుంగరి అడవిలో ఉండే హదింబా అమ్మవారి జాతరకు పర్యాటకులు కిక్కిరిసిపోతారు.



**కొట్టియూర్ ఉత్సవం, కేరళ**

అందమైన అటవీప్రాంతంలో ప్రయాణం చేస్తుంటే రోడ్ల పక్కల ఏనుగులు, జింకలు పరుగెడుతుంటాయి. దట్టమైన అడవిలో ఉండే ప్రశాంతమైన వాతావరణంలో ఒక్కసారిగా గుడిగంటలు మోగుతుంటే భక్తి పారవశ్యంలో మునిగిపోతారు అక్కడికి వెళ్లిన వాళ్లు. బెంగళూరు, మైసూర్ నుంచి వెళ్లే సందర్శకులు ఎక్కువ కనిపిస్తారు. వైశాఖ మహోత్సవంగా పిలువబడే ఈ పండుగ మే నుంచి జూన్ మధ్య కాలం వరకు జరుగుతుంది. సమ్మర్ హాలీడేస్‌లో వెళ్లేవాళ్లు కొట్టియూర్ ఉత్సవాలకు వెళ్తే మరిచిపోలేని మధురానుభూతిని పొందుతారు.

**సమ్మర్ ఫెస్టివల్, ఊటి**

మంచు కొండల మధ్య జరిగే ఊటి సమ్మర్ ఫెస్టివల్ ఎవర్‌గ్రీన్ ప్రకృతి పండుగ. విదేశీయులు, ఊటి చుట్టుపక్కల ఉండే అడవిబిడ్డలు ఈ పండుగలో ఎక్కువ పాల్గొంటారు. అడవుల్లో పండించిన పంటలను అక్కడ అమ్మకానికి ఉంచుతారు. ప్రకృతి ఇచ్చే అరుదైన జాతి పండ్లు, కాయలు, మొక్కలను ఇక్కడ ప్రదర్శనకు ఉంచుతారు. మే నెల మొత్తం జరిగే ఈ సమ్మర్ ఫెస్టివల్‌లో రోజూ ఏదో ఒక కార్యక్రమం జరుగుతూనే ఉంటుంది.



**పోలో ఫెస్టివల్,లడఖ్**

ఇదొక క్రీడా ఉత్సవం. జూలై 11న ప్రారంభం అయి 17న ముగుస్తుంది. ఆరవ లడఖ్ పోలో ఫెస్టివల్‌లో ఈసారి గుర్రపు పందాలతో పాటు జానపద నృత్య సంగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాటకాలు, ఆర్చరీ వంటి పోటీలను నిర్వహించనున్నారు. చుట్టూ మంచు పర్వతాలు మధ్యలో ఉన్న చుసోత్ గ్రామంలో ఈ క్రీడా పండుగ జరుగనున్నది. మైనస్ డిగ్రీల చలిలో గుర్రాలు పరుగెడుతుంటాయి.



**సాగ దావ, సిక్కిం**

టిబెటియన్ క్యాలెండర్ ప్రకారం నాలుగో నెలలో జరిగే ఈ ప్రకృతి ఉత్సవం ఘనంగా జరుగుతుంది. జూన్ 17న ప్రారంభం కానున్న సాగ దావ ఉత్సవాలను సర్వం సిద్ధం చేస్తున్నారు నిర్వాహకులు. సాఖ్యముని పుట్టిన సందర్భంగా ఈ పండుగను జరుపుతారు. ఈ నెలలో మాంసం తినకుండా జంతువులను చంపకుండా నిష్ఠతో పవిత్రంగా ఉంటారు. కొందరు పావురాలను గాల్లోకి ఎగురవేసి శాంతిని కోరుతారు. ఈ నెలలో ప్రశాంతంగా ఉండడానికి ప్రయత్నిస్తే పాపాలన్నీ పోతాయని వారి నమ్మకం. మొక్కులు ఉన్నవారు రంగు రంగుల బట్టలతో తయారు చేసిన జెండాలను కడతారు.




**సమ్మర్ ఫెస్టివల్, షిమ్లా**

వేసవిలో విరామం కోరుకునే వాళ్లు షిమ్లాకు వెళ్లి తీరాలి. ఎండాకాలంలో అక్కడ జరిగే పలు ఉత్సవాలు దేశం నలుమూలల నుంచి వచ్చే సందర్శకులు ఇక్కడ సేదతీరుతారు. 19వ శతాబ్దం నాటి చర్చిలను చూసి ఇక్కడి ప్రకృతిని ఆస్వాదిస్తారు. ముఖ్యంగా షిమ్లాలో సమ్మర్ ఫెస్టివల్‌లో ప్రదర్శించే ఆహారం ఇంకెక్కడా లభించదు. షిమ్లాలో ఉండే కట్టడాలు, ఎత్తైన కొండలు, జలపాతాలు, ఆలయాలను సందర్శించాలంటే ఒక్కరోజు చాలదు. కేవలం షిమ్లా కాకుండా చుట్టు పక్కల ఉండే దర్శనీయ ప్రాంతాలకు కూడా వెళ్లాల్సి ఉంటుంది.

# ప్రకృతిని వీక్షిస్తూ..అనుభూతిని ఆస్వాదిస్తూ

రైలు ప్రయాణమంటే తొందరగా, సురక్షితంగా గమ్యానికి చేర్చే మార్గం ఒక్కటే కాదు. దూర ప్రయాణాలను దగ్గరే చేసే మార్గం అంతకన్నా కాదు. ప్రయాణం చేస్తూ ప్రకృతిని వీక్షిస్తూ అనుభూతిని ఆస్వాదిస్తూ ఈ రైలు మార్గాల గురించి చదివేయండి. క్షణాలు నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా, గంటలు రోజులుగా, రోజులు నెలలుగా క్యాలెండర్లు మారుతున్నాయి. కన్నుమూసి తెరిచేలోపు గడిచిపోవాల్సినవి గడిచిపోయి జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి. మనం గడిపిన క్షణాలు గొప్పగా ఉండాలంటే ప్రయాణాలు చేయాలి. గొప్ప ప్రయాణాలు గొప్ప జ్ఞాపకాలను ఇస్తాయి. ప్రయాణాలను, ప్రకృతిని ఇష్టపడే వాళ్లు జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి రైలు ప్రయాణం చేయాలి. ప్రపంచంలో ఉన్న అత్యద్భుతమైన రైలు ప్రయాణాలివి..



**గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్**

జెర్మాట్, సెయింట్ మోరిట్జ్ ప్రాంతాలను కలుపుతూ స్విట్జర్లాండ్‌లో నిర్మించిన అత్యంత అందమైన రైలు వంతెన మార్గమిది. దీనికి గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్ వే అని పేరు పెట్టారు. ఈ దృశ్యాన్ని చూడడం కంటే వెళ్లి అక్కడ ప్రయాణిస్తే బాగుంటుంది. ఈ దారి గుండా ప్రయాణిస్తే 91 సొరంగాలుంటాయి. 291 వంతెనలుంటాయి. గ్లేసియర్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ఈ వంతెన సముద్ర మట్టానికి 6706 ఫీట్ల ఎత్తు ఉంటుంది. ఆరు పిల్లర్లు కలిగిన ఈ వంతెన చూడగానే ఆకర్షిస్తుంది.

**ది హాన్**

ప్రపంచంలో ఎక్కడా చూడని ప్రకృతి అందాలు ఈ ప్రయాణంలో చూడొచ్చు. ఆస్ట్రేలియాలోని ది హాన్ ట్రావెల్స్ నుంచి డార్విన్, ఆడిలైడ్ వరకు ప్రయాణించవచ్చు. ఇది సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరం ఉంటుంది. సారవంతమైన ఎర్రనేలల మీద కనుచూపు మేర ఉండే మైదానాలలో నుంచి ఈ ప్రయాణం సాగుతుంది.

**ఫస్ట్ ప్యాసేజ్**


పర్వాతారోహకులు ఎక్కువగా వెళ్లే మార్గమిది. ఫస్ట్ ప్యాసేజ్ ఆఫ్ వెస్ట్ అని ఈ మార్గాన్ని పిలుస్తారు. ఎత్తైన పర్వతాలు, చుట్టూ పొగమంచు, కనుచూపు మేర కనిపించే అందమైన ప్రకృతి అందాల నెలవిది. సౌత్ బ్రిటిష్ కొలంబియా వాంకోవర్ మధ్య ఉన్న ఈ రైలు మార్గం అత్యంత సుందరమైన రైలు మార్గాలలో ఒకటి. నగరాలు, గ్రామాలతో సంబంధం లేకుండా దట్టమైన అడవుల మధ్య నుంచి రైలు వెళుతుంది. మధ్యలో కనిపించే సరస్సులు, చీకట్లో తారసపడే నగరాలు ఊహకు అందని అనుభవాన్నిస్తాయి.

**ట్రాన్స్- సైబీరియన్**

ప్రపంచంలోనే అతి పొడవైన రైలు మార్గాల్లో ఇది ఒకటి. రష్యా రాజధాని మాస్కో పశ్చిమాన ఉనన టెర్మినస్ వద్ద ప్రారంభమై, ట్రాన్స్ - సైబీరియరన్ ఉరల్ పర్వతాలపై నుంచి సైబీరియన్ అడవులను దాటుతూ వెళ్లాల్సి ప్రయాణమిది. ఇది రష్యా మొత్తం విస్తరించి ఉంటుంది. ప్రారంభమైన చోటు నుంచి గమ్యానికి చేరడానికి ఎనిమిది రోజులు పడుతుంది. ప్రపంచంలో అతిపెద్ద మంచి నీటి సరస్సు అయిన బైకాల్ మీది నుంచి ఈ కూడా ప్రయాణం సాగుతుంది.



**ట్రాన్స్ ఆల్పైన్**



న్యూజీలాండ్‌లని సౌత్ ఐలాండ్స్, క్రైస్టర్చ్ నుంచి ట్రాన్స్ ఆల్పైన్‌ల వరకు వెళ్లే రైలు ప్రయాణం అరణ్యాల మీదుగా వెళ్తుంది. ఉష్ణమండలాలు, వర్షారణ్యాలనుకూడా చూడొచ్చు. స్కాట్లాండ్‌లోని అతిపెద్ద నగరమైన గ్లాస్గో పట్టణంలో ఉన్న రైలు మార్గం ప్రయాణీకులను ఆకట్టుకుంటుంది. మరిచిపోలేని మధురానుభూతుల్ని మిగుల్చుతుంది. హ్యారీపోర్టర్, పలు వెబ్‌సిరీస్‌లలో ఈ లొకేషన్లను ఎక్కువ చూపించారు. ఇక సౌతాఫ్రికాలోని నమీబియా సఫారీ రైలు ప్రయాణం గురించి వర్ణించలేము. రెండు వేల కిలోమీటర్లు దట్టమైన అడవుల్లో , చుట్టుపక్కల జట్టువులు, నీటి కొలనులతో దర్శనమిస్తుంది. నదులు, జలపాతాలను దాటుకుంటూ వెళ్లే ఈ ప్రయాణం బాగుంటుంది. ఇలాంటివి మొత్తం ప్రపంచవ్యాప్తంగా పదకొండు ఉన్నాయి. జీవితంలో ఒక్కసారైనా ఇలాంటి ప్రయాణాలు చేసి ఆ అనుభూతిని పొందాలి.



# సాగులోకి సరికొత్త పంట.. తక్కువ నీరు, ఎక్కువ లాభం

జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. ఎ మాఘి జొన్న, తెల్లజొన్న, ఎర్రజొన్న, పచ్చజొన్న.. ఒకప్పుడు మన పల్లెల్లో విరివిగా కాసిన ఈ జొన్న పంట కాలక్రమంలో కనుమరుగైపోయి.. 'ముళ్ల జొన్న'గా సరికొత్త రూపంలో మళ్లీ వచ్చింది. అనుకూలమైన నేలలు, తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ లాభాలు తెచ్చిపెట్టే ఈ పంటను ఇప్పటికే నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో సాగు చేస్తుండగా ఇప్పుడు మన దగ్గరా ప్రయోగాత్మ కంగా సాగవుతోంది. విత్తన కంపెనీ ప్రోత్సాహంతో ఎల్కతుర్తి మండల రైతులు ఏడెకరాల్లో పంట వేయగా ప్రస్తుతం ఏపుగా పెరిగి కోతకు వచ్చింది. ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చే పంటకు క్వింటాల్‌కు రూ.4వేల ధర చెల్లించనుండగా తొలిపంట విజయవంతమైతే వచ్చే యాసంగిలో వరి, మక్కజొన్న కన్నా జొన్న సాగే మేలని రైతాంగం భావిస్తోంది. జిల్లా వ్యవసాయ యవనికపై మరో కొత్త పంట ఆవిష్కృతమైంది. ప్రపంచానికే విత్తన భాండాగారంగా ప్రసిద్ధికెక్కిన మన ప్రాంతం మరో విత్తన పంట పండించేందుకు రైతాంగం కసరత్తు మొదలుపెట్టింది. ఇప్పటికే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో వందల ఎకరాల్లో రైతులు పండిస్తూ లాభాలు గడిస్తుండగా ఇప్పుడు హనుమకొండ జిల్లాలోనూ రైతులు ఈ పంట సాగు మొదలుపెట్టారు. రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు మనం పండించి మరిచిపోయిన జొన్న పంట ఇప్పుడు సరికొత్త రూపంలో మళ్లీ మన ముందుకొచ్చింది. ముళ్లజొన్న పేరుతో వచ్చిన ఈ పంటను ఎల్కతుర్తి మండలంలోని జీల్గుల, జగన్నాథపూర్ గ్రామాల్లో ఏడెకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. ప్రోలైన్ అనే సీడ్ కంపెనీ బైబ్యాక్ పద్ధతిలో ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టింది. మొదటి పంటగా సాగుచేస్తున్న పంట విజయవంతంగా దిగుబడి వచ్చినట్లయితే వచ్చే యాసంగి లో రైతులకు లాభదాయకంగా ఉన్న ఈ పంట వైపు అనేక మంది రైతులు మొగ్గుచూపే అవకాశం ఉంది.

**పూర్వకాలపు పంటే అయినా..**

సోర్ఘం అనే నామంతో పిలిచే ఈ జొన్న పంట 30 దేశాల్లో పండిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 500 మిలియన్ల మంది జొన్నలను మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకుంటారు. సింధూ నాగరికతతో సమాంతరంగా కృష్ణా, గోదావరి నదీ తీర ప్రాంతాల్లో పూర్వకాలంలోనే జొన్నలను పెద్ద ఎత్తున పండించినట్లు చరిత్ర చెబుతోంది. 20 ఏండ్ల క్రితం వరకు మనదేశంలో 15లక్షల మెట్రిక్ టన్నుల జొన్నలు పండిస్తే అది ఇప్పుడు కేవలం 7లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయినట్లు అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ(ఇక్రిశాట్) పేర్కొంది. అయితే జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ రకరకాల రంగుల్లో సాగవుతోంది. ముఖ్యంగా మాఘి జొన్న, పచ్చ జొన్న, ఎర్రజొన్న, తెల్లజొన్న ఇంకా అనేక రకాల్లో జొన్నను రైతులు పండిస్తారు. నగేరియా, అమెరికా, ఇథియోపియా, ఇండియా, అర్జెంటీనా, చైనా, బ్రెజిల్ లాంటి దేశాల్లో ఈ జొన్న పంట విస్తృతంగా పండుతుంది. అనేక దేశాల్లో వీటిని నేరుగా తినడంతో పాటు పలు తినుబండారాల్లోనూ వినియోగిస్తారు. ప్రపంచంలో పాడి ఉత్పత్తిలోనూ జొన్న కీలక పాత్ర పోషిస్తున్నది. ఇప్పుడు ముళ్ల జొన్నగా..జొన్న పంట అనేక రూపాంతరాలు చెందుతూ ఇప్పుడు ముళ్ల జొన్నగా వచ్చింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇప్పటికే బహుళ ప్రాచుర్యం పొందింది.

ప్రతి యాసంగిలోనూ విరివిగా సాగు చేస్తున్నారు. మన వాతావరణం, భూములు కూడా ఈ పంటకు అనుకూలంగా ఉండడంతో ప్రోలైన్ అనే విత్తన కంపనీ ఇక్కడికి ఈ పంటను తీసుకొచ్చింది. ఎల్కతుర్తి మండలంలో ఏడెకరాల్లో సాగు చేస్తున్నారు. ఏపుగా పెరిగి మంచి దిగుబడి అంచనా కనిపిస్తోంది. మరోవారం, పది రోజుల్లో కోతకు వస్తుంది. దీని కంకి చుట్టూరా అత్యంత పదునుతో సన్నని ముండ్లు ఉండడంతో పిట్టలు దీనిపై వాలవు. ఎకరానికి 15 నుంచి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. క్వింటాలుకు రూ.4వేల చొప్పున విత్తన కంపెనీ కొనుగోలు చేస్తుంది. సాధారణ



హార్వెస్టర్‌తోనే ఈ పంటను కోయవచ్చు. ఈ పంటకు చీడపీడలు కూడా తక్కువేనని.. కేవలం మూడు నీటి తడులతో పంట కాలం పూర్తవుతుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. దిగుబడిలో గనుక విజయవంతం అయినట్లయితే మక్కజొన్న, వరికి ప్రత్యామ్నాయంగా పండించవచ్చంటున్నారు.

**ఆశాజనకంగానే ఉంది**

నేను ప్రతీసారి యాసంగిలో మక్కజొన్న వేస్తా. ఈసారి సీడ్ కంపినోళ్లు వచ్చి కొత్త పంట ఒక్కసారి వేసి చూడు అని చెప్పారు. వాళ్లను నమ్మి నేను ఈ జొన్న పంటను వేశాను. ఇప్పటివరకైతే మంచిగనే ఉంది. పంట కోసిన తర్వాత దిగుబడి సుత బాగనే వస్తుందనుకుంటున్న. ఈసారి అక్కెరకు వస్తే వచ్చే సంవత్సరం కూడ వేస్తా, మక్కజొన్న కంటే నయంగానే కనవడుతాంది.

**రైతులకు మంచి లాభాలొస్తాయి**

జొన్న పంట పండిస్తే మంచి లాభాలు వస్తాయి. ప్రపంచ దేశాల్లో ఈ జొన్నలకు ఎక్కువగా డిమాండ్ ఉంది. ఎన్ని వందల ఎకరాలైనా విత్తనం ఇవ్వడానికి కంపెనీ సిద్ధంగా ఉంది. మళ్లీ మేమే కొనుగోలు చేస్తాం. ఈ పంట పశుగ్రాసంగా కూడా ఎక్కువగా ఉపయోగపడుతుంది. తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో ఎక్కువగా లాభం పొందవచ్చు. మక్కజొన్న, వరి కంటే ఎక్కువగా డబ్బులు వస్తాయి. గీసిడి కొండాల్‌రెడ్డి, సీడ్ ఆర్గనైజర్

# సాఫ్ట్‌వేర్ జాబ్స్ వదిలి.. వ్యవసాయం చేస్తున్న కవలలు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు

వారిద్దరూ కవలలు. పుట్టింది పల్లెటూరు.. చదివింది బీటెక్.. చేసేది సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు.. రూ. లక్షల్లో జీతం.. అయినా అక్కడ ఇమడలేకపోయారు.. కరోనా సమయంలో ఇంటికి చేరుకున్నారు.. తండ్రి చేస్తున్న వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు.. తమ సొంత పొలం వైపు వెళ్లిన వారు నేలతల్లి ప్రేమలో పడ్డారు.. చిన్ననాటి నుంచి మట్టితో ఉన్న అనుబంధాన్ని గుర్తుకుతెచ్చుకున్నారు.. అప్పుడే నిర్ణయించుకున్నారు.. ఉద్యోగాలు వదిలేశారు.. వ్యవసాయం వైపు అడుగులు వేశారు.. అయితే ఇటు ప్రకృతిని, అటు మనిషిని సర్వనాశనం చేస్తున్న రసాయనాలపై కోపం వచ్చింది.. ఆర్గానిక్ వ్యవసాయమే లక్ష్యంగా ముందుకు కదిలారు.. వ్యవసాయ ఉద్యమకారులు విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రామ్‌ల ద్వారా 'ప్రకృతి వ్యవసాయం'పై పట్టు సాధించారు. మొదటి సంవత్సరమే 15 ఎకరాల్లో చెలక సేద్యం పేరుతో ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేసి లాభాలు గడించారు.. ఓ వైపు ప్రకృతిని ఆస్వాదిస్తూ.. మరోవైపు డబ్బులు సంపాదిస్తున్న ఈ అన్నదమ్ముల విజయగాథ ఓ సారి లుక్కేద్దాం రండి. టేకులపల్లి మండలంలోని చింతోనిచెలక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు కంభంపాటి చంద్రశేఖర్‌రావు- విజయ దంపతుల కుమారులు కంభంపాటి నరేశ్, నవీన్. వీరిద్దరూ కవలలు. వ్యవసాయ ఆధారిత కుటుంబం కావడంతో చిన్నతనం నుంచి తండ్రి చేస్తున్న పనుల్లో సాయం చేస్తూ వచ్చారు. కాలక్రమేన పెద్ద చదువులు చదివి హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారు. ఈక్రమంలో కరోనా ప్రభావం వల్ల లాక్‌డౌన్ ఏర్పాటు చేయడంతో ఇంటికి చేరుకున్నారు. తండ్రితోపాటు పొలానికి వెళ్తూ వ్యవసాయంపై మక్కువ పెంచుకున్నారు. మనిషి శరీరంలో ఇమ్యూనిటీ తగ్గుటకు కారణం రసాయనాలతో కూడిన పదార్థాలని తెలుసుకున్న సోదరులు రసాయనరహిత పంటలను సాగుపై దృష్టి పెట్టారు. భవిష్యత్ తరాల రైతులకు ఆదర్శంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడువుగా ఉద్యోగం వదిలి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు.

**'సేవ్ సాయిల్' లక్ష్యంగా..**


విజయ్‌రామ్, జగ్గీవాసుదేవ్ సద్గురు సేవ్ సాయిల్ ప్రోగ్రాంలకు సోదరులిద్దరూ ఆకర్శితులయ్యారు. భవిష్యత్‌తరాలకు మంచి భూమిని అందించేందుకు రసాయనరహిత సేద్యం చేయాలని తెలుసుకున్నారు. ప్రకృతి వనరులతో ఆర్గానిక్ వ్యవసాయం చేసేందుకు నిశ్చయించుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే ప్రోగ్రాంలకు హాజరవుతూ ఆర్గానిక్ వ్యవసాయంపై పూర్తిగా పట్టు సాధించారు.

**తొలి సంవత్సరమే మంచి ఫలితాలు**

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా గత వానకాలంలో ఐదెకరాల్లో వరి, రెండున్నర ఎకరాల్లో కూరగాయలు, ఎకరంలో మిర్చి సాగు చేశారు. పంట ప్రారంభం నుంచే పశువుల వ్యర్థాలనే ప్రధాన ఎరువులుగా వినియోగించారు. పంచగవ్య, జీవామృతం, బ్రహ్మాస్త్రం వంటి ఆర్గానిక్ ఎరువులను పిచికారీ చేశారు. దీంతో రూపాయి ఖర్చు లేకుండా అధిక దిగుబడి సాధించి లాభాలు పొందారు. అదేవిధంగా ప్రస్తుతం యాసంగిలో పుచ్చకాయ, కాకర, గుమ్మడికాయ, దోస పంటలు సాగు చేస్తున్నారు.

**చెలక- సేద్యం పేరుతో..**

వారికి ఉన్న 30 ఎకరాల భూమిలో మొదటి సంవత్సరం 15 ఎకరాల్లో చెలక-సేద్యం అనే పేరుతో



ఆర్గానిక్ వ్యవసాయం చేశారు. గత వానకాలం మూడు ఎకరాల్లో కాకర, బెండ, బీరకాయ, సొరకాయ, కొత్తిమీర, క్యారెట్ వంటి కూరగాయలు పండించారు. వాటిని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లో 240మందికి సరఫరా చేసి ప్రతినెలా రూ.35 వేలు సంపాదిస్తున్నారు. ఐదెకరాల వరి సాగులో రెండున్నర ఎకరాల్లో బ్లాక్ రైస్, రెండున్నర ఎకరాల్లో కుంకుమపువ్వు రైస్ సాగు చేశారు. సహజ వనరులైన జీవామృతం, ఘన జీవామృతం, బ్రహ్మాస్త్రం, అగ్నిఅస్త్రం, పశువుల వ్యర్థాలతో తయారు చేసిన మందులను మాత్రమే పిచికారీ చేసి మంచి దిగుబడి సాధించారు. బ్లాక్ రైస్ ఎకరాకు 20 బస్తాల చొప్పున 50బస్తాలు పండాయి. వాటిని బియ్యం పట్టించి ఆసక్తి గల వారికి విక్రయించారు. బ్లాక్ రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.2500, కుంకుమపువ్వు రైస్ 25కిలోల బ్యాగ్‌ను రూ.1800 చొప్పున విక్రయించారు. వరి పంటతో లాభం రూ.2 లక్షలు వచ్చింది. అలాగే లావు మిరప ఎకరాకు 8క్వింటాలు వచ్చాయి. వాటిని కారంపొడి చేయించి కిలో రూ.600 చొప్పున కొంత, మిర్చి కిలో రూ.350 చొప్పున కొంత విక్రయించగా మొత్తం రూ.3 లక్షల లాభం వచ్చింది.

**ఉద్యోగంలో తృప్తి లేదు..**

మాది వ్యవసాయ ఆధారిత కుటుంబం. పొలంలోకి వెళ్లినప్పుడు ఎంతో హాయిగా అనిపించేది. కానీ చదువు నిమిత్తం దూరంగా ఉన్నాం.. మంచి ఉద్యోగం సాధించాం. అక్కడ సంతృప్తి లేకపోవడంతో వ్యవసాయం చేయాలని నిర్ణయించుకున్నాం. ఆర్గానిక్ వ్యవసాయం చేసి భూమిని కాపాడాలని అనుకున్నాం. మా చుట్టుపక్కల రైతులకు ఈ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్నాం.

**'ప్రకృతి వ్యవసాయం' చేయాలిద..**

రైతులు పండించిన పంటను ప్రతిఒక్కరూ ఏదో రూపంలో ప్రతిరోజు తింటున్నారు. కానీ ఆ ఆహారంలో హాని కలిగించే రసాయనాలు ఉంటున్నాయి. కృత్రిమ ఎరువులు, పురుగుమందులు వాడడంతో పెట్టుబడి పెరిగి రైతులు అప్పుల పాలవుతున్నారు. దాన్నిచూసి కొంతమంది రైతులనైనా ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకురావాలని నిర్ణయించుకున్నాం. ఉద్యోగం వదిలి ఆర్గానిక్ వ్యవసాయం వైపునకు వచ్చాము.

# రైతులకు గుడ్ న్యూస్.. ఈ మెషీన్‌తో అడవి పందులు, కోతుల పరార్



అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది.

అడవి పందులు, కోతుల బారి నుంచి పంట పొలాలకు రక్షణ కల్పించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ యూనివర్సిటీలో భాగమైన అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగం ప్రత్యేకంగా 'జీవ ఆర్తనాద' యంత్రాన్ని తయారుచేసింది. ఈ యంత్రం సహాయంతో 5 నుంచి 10 ఎకరాల విస్తీర్ణంలోని పంటలను అడవి పందులు, కోతుల బారి నుంచి రక్షించుకోవచ్చు. ఈ యంత్రం నుంచి వెలువడే శబ్దాలు, వివిధ రకాల జంతువుల అరుపులకు అడవి పందులు, కోతులు పారిపోతాయి. దీనిని వర్సిటీ అధికారులు ప్రయోగాత్మకంగా పరీక్షించగా 80-90 శాతం పంట నష్టాన్ని తగ్గించుకోవచ్చునని తేలింది.

**యంత్రం ఎలా పనిచేస్తుంది?**

జీవ ఆర్తనాద యంత్రంలో స్పీకర్, మదర్ బోర్డు, బ్యాటరీతో కూడిన ఒక బాక్స్ ఉంటుంది. మదర్‌బోర్డులో పలు రకాల జంతువుల అరుపులను రికార్డు చేసి పెడతారు. ముఖ్యంగా అడవి పందులను భయపెట్టే పులులు, అడవి కుక్కలు, చిరుత పులులు ధ్వనులను నిక్షిప్తం చేస్తారు. ఇది పూర్తిగా సోలార్ ప్యానెల్, బ్యాటరీతో పనిచేస్తుంది. రైతులు ఈ పరికరాన్ని ఒక స్టాండ్ సాయంతో పంటకు అడుగు దూరంలో కాస్త ఎత్తులో అమర్చుతారు. రాత్రి సమయంలో ఈ బాక్స్ ను ఆన్ చేయడం వల్ల అందులో నుంచి వచ్చే జంతువుల అరుపులకు అడవి పందులు భయపడి పంట పొలాల వైపు రాకుండా వెళ్లిపోతాయి. బ్యాటరీ ఒక్కసారి ఫుల్ అయితే రోజుకు 18-20 గంటలు పనిచేస్తుంది. బ్యాటరీ ఐదేండ్లపాటు పనిచేస్తుంది. ఈ పరికరాన్ని అమర్చిన ప్రదేశం నుంచి 5-10 ఎకరాల పరిధి వరకు ప్రభావం ఉంటుంది. ఈ ఆర్తనాద యంత్రాన్ని రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌తో అనుసంధానం చేసి ఆపరేట్ చేసుకోవచ్చు. ఈ యంత్రాలు వ్యవసాయ యూనివర్సిటీలోని అఖిల భారత సకశేరుక చీడల యాజమాన్య విభాగంలో లభిస్తాయి. దీని ధర రూ.26 వేలు. అవసరమైన రైతులు 9490806018 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

# బుగ్గ సేంద్రియ పాలు..!




చీనీ చెట్లకు వచ్చే వ్యాధుల నివారణకు పురుగు మందులతో అలసిపోయి పాలేకర్ సూచించిన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రారంభించడానికి ఒక దేశీ ఆవుతో మొదల్కె గేదెలతో సహా రోజుకు 200 లీటర్ల పాలను ఉత్పత్తి చేసి సేంద్రీయ పరంగా విక్రయిస్తున్న బుగ్గ సుబ్బారెడ్డి. ఇతని పూర్తి పేరు సంసాని సుబ్బారెడ్డి. ఊరు కడప మండలం వెంకట గారి పల్లి. కడపలో బీటెక్ పూర్తి చేసి వ్యవసాయము మీద ఆసక్తితో తన దగ్గర ఉన్న 20 ఎకరాలలో చీనీ తోటను ప్రారంభించాడు.సుబ్బారెడ్డిది వ్యవసాయ నేపథ్యం, ఉన్నత చదువులు చదివిన తరువాత ఎలాంటి ఉద్యోగ ప్రయత్నాలు చేయకుండా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో వ్యవసాయరంగంలోనే స్థిరపడ్డాడు. 20 ఎకరాలలో బత్తాయి సాగు ఉంది. 2005వ సంవత్సరములో బత్తాయి మొక్కలు నాటి 2010 వరకు రసాయనాలు కూడా ఉపయోగించి 2010 నుంచి రసాయనాలను పూర్తిగా మానివేసి సేంద్రియ పద్ధతులు మొదలుపెట్టాడు. సేంద్రియ సాగు చేయాలంటే పాడి పశువులు తప్పనిసరి అని గ్రహించి 2015వ సంవత్సరం నుండి పాడి పశువులను కొనుగోలు చేస్తూ వస్తున్నాడు. ప్రస్తుతానికి 50 గేదెలు, 10 నాటు ఆవులు ఉన్నాయి. వీటి మేత కొరకు 10 ఎకరాలలో సూపర్ నేపియర్, 4 ఎకరాలలో కో-4 గ్రాసాన్ని పెంచుతున్నాడు. పశువులకు మేత కోసం సూపర్ నేపియర్, కో-4 గ్రాసంతోపాటు వేరుశనగ చెక్క, వరిగడ్డి, అలసంద పొట్టు, శనగచెత్త, అలసంద మొక్కలు, తవుడు అందిస్తున్నాడు. పశువులకు ఆహారం కొరకు బయట నుంచి ఏమీ కొనుగోలు చేయడం లేదు. ప్రతిరోజు సగటున 200 లీటర్ల గేదె పాలు, లీటరు 70/-ల చొప్పున 20 లీటర్ల ఆవుపాలు పొందుతూ లీటరు 80/-ల చొప్పున అమ్మకం చేస్తున్నాడు. పాల దిగుబడి తగ్గకుండా చూసుకుంటూ అవసరమయితే పాడి పశువుల కొనుగోలు చేసుకుంటూ వస్తున్నాడు.

చీనీ తోటలో కాయలు వచ్చే సమయానికి మరియు వచ్చిన తరువాత 3 ఏళ్ల వరకు వ్యాధుల నివారణకు అతను చెట్లకు కొట్టని పురుగు మందు లేదు. వచ్చే దిగుబడి కన్నా పురుగుమందులకు అయ్యే ఖర్చు ఎక్కువగా ఉంది. ఆ సమయంలో పాలేకర్ సూచించిన గో ఆధారిత ప్రకృతి వ్యవసాయానికి మారడం జరిగినది. దీనికి ముఖ్యముగా దేశీ ఆవు పేడ అత్యవసరం. ఎందుకంటే ప్రకృతి కషయాలు తయారు చేయాలంటే దేశీ ఆవు పేడ తప్పనిసరి. ఈ గోఆదారిత వ్యవసాయములో దిగుబడి కోసం సమయం వెచ్చించిన సుబ్బారెడ్డి తరువాతి మూడు ఎండ్లలో రెట్టింపు దిగుబడి మరియు రుచికరమయిన కాయలతో విజయవంతముగా పురుగు మందులు లేని చీనీ కాయలు సాధించాడు. అదే మూడు సంవత్సరాలలో మరో వైపు సేంద్రియ పాలను కుడా ఉత్పత్తి చేసాడు. ఈ ప్రకృతి వ్యవసాయం కోసం మంచి ఒంగోలు దేశీ ఆవు కోసం మమ్మల్ని సంప్రదించడం జరిగినది. దేశీ ఆవు ను కొనుగోలు చేసిన తర్వాత ఆవు ద్వారా వచ్చే పాలను ఇంటి వద్దనే విక్రయించడం మొదలుపెట్టాడు. అతని దగ్గర అంతకు మునుపు ఉన్న గేదెలతో ఇంటి దగ్గరకు వచ్చి గేదె పాలు వేపించుకునే ప్రైవేటు డ్కెరీ వారు వెన్న శాతం ప్రకారం లీటరుకు 40 రూపాయలు మాత్రమె వచ్చేవి. వ్యవసాయములోనే గాక పాలలో కూడా ఎటువంటి కల్తీ లేకుండా సేంద్రియ పాలను ఉత్పత్తి చేయాలని నిర్ణయించుకున్నాడు. ఆ పశు వులకు సరి కొత్తగా పశువుల పాక ఏర్పాటు చేసి సేంద్రియ పద్ధతిలో ఎటువంటి మందులు మరియు రసాయనాలు వాడని గడ్డిని మేతగా ఇవ్వడం ప్రారంభించాడు. ఈ విధమయిన దేశీ పాల యొక్క ప్రాముఖ్యత తెలిసిన వాళ్ళు తన ఊరిలో కూడా సేంద్రియ పాలకు మంచి డిమాండు ఏర్పడి మొదటగా లీటరు 50 రూపాయలకు విక్రయించాడు. అంతేగాక తన వద్ద ఉన్న మూడు నాటు గేదెలకు వచ్చే పాలను కూడా లీటరు రూ.50లకు విక్రయించేవాడు. తద్వారా ఎక్కువ డిమాండ్ రావడంతో కడపలో బుగ్గ సేంద్రియ పాలు అని షాపు ప్రారంభించాడు. అదే క్రమములో ఎక్కువ దేశీ ఆవు పాలు ఇచ్చే గిర్ జాతి ఆవులను మరియు ఇంకా కొన్ని గ్రేడేడ్ ముర్రా జాతి గేదెలను కొనుగోలు చేసాడు. ప్రస్తుతం రోజుకు ఈ దేశీ ఆవులు మరియు గేదెల నుండి 200 లీటర్లకు పైగా సేంద్రియ ఆవు మరియు గేదె పాలను ఉత్పత్తి చేసి లీటరు గేదె పాలు 70 /- లకు, దేశీ ఆవు పాలు అయితే లీటరు 80/- లకు విక్రయిస్తూ సేంద్రియ ఆవు పాలకు మార్కెట్ చేయడం జరిగినది.

ఇతనిని ఆదర్శముగా మరి కొందరు అదే ల్కెన్లో చాల వరకు సేంద్రియ ఆవు పాలు మరియు పల్లె పాలు అని పేర్లతో అవుట్ లెట్లు ప్రారంభించారు. మాములుగా అయితే మన రైతు పేరు సంసాని సుబ్బారెడ్డి. ఈ సేంద్రియ పాలు ప్రారంభించిన తరువాత అతని ఇంటి పేరు బుగ్గ సుబ్బారెడ్డిగా మారిపోయింది. ఈ విధముగా యువరైతు తన ఆలోచన పరిధిని మార్చుకోవడం వలన మిగతా పాడి రైతులకు ఆదర్శంగా నిలిచాడు.

# నలుగురు రాకుమారులు



**కాశీమజిలీ కథలను 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షితులు 12 భాగాలుగా రచించారు. ఈ కథల్లో జానపదాలు, చారిత్రక కల్పనలు, పౌరాణిక అనుసరణలు కూడా ఉన్నాయి. ఇవన్నీ ఆబాలగోపాలాన్ని అలరించాయి. సినిమాలుగానూ వచ్చాయి.మీరు చదువుతున్న కథ.. కాశీమజిలీల్లోని 3వ భాగంలోనిది. సింధుబా నగరాన్ని వీరప్రతాపుడు పాలిస్తున్నాడు. ఆయనకు నలుగురు భార్యలు. పెళ్లిమీద పెళ్లి చేసుకున్నా సంతానం మాత్రం కలగలేదు. వీరప్రతాపుడు తన భార్యలను సమానంగా ప్రేమిస్తూ, సంతానం కలిగే శుభసమయం కోసం ఎదురు చూస్తున్నాడు. అలాంటి సమయంలో ఆ రాజ్యానికి మంత్రసిద్ధుడైన ఒక యోగి వచ్చాడు. రాజుచేత పాయసంతో హోమం చేయించాడు. మిగిలిన పాయసాన్ని రాణులతో కలిసి భుజించమని రాజుకు చెప్పాడు. దక్షిణ నాయకుడు కావడం వల్ల వీరప్రతాపుడు ఆ పాయసాన్ని నలుగురు భార్యలకూ సమానంగా పంచిపెట్టాడు.**

ఆ పాయస ప్రభావంతో నలుగురు భార్యలూ ఒకేసారి గర్భవతులయ్యారు. పదోమాసంలో ఒక్కరోజునే నలుగురు కుమారులను కన్నారు. వీరప్రతాపుడు నలుగురు కుమారులకూ 'విజయ భాను రామ చంద్రు'లని పేర్లు పెట్టాడు. నలుగురూ శుక్లపక్ష చంద్రుడిలా దినదినాభివృద్ధి చెందుతూ పెరిగారు. తగిన వయసులో విద్యా భ్యాసాలు కూడా పూర్తి చేసుకున్నారు. అంతలోనే వారికి యవ్వనప్రాయం వచ్చింది.

వీరప్రతాపుడు తన కుమారులకు తగిన కన్యలకోసం దేశదేశాలకు దూతలను పంపించి యువరాణుల చిత్ర పటాలు తెప్పించాడు. వాటిలో నుంచి ఉత్తమ లక్షణాలు కలిగిన నాలుగు చిత్రపటాలు తీసుకుని ముందుగా పెద్దరాణి వద్దకు వెళ్లాడు. ఆ నలుగురి చరిత్రలనూ రాణికి వివరించి చెప్పి.. "వీరిలో నుంచి నీ కుమారునికి తగిన అమ్మాయిని ఎంచుకో!" అని చెప్పాడు. అప్పుడామె పద్మగంధిని తన కోడలిగా ఎంపిక చేసుకుంది. ఆ చిత్రపటాన్ని పెద్దరాణికి ఇచ్చేసి, మిగిలిన వాటితో రెండోరాణి వద్దకు వెళ్లాడు మహారాజు.

"మూడే తెచ్చారు. నాలుగో పటం ఏది?" అని ప్రశ్నించింది రెండోరాణి.

"ఆ అమ్మాయిని పెద్దవాడికి నిశ్చయించాం" అని సమాధానమిచ్చాడు ప్రతాపుడు.

"..అంటే అన్నివిధాలుగా బాగున్న సంబంధాన్ని పెద్దావిడ కొడుక్కి కట్టబెట్టి, మిగిలినవి మా ముఖాన పడేస్తారన్నమాట. అవసరం లేదు. మీకు మాపై అనురాగం ఉంటే ఆ సంబంధాన్నే నా కొడుక్కి కుదర్చండి. లేదంటే ఈ మూడుపటాలూ పెద్దావిడకే ఇచ్చేయండి" అన్నదామె.

రెండోరాణి మంకుపట్టు వల్ల చేసేదేమీ లేక వీరప్రతాపుడు పెద్దరాణికి ఇచ్చిన పద్మగంధి చిత్రాన్ని ఏదోవిధంగా వెనక్కి తెప్పించాడు. కానీ, ఈలోగా జరిగిందంతా మిగిలిన ఇద్దరు రాణులకూ తెలిసిపోయింది. దాంతో వాళ్లు కూడా 'పద్మగంధి'నే తమ కోడలిగా చేయాలని పట్టుపట్టారు. వాళ్లమధ్య తగువు తీర్చలేక వీరప్రతాపుడు తల పట్టుకున్నాడు. చివరికి ఆ నాలుగు చిత్రపటాలనూ పక్కకు పారేశాడు. తన నలుగురు కుమారులనూ పిలిచి..

"నాయనలారా! మీకు వివాహం చేయాలని నేను ఉత్తమ వంశాలకు చెందిన రాజపుత్రికలను ఎంపిక చేశాను. కానీ, మీ తల్లుల మధ్య వివాదాన్ని పరిష్కరించ లేకపోయాను. ఆ సంగతి వదిలేద్దాం. మీ అందరికీ కావలసినంత ధనం ఇస్తాను. మీరు కొంతకాలం దేశాటనం చేయండి. కోరిన కన్యలను వివాహం చేసుకుని, ప్రయోజకులై తిరిగి రండి" అని చెప్పాడు. తండ్రి ఆజ్ఞతో రాకుమారులందరూ శుభముహూర్తంలో దేశాటనకు బయల్దేరారు. సరిగ్గా ఏడాది తరువాత అదేరోజున కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు.

నలుగురిలో మొదటివాడైన విజయుడు ఉత్తమాశ్వాన్ని అధిరోహించి తూర్పుదిక్కుగా పదిరోజులపాటు అలుపెరగకుండా ప్రయాణించాడు.

**పదకొండోనాడు చీకటి పడే** వేళకు ఒక పట్టణానికి చేరుకున్నాడు. ఊళ్లోకి వెళ్లే ముందుగా ఒక చావిడి కనిపించింది. ఆ రాత్రికి అక్కడే తలదాచుకోవచ్చని, గుర్రాన్ని కట్టేసి.. ఒకచోట నేల శుభ్రపరుచుకుని కూర్చున్నాడు. అంతలో దూరంగా కొంత వెలుగు కనిపించింది. అక్కడెవరో మనుషులు ఉండవచ్చని వెళ్లి చూడబోతే.. అదో శ్మశానం.

'అయ్యో! తెలియక వల్లకాటిలో ఇంతసేపూ కూర్చున్నాను. ప్రేతకర్మల కోసం ఈ చావిడిని కట్టి ఉంటారు. సరే.. ఇప్పుడు మళ్లీ ఎక్కడికో పోవడం ఎందుకు?! తెల్లవారిన తరువాతే చూసుకుందాం' అనుకుని ఆ రాత్రి నిద్రపోకుండా జాగారం చేస్తున్నాడు విజయుడు.

నడిరాత్రిలో ఒకమూల 'దభేల్'మని చప్పుడైంది. అటు వైపు పరుగెత్తి చూసేసరికి అక్కడ కోటగోడ కనిపించింది. దానిపక్కనే ఒక పెట్టె పడి ఉంది. శ్మశానంలో మండుతున్న ఒక కొరివిని తీసుకొచ్చి ఆ పెట్టె తెరిచాడు విజయుడు. అందులో ఒక యువతి మూర్ఛపడి ఉంది. నాడి బలహీనంగా కొట్టుకుంటున్నది. విజయుడు వెంటనే తనకు తెలిసిన వైద్యం అందించాడు. ప్రాణగండం తప్పింది. కానీ, పెట్టెలోనుంచి బయటికి తీసిన తరువాత నిలబడలేక మళ్లీ సోలిపోయింది. మెల్లిగా ఆమెను చావిడివరకు తీసుకుని పోయి తెల్లవారే వరకు ఆగాడు విజయుడు. అటుపైన గుర్రంపై పడుకోబెట్టి మెల్లగా నడిపించుకుంటూ ఊళ్లోకి వెళ్లాడు. ఒక బ్రాహ్మణుని ఇంటికి వెళ్లి..

"అయ్యా! మేము బాటసారులం. ఈమె నా భార్య. అనుకోకుండా జబ్బు పడింది. మీరు అనుమతిస్తే రెండురోజులు మీ ఇంట్లో ఉండి, వైద్యం చేయిస్తా" అని కోరాడు.

ఆ బ్రాహ్మణుడు అందుకు సమ్మతించి, ఒక గది చూపించాడు. ఆ యువతిని అందులో ఉంచి పగలంతా ఆమెకు అనేక ఉపచారాలు చేశాడు విజయుడు. ఆ సాయంత్రానికి ఆమెకు స్పృహ వచ్చింది.

"అయ్యా! మీరెవరు? ఈ ఇల్లెవరిది? నేనిక్కడికి ఎలా వచ్చాను?!" అని ప్రశ్నించిందామె.

**అప్పుడు విజయుడు..**

"తరుణీ! నేను సింధుబా రాజ్యాన్ని ఏలే వీరప్రతాపుని కుమారుణ్ని. పెళ్లాడేందుకు తగిన కన్యకోసం అన్వేషిస్తూ ఈ దేశానికి వచ్చాను. తెలియక శ్మశానంలో తలదాచుకున్నాను. నిన్న రాత్రి ఎవరో నిన్ను పెట్టెలో ఉంచి కోటగోడపై నుంచి పారవేశారు. నేనే నిన్ను ఇక్కడికి తీసుకొచ్చాను" అని తన గురించి వివరంగా చెప్పాడు. ఆమె మౌనాన్ని చూసి..

"ఇంతకూ నువ్వెవరు? ఎవరు నిన్నలా పెట్టెలో బంధించారు?!" అని ప్రశ్నించాడు.

"ఆర్యా! నాపేరు హేమ. నేను ఈ పట్టణపు రాజు బలవర్ధనుల వారి కుమార్తెను. నా చిన్నతనంలోనే మా అమ్మ చనిపోయింది. మా తండ్రిగారు ఇటీవలే వినీతి అనే ఆమెను రెండోపెళ్లి చేసుకున్నారు. కాపురానికి వచ్చినప్పటి నుంచి ఆమెకు నామీద పట్టరాని ఈర్ష్య ఉండేది. రెండు రోజుల కిందట మా తండ్రిగారు వేటకు వెళ్లారు. నిన్నరాత్రి మా సవతి తల్లి నన్ను తన మందిరానికి పిలిచింది. నేను వద్దంటున్నా ఏదో ఫలహారం చేతికిచ్చి తినమని బలవంత పెట్టింది. నాకు అనుమానం కలిగి తినకుండా మూట గట్టుకున్నాను. ఆమె నన్నంతటితో విడిచిపెట్టకుండా గంధము పూయించి, పువ్వులు ముడిచి.. ఏదో పరిమళ ద్రవ్యం తీసుకు వచ్చి వాసన చూపించింది. నాకు వెనువెంటనే స్పృహ తప్పింది" అని తన కథను వివరించిందామె.

"అయితే నీకు స్పృహ తప్పించి కడతేర్చాలని ప్రయత్నించిందన్నమాట. కొన ఊపిరితో నా కంటపడ్డావు కనుక కోలుకోగలిగావు" అని ఆ కథను పూర్తిచేశాడు విజయుడు.

ఆమె తన రెండుచేతులూ జోడించి.. "ప్రాణదాతా! నేను మళ్లీ ఇంటికి తిరిగివెళ్లను. నన్ను మీరు చేపట్టగలిగితే పాదదాసినై సేవిస్తాను" అన్నది.

ఆమె గుణం, రూపం విజయుని మనసును తొలి చూపులోనే ఆకర్షించాయి. తన మనసులోని మాటనే ఆమె అభ్యర్థన రూపంగా చెప్పినందువల్ల వెనువెంటనే పాణి గ్రహణం చేశాడు. గాంధర్వపద్ధతిలో అప్పటికప్పుడే వారిద్దరూ భార్యాభర్తలయ్యారు.

ఆ మరునాడు అంగడికి వెళ్లిన విజయుడు కొద్దిసేపటికే ఆదుర్దాగా వెనుతిరిగి వచ్చాడు.

"హేమా! నిన్ననే మీ తండ్రి వేటనుంచి తిరిగి వచ్చారట. నువ్వు ఎవరితోనో లేచిపోయావని మీ సవతితల్లి పుకారు పుట్టించిందట. నిన్ను నీ ప్రియునితోపాటు బంధించి తెస్తే గొప్ప బహుమానం ఇస్తానని మీ తండ్రి భటులను నియోగించారట. ఇప్పుడు మనం నిజం చెప్పినా నమ్మరు. వీలైనంత వేగంగా ఈ పట్టణం విడిచిపెట్టి వెళ్లిపోవాలి మనం" అన్నాడు.

ఆమెకు పురుషునిలా మారువేషం వేయించి, అప్పటికప్పుడు ప్రయాణం కట్టించాడు. కొన్ని దినాల పాటు ఎక్కడా ఆగకుండా అతివేగంగా ప్రయాణించి, వాళ్లిద్దరూ మరో పట్టణానికి చేరుకున్నారు. అక్కడో సత్రంలో బసచేసి ఉండగా హేమ ఇలా ప్రశ్నించింది.

"నాథా! ఇంకా మనం ఎన్నిరోజులు ఈ కష్టాలు పడాలి? మనకు సుఖాలు దక్కేదెన్నడు?".

విజయుడు చిరునవ్వుతో ఆమె చేతిని పట్టుకుని..

"హేమా! రేపటితో మన కష్టాలు తీరాయని భావించు. ఈ దేశపు రాజు సరసుడని విన్నాను. రేపే వెళ్లి ఆయన దర్శనం చేస్తాను. రేపు సాయంత్రానికల్లా నీ ఒళ్లంతా బంగారుమయం చేస్తాను. నిన్ను ఏడంతస్తుల మేడలో, పట్టుపరుపుల మీద కూర్చోబెడతాను" అని ఓదార్చాడు.

సరిగ్గా విజయుడు పై మాటలు చెబుతున్న సమయంలోనే, సత్రపు గది కిటికీకి ఆవలివైపు రహదారిపై ఒకాయన నిలబడి ఉన్నాడు. అతడు మరెవరో కాదు.. మారువేషంలో ఉన్న ఆ దేశపు రాజు భీమవర్మ. విజయుని మాటలు ఆయన చెవిలోనే పడ్డాయి.

"ఇతగాడెవరో అసాధ్యుడిలా ఉన్నాడు. నన్ను చూసిన మరుక్షణంలోనే బంగారం కురిపిస్తానంటున్నాడు. చూద్దాం.. ఈ మాటలన్నీ డాంబికాలో, యథార్థాలో" అనుకుంటూ కోటకు తిరిగి వెళ్లాడు. తెల్లవారుతూనే..

"సత్రంలో విడిదిచేసిన విదేశీ దంపతులలో మగవాడిని మర్యాదపూర్వకంగా సభకు ఆహ్వానించి తీసుకురండి" అని భటులను ఆజ్ఞాపించాడు.

రాజాజ్ఞ ప్రకారం తనవద్దకు వచ్చిన భటులను చూసి, విజయుడు ఆశ్చర్యపోయాడు. వెతకబోయిన తీగ కాలికి తగలడం ఇదే కాబోలనుకుని, రాజసభకు తగినట్లుగా హుందా అయిన వేషధారణతో వెళ్లాడు. అప్పటికే సింహాసనంపై కూర్చుని ఉన్న భీమవర్మకు వినయంగా నమస్కరించాడు. ఆయన ఏమీ మాట్లాడకుండా తనకు సమీపంలోని ఒక ఆసనాన్ని చూపించి కూర్చోమని సైగ చేశాడు.

ఆ తరువాత విజయుని వంక చూడకుండానే సభ నిర్వహించాడు. మధ్యాహ్న వేళకు సభ చాలించి భీమవర్మ సింహాసనం నుంచి పైకి లేచాడు. ఆయన వెంట రాజమందిరం వరకు కొందరు అనుసరించారు. అలా అనుసరించిన వారంతా ఐదు ద్వారాలు దాటి వెళ్లేసరికి ఆగిపోయారు. మంత్రి ఒక్కడే ఆరో ద్వారం వరకు వెళ్లాడు. విజయుడు మాత్రం ఏడోద్వారం వరకు వెళ్లాడు. అప్పుడు కూడా భీమవర్మ తనతో ఏమీ మాట్లాడకపోవడం వల్ల విజయుడు తానే కల్పించుకున్నాడు.

"మహారాజా! ఇక సెలవిప్పిస్తే వెళ్లి వస్తాను" అన్నాడు.

"అలాగే వెళ్లిరండి!" అన్నాడు భీమవర్మ.

వెనుకటి ద్వారాలనుంచి ఇదంతా చూస్తున్న వారంతా ఆశ్చర్యపోయారు. 'ఈయనెవరో రాజుగారికి బాగా సన్నిహితుడై ఉండాలి' అనుకున్నారు.

విజయుడు అక్కడినుంచి బయటికి వస్తూనే.. "ఎవరక్కడ?" అన్నాడు గంభీరంగా..పక్కనే ఉన్న మంత్రి ముందుకు వచ్చి.. "నేను!" అని మెల్లిగా సమాధానమిచ్చాడు.కుడిచేతి పిడికిలి మూసి నడుముపై ఉంచుకుని వీరత్వం ఉట్టిపడుతుండగా.. పైనుంచి కిందికి ఒకసారి చూసి..

"నువ్వేనా మంత్రివి?! మాకిప్పుడు పారలు, గునపాలు వగైరా సాధనాలతోపాటు కూలివాళ్లు కావాలి. భూమి కొలతలకు వాడే గొలుసులు కూడా కావాలి. మూడువందల మంది భటులు కూడా నావెంట రావాలి" అన్నాడు విజయుడు."చిత్తం ప్రభూ! ఒక్క అరఘడియలో ఏర్పాటు చేస్తాను" అని అక్కడినుంచి వెళ్లాడు మంత్రి.

ఆయన మాటిచ్చిన విధంగానే విజయుడు కోరినవన్నీ ఏర్పాటయ్యాయి. గుర్రాన్నెక్కి భటులు అనుసరిస్తుండగా అన్నివీధులూ తిరుగుతూ.. ఒక పెద్ద భవంతి ముందు ఆగాడు విజయుడు.

## బంగారం రాలుతదని

ఒక ఊళ్లె ఇద్దరు ముసలమ్మలు ఉండేటోళ్లు. ఆళ్ల ఇండ్లు గూడ పక్కపక్కన్నే ఉంటుండె. అండ్ల పెద్దామెది దానగుణం, దయగల్ల పానం. ఉన్నకాడికి అందరికి సాయం జేత్తుండె. ఇగ రెండో ఆమె బాగ కువారమున్న మనిషి. ఎదురుంగోల్లు ఎవ్వలు తెల్లగున్న ఓర్వక పోతుండె. ఎట్లనో ఇద్దరికీ బువ్వకైతె తిప్పలు లేకుండ ఎల్లుబాటు అయితుండె. ఒకపారి కాలం కలిసి రాలె. తిండి గింజలకు శాన తిప్పలయ్యింది. ఈ ఇద్దరికి శెరో మేకపిల్ల ఉండె. ఈల్లకే లేకపాయె! ఇంగ వాటికేం బెడుతరు? మేకపిల్ల గోస జూసిన పెద్ద ముసలమ్మ.. అడివికి వోయి దాని బతుకు అది బతుకుతదని అనుకుని, దాన్ని ఇంట్లకెల్లి ఎల్లగొట్టింది.అవ్వను ఇడ్శిపెట్ట బుద్ధిగాకున్నా.. మేకపిల్ల ఏడ్సుకుంట అడివిలకు వోయింది. అవ్వను యాజ్జేసుకుంట 'మే! మే!' అనుకుంట ఒర్రింది. అది 'మే! మే!' అని ఒర్రినకొద్దీ.. పెద్ద ముసలమ్మ ఇంట్ల బంగారం, వజ్రాలు, ముత్యాలు రాలవట్టినయి. ఆమె మస్తు ఖుషీ అయ్యింది. ఎన్ని ముత్యాలు, వజ్రాలు అచ్చినయో కొలుసుకద్దమని తవ్వ కోసం చిన్న ముసలమ్మ కాడికి వోయింది. 'తిండి గింజలన్ని అయిపాయె. మరి గీమె ఏం కొలుసుకుందమని తవ్వ అడుగుతంది? గదేందో తెల్సుకోవాలె!' అనుకొని, తవ్వ అడుక్కు శింతపండు అంటివెట్టి ఇచ్చింది చిన్న ముసలమ్మ.. ఎంతైనా ఇకమతులది గదా!

పెద్ద ముసలమ్మ ముత్యాలు, వజ్రాలు అన్ని కొలుసుకున్నది. అయితే తవ్వ అడుక్కు ఒక ముత్యం అంటుకొని ఉండె.. దాన్ని పెద్ద ముసలవ్వ సూడలే. అట్లనే వాపస్ ఇచ్చింది. అడుక్కు అంటుకున్న ముత్యాన్ని సూడంగనే.. చిన్న ముసలమ్మ ఆగమగమైంది. అట్లిట్ల బుదురకిచ్చి ఇకమతితోని మేక ఏడ్సుడు గురించి కూసం దీసింది. అన్ని సంగతులు అర్సుకొని చిన్న ముసలమ్మ ఆమె మేక ఏడ్వకున్నా.. ఇయ్యరమయ్యర జోపి, వయ్యరవయ్యర ఏడ్శెతట్టు జేశి అడివికి తోలింది. ఈ మేక వొయ్యి 'మే! మే!' అని ఒర్రంగనే.. బంగారం, ముత్యాలు, పగుడాలు రాలుతయని నోరు దెర్సుకొని సూడవట్టింది చిన్న ముసలమ్మ. కని.. మీదికెల్లి అన్ని మేక గొరికెలు రాలి వడ్డయి. ఇల్లంత కంపుకంపు అయ్యింది. ముసలమ్మ నెత్తి నోరు గొట్టుకుంది.



## జాయప సేనాపతి

జరిగిన కథ :

ద్వీపరాజ్య రాకుమారుడు జాయప.. అనుమకొండ చేరి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. ఒకనాడు మహాసేనాని మల్యాల చౌండ నగరికి వెళ్లాడు. మాటల మధ్యలో తన తల్లి కొంచెం నలతగా ఉన్నారనీ, తనను తలచుకుంటూ దుఃఖితులవుతున్నారనీ తెలుసుకున్నాడు. బాధతో నగరి నుంచి బయటికి వచ్చేశాడు. తల్లి రూపాన్ని తలచుకొంటూ.. మౌనంగా రోదిస్తూ, ఎక్కడెక్కడో తిరిగాడు. అదే సమయంలో మహా స్థపతిజక్కనాచార్యులను అనుమకొండకు ఆహ్వానించాడు కాకతీయ చక్రవర్తి.చక్రవర్తి ఆహ్వానంపై స్థపతి జక్కనాచార్యులు అనుమకొండకు వచ్చారు. రాజ్యంలోని స్థపతులు, సూత్రధారులు, వద్దంకులు.. మొదలైన సమస్త శిల్పపరివారం వెంటరాగా.. మహారాజు అధిరోహించే మహామత్తగజంపై ఆయన్ని కూర్చుండబెట్టి, ఊరేగింపుగా రాచనగరికి తోడ్కొని వెళ్తున్నాడు కాకతీయ ఆస్థాన స్థపతి కానోజు.బాజా భజంత్రీలు ముందు పోతుండగా స్థపతులు లాంటి పెద్దలు గజానికి అటూ ఇటూ నడుస్తున్నారు. మిగిలిన పరివారం వెనక సాగుతున్నది. పురవాసులు దారి తప్పుకొంటూ ఆ మహా స్థపతికి కైవారాలు చేస్తుండగా, దారి పక్కన ఓ బండపై దుఃఖిస్తూ కూర్చున్న జాయప.. కళ్లు తుడుచుకుని తలెత్తి కుతూహలంగా చూశాడు.

ఎదురుగా మహా మత్తగజం. అతనికి చిన్ననాటి నుంచి అత్యంత సాన్నిహిత్యం ఏనుగులతోనే. స్నేహితుడితో తన మనసులో బాధ చెప్పుకొన్నట్లు.. చిన్నగా కూజితం చేశాడు.

అప్పుడు జరిగిందొక అద్భుత సన్నివేశం..

బాజా భజంత్రీల వాళ్లు ముందుకు కదిలారు గానీ.. మత్తగజం హఠాత్తుగా ఆగిపోయింది. తల తిప్పి.. ఏడుస్తున్న జాయపను చూసింది. గట్టిగా ఘీంకరించింది. అప్పుడే అందరూ చూశారు. మహామత్తగజం మళ్లీ ఘీంకరించింది. అది చెప్పినమాట ఏదో అర్థమైనట్లు కళ్లు తుడుచుకుని ఆ మత్తగజం దగ్గరికి వెళ్లాడు జాయప. గురువు నాగంభట్టు చెప్పిన సుభాషితం గుర్తొచ్చింది.

పద్మాకరం దినకరో వికచం కరోతి
చంద్రో వికాసయతి కైరవచక్రవాలం
నాభ్యర్థితో జలధరోపి జలం దదాతి
సంతః స్వయం పరహితే విహితాభియోగాః

(సూర్యుడు ఎవ్వరూ ప్రార్థించకుండానే కొలనులో తామరను వికసింపజేస్తాడు. చంద్రుడు ఎవ్వరూ అడగకపోయినా కలువలను వికసింప చేస్తాడు. మేఘుడు యాచించకపోయినా నీటిని ఇస్తున్నాడు. సత్పురుషులెప్పుడూ పరులకు సాయపడటానికే ఇష్టపడతారు.)

తనను ఊరడించడానికి ఆగిన ఆ మహామత్తగజానికి నమస్కరించాడు జాయప. మహాగజం అతణ్ని తన తొండంతో పైకి ఎత్తుకుని, ముఖం వద్దకు తీసుకుంది. మావటివానితో సహా అందరూ విభ్రమంగా చూస్తున్నారు.

జాయప ఎలాంటి తొణుకు లేకుండా ఆకాశమంత ఎత్తున్న ఆ గజరాజాన్ని నిమురుతూ ఏదేదో చెప్పాడు.

కింద ఉన్న ఓరుగల్లు ఆస్థాన స్థపతి కానోజు కొంత విస్తుపోయినా, అవతల మహారాజు వారి దర్శన సమయం మించిపోతున్నదన్న ఆలోచనతో.."మావటీ! ఎవరు ఆ పిల్లవాడు? ఏం జరుగుతున్నది? సమయం మించిపోతున్నది! దిగమని చెప్పు వాడికి".. అంటూ తొందరపెట్టాడు."చిత్తం.. బాబూ! దిగు దిగు".. అన్నాడు ఆ మావటి ఆశ్చర్యం నుంచి బయటపడి.మళ్లీ ఆ మహాగజానికి ఏదో వివరించాడు జాయప. మత్తగజం అతణ్ని కిందికి దింపింది. "అయ్యా.. మహామత్తగజాన్ని అధిరోహించిన మహానుభావులు ఎవరో తెలుసుకోవచ్చా?" అడిగాడు జాయప.

"ఆయన హొయసల సామ్రాజ్య మహాస్థపతి శ్రీ జక్కనాచార్యవర్యులు. మేము కాకతీయరాజ్య ఆస్థాన స్థపతులం" చెప్పాడు కానోజు.

కళ్లు తుడుచుకుని గజం ముందు సాష్టాంగపడ్డాడు జాయప. చేతులు పైకెత్తి అంబారీలోని ఆయనకు కనిపించేలా కైవారం చేశాడు. మళ్లీ మహాగజానికి నమస్కరించి, మళ్లీ ఏదేదో చెప్పి పక్కకు తొలగాడు. గట్టిగా ఘీంకరించిన మహామత్తగజం.. అక్కణ్నుంచి భారంగా కదిలింది. ఇది చూసిన పురజనులు జాయపను అబ్బురంగా చూస్తుండగా.. మరోవైపు సాగిపోయాడు జాయప.రాత్రి రెండో జాము అవుతున్నది. అలా ఆగకుండా తిరుగుతూనే ఉన్నాడు జాయప. ఊరు నిద్ర కోసం ఆవులిస్తున్నది. వీధులు పలచబడుతున్నాయి. దారుల వెంట కాగడాలు కూడా నీరసంగా వెలుగుతున్నాయి. దగ్గరగా కుక్కల అరుపులు.. దూరంగా నక్కల ఊళలు.. ఓ వీధి మలుపువద్ద ఎవరినో చూసి ఆగిపోయాడు జాయప. ఎదురుగా సుబుద్ధి. ఆందోళనగా చూస్తున్నాడు. తిరిగి తిరిగి వెతికి వెతికి అలసినట్లున్నాడు.

"యువరాజా! ఏమిటిది? చెప్పకుండా ఎక్కడికెళ్లారు. ఏమిటీ డొంకల వెంట తిరగడం? ఏమైంది మీకు?".

సుబుద్ధిని చూడగానే దుఃఖం కట్టలు తెంచుకున్నట్లు గట్టిగా ఏడ్చాడు జాయప. ఎన్నాళ్లుగానో హృదయంలో గడ్డకట్టుకున్న దుఃఖం జలపాతంలా ఉరికింది. ధూళి ధూసరితమై, స్వేదంతో తడిసిన దుస్తులతో.. దైన్యం మూర్తీ భవించిన కౌమారంలా ఉన్నాడు జాయప. కదిలిపోయాడు సుబుద్ధి.

"అయ్యో.. జాయపా! నా తండ్రి.. ఏమైంది మీకు?" ఆందోళనగా అడిగాడు.

"అమ్మ! అమ్మ కావాలి.. మామయ గారూ!"..

వెక్కి వెక్కి ఏడుస్తూ జాయప చెప్పిన మాట వినగానే.. ఆయన ఆందోళన అంతా తగ్గిపోయింది. తల్లిపై ఇంత కాలంగా గుండెల్లో గూడుకట్టుకున్న బెంగ ఇప్పుడు బయటపడింది. అందుకే ఇలా పిచ్చెక్కినట్లు తిరిగాడు. కళ్లు తుడిచి కదిపి తన గుర్రంపై కూర్చోబెట్టి చెప్పాడు..

"రేపు ఓ వర్తకబిడారు దక్షిణాదికి బయల్దేరుతున్నది. మీరు ఆ బిడారుతో ద్వీపరాజ్యం వెళ్లే ఏర్పాటు చేస్తాను. కాస్త ఉపశమించండి. తమ్ముడు భైరయతో మాట్లాడదాం.. సరేనా!? సరేనా!?" అంటూ ఊరడించాడు.

'సరే!' అన్నట్లు జాయప తల ఊపాక.. ఇద్దరూ అధిరోహించిన అశ్వం వారి ఇంటి వైపుగా కదిలింది. ఆవలగా చీకట్లో.. ఇద్దరు వ్యక్తులు ఎక్కి ఉన్న మరో రెండు అశ్వాలు చౌండ నగరి వైపు పరుగు తీశాయి.



# స్త్రీవాదం సంఘటిత పరచిన కవిత్వం

జీవితమనేది ఒక అద్భుతమైన గాథ. ఈ గాథలోని పాత్ర కలలు కనాలి. కలలు కూడా కననివ్వని, కన్న కలలను దోచుకొని అణగదొక్కే ఒకానొక సమాజం ఉన్నంతవరకూ మహిళాలోకం అభివృద్ధి దిశలో పయనించలేదు. ఈ కుట్రలను ఛేదించాలంటే, బీ వైజ్, బీ బ్రేవ్, బీ ట్రిక్కీ అనేలా ఉండాలి. ఈ సత్యాన్ని గ్రహించి కొత్త అడుగులు వేస్తేనే స్త్రీ సమాజం మనగలుగుతుంది. ఇదే ప్రయత్నం చేస్తున్నది ప్రస్తుత స్త్రీ సమాజం అని చెప్పేదే 'సంఘటిత' శక్తి! నేను ఎగురగలనా అనే సందేహం నీకు వచ్చిన మరుక్షణం ఆ పని ఎన్నటికీ చేయలేని స్థితిలో నీవు పడతావు అనే మాటను తరచి చూసుకోవాలి. నువ్వు నడవగలిగినంత, నువ్వు మాట్లాడగలిగినంత, నువ్వు ఎగురగలిగినంతశ్రౌ%. ఎగురలేకపోతే చింతించనక్కర లేదు. ఎంత ఎత్తుకు ఎగురగలిగితే అంత. నిజాయితీని తలకెత్తుకున్నవాళ్లు సోపానాలను ఎదురేగుతూ ఎక్కేస్తారు. ఈ సోపానాలు ఏవో తెలిపే కవిత్వమే, కథలే స్త్రీవాద సాహిత్యం.కౌటుంబిక జీవన వ్యవస్థకు ప్రాధాన్యమిచ్చే దేశం మనది. స్త్రీ, పురుషులిద్దరూ సమానస్కంధులు. కానీ ఇండ్లల్లోనే ఆడవాళ్లను సమానంగా చూడరు. ఆఫీసులు,కాలేజీలు, రాజకీయాల్లో ఎక్కడై నా అంతే.అందుకే కలాలెత్తాల్సి వచ్చింది. పురుషాధిక్యాన్ని విమర్శిస్తుంది స్త్రీవాదం. పురుష సమాజాన్ని కాదు. ఇది జెండర్‌డిస్క్రిమినేషన్‌కు నిరసన అంతే.



'రెండు కండ్లనుంచి చూపులు సూదుల్లా వచ్చి/ మాంసపు ముద్దలపై విచ్చలవిడిగా తిరుగు తుంటా యి/ కనిపించినప్పుడల్లా కంపరం పుట్టేలా/ ఒంటి మీద చూపులు చెదల్లా పాకుతుంటాయి' (చూపులు), జయప్రభ ఎప్పుడో రాసిన ఈ కవితను ఇక్కడ తప్పనిసరి గుర్తు చేసుకోవాలి. స్త్రీవాదం ఎందుకు అవసరం అంటే ఇదిగో ఇందుకు! ఈ పంక్తుల్లోని భావాన్ని విడమరిచి చెప్పకున్నా తెలిసిపోతుంది. అందుకే, 'ఈ దేశంలోని ఆడవాళ్లకు ఒళ్లంతా ముళ్లుండే రోజు ఎప్పుడొస్తుందా' అని చూడాల్సి వస్తుందని కరాకండిగా చెప్పారీ కవయిత్రి. 'అమ్మా/ కాలేజీలో ఎవడో వెంటపడుతూ/ బంగారం అంటూ పిలుస్తున్నాడే/అని చెప్పాలనుంది కానీ భయం/చెబితేనువ్వెందుకు దిక్కులు చూస్తున్నావని/అమ్మ తిడుతుంది.' (బంగారం) కవిత ఇలా సాగుతుంది. అవకాశం కోసం కాచుక్కూచునే ప్రబుద్ధులున్న లోకం ఇది! విషపాత్కులుంటారు.

పసిగట్టాలి,తరిమికొట్టాలి. ఇవే ఆడపిల్లలకు చెప్పాల్సిన పాఠాలు.

'నీ ఇంటికి వెలుపల దీపమయ్యే/ ఆమె మనసే మిటో గుర్తించని అహంతో/ ఓ భ్రమలో ఉన్నావు / నీ మనోదర్పణం లోంచి చూడు/ మనకు మనమే ఆయుధాలం'(చీకటి దీపస్తంభం) అమ్మనైనా, భార్య నైనా మనసుతో చూడాలి కదా. ఇదీ కవయిత్రి భావన! ఇక మరో కవిత 'ఆకాశంలో సగమంటే నమ్మి / అధికారపీఠాల వాటాల వెతుకులాటలో/ అనివార్యంగా తప్పిపోతూనే ఉన్నాను' (తప్పిపోయాను) కవిత సమకాలీన పరిస్థితులకు అద్దం పడ్తున్నది.

ఏ దేశచరిత్ర చూసినా ఆడవాళ్లే ఆడవాళ్ళ హక్కుల కోసం పోరాడాల్సి వస్తుంది. మన దేశంలో సంప్రదాయాల, ఆచారాల పేరు చెప్పి ఆడవాళ్లను అణగదొక్కుతున్న వైనాన్ని గట్టిగానే ప్రశ్నిస్తున్నారు.ఏ కులం తీసుకోండి, ఏ మతం తీసుకోండి. ఆడవాళ్ళ పరిస్థితి అంతా ఒకే తీరు. ఇక సామాజిక కోణంతో చూస్తే అంతులేని విషాదమే స్త్రీల జీవితంలో ! 'రోజ్‌దార్‌లందరి మత్తును విడగొడ్తాయి / ఆమె చేతులు / ఫజర్ నమాజ్ తరువాత / సేద తీరుతారు / ఆమె తప్ప / బేర్‌దార్‌ల కోసం మళ్లీ కదం తొక్కుతాయి ఆమె చేతులు' (నిరామయ సైరన్ ఆమె) ఎంతటి ఆవేదన ఉన్నదీ కవితలో! ఆడవాళ్ల నెలసరి బహిష్టు ఎంతో అవస్థను తెచ్చి పెడ్తుంది. అయినా ఏ పనులూ ఆగవు. అందుకే ఓ కవిత ఇలా ప్రశ్నల నుంచి సలహా కూడా అవుతుంది. 'అప్పుడప్పుడు అరిస్తే అర్థం చేసుకో/ ఎప్పుడైనా గోల చేస్తే / కాస్త గోప్యంగా ఉంచు/ ఒక్కసారి ఆమె నిశ్శబ్దపు ఘోషను విను' (శ్వేత రుధిరం) కవిత్వం కనువిప్పును కలిగించాలి.

ఈ సంఘటిత సంకలనం ప్రతి వాక్యం ప్రతిభావం కోట్ల కోట్ల సత్యాల్ని మోసుకొచ్చింది. ఇందులోని కవితా శీర్షికలే కవితామయంగా ఉన్నాయి. మచ్చుకు 'సాధారణ గృహిణి కాదా సర్వోన్నత శక్తి', 'నడుస్తున్న చరిత్ర', 'అలసిన మనసు', 'గాయాలగని', 'మోకరిల్లిన సింహం', 'చైతన్యానికి రెక్కలు మొలవాలి', 'మాక్క ముక్కుపుల్ల గిన్నే పోయింది', 'ఆగామి కాలం ఆమెదే', 'దగాపడ్డ పూవు', 'ఆమె గొంతుకనై', 'నేనెట్లా అపవిత్రనౌతా', 'కొలిమి బంధం','సమాప్త గీతం', 'చిక్కటి రేఖ', 'వెంటిలేటర్ జీవితాలు', 'ఆమె అచ్చంగా ఆమెకే తెల్సు', 'ఆకాశంలో సగం నేను', 'సుమబాలలు స్వయం సిద్ధలుగా' వంటి కవితల పేర్లే ఆలోచనాత్మకంగా ఉన్నాయి.

ఇక కవిత్వం ఎంత బాగుంటుందో ఆలోచించవచ్చు. ఎన్నిరకాలుగా స్త్రీలు వేదనలకు గురవుతున్నారో ఈ పేర్లే చెప్తాయి. 'ఆమె గగనంలో విహంగమా', 'ఆమె ఇప్పుడో ఫ్యాషన్ ఐకాన్', 'వదిలేయాల్సి వచ్చిన ఇల్లు','మనకు మనమే ఆయుధాలం', 'అమ్మనై అడుగుతున్నా','మార్నింగ్ సాగా', 'ఇప్పుడున్న కర్తవ్యం', 'లాక్ డౌన్ అమ్మ', 'మగువ అంతర్యుద్ధం', 'జగన్నాథ రథచక్రాలు' ఇలా ఒక్కో శతఘ్ని తప్పుడు ఆలోచన ల్ని చీల్చి చెండాడేలా ఉన్నాయి.


స్త్రీవాదమంటే పురుషద్వేషం కాదు, మగువ మనసు వేదనలు, జీవిత విషాదాలు అంతే! పురుషులు ఉన్నతులు, స్త్రీలు అల్పులు అని చూసేవాళ్ల కోసమే ఈ కవిత్వం. 'వందల మగాళ్ళ మధ్య తిరిగొచ్చిందానివి / అన్నమాటకు చెత్తలో చేరిన పాత టికెట్‌లా / నాకు నేనే కృశించి పోతా' (లేడీ కండక్టర్) అనే కవిత కదిలిస్తుంది. పురుషులు ఎక్కడినుంచి వచ్చారు? స్త్రీలు కంటేనే కదా!

'అమ్మకడుపులో/ ఉమ్మనీటిలో / రక్షణ లేని హత్యల్లో/ బతికి మిగలడమే అగ్నిపరీక్ష' (ప్రసవమెప్పుడో) అంటూ ఓ కవయిత్రి భ్రూణహత్యలపై రాసినా, 'గర్భసంచిలో భూగోళాన్ని మోస్తూ/ జన్మనిచ్చిన ప్రతి జీవికీ / క్షీరధారలు పంచుతూ/ చలనం లేని ధరిత్రిలా/ ఆమె/ అక్కడే ఉంటుంది' (చిత్రం) అంటూ ఈ సమస్త మానవాళి పుట్టుకకు కారణభూతురాలైన స్త్రీని సకల ప్రాణికోటికి నెలవైన భూమితో పోలుస్తూ రాస్తారో కవయిత్రి.

భర్తను కోల్పోయిన ఒంటరి స్త్రీలను ఎన్ని అవమానాలకు గురి చేస్తుందో ఈ సమాజం! 'అంతఃపుర కారాగారాలు/ బాధ్యతల పేరిట బందీలం / సంప్రదాయాల కొలిమిలో ఇంధనాలం' (సిద్ధార్థ). ఒంటరి మహిళలంటే చులకన! వితంతువులంటే విసుగు. అందం గా ఉన్నా కష్టమే, అందంగా లేకు న్నా కష్టమే! 'దగాపడ్డావు', 'నేనెట్లా అపవిత్రురాలినయ్యాను', 'జర జాడ చెప్పుండ్రి','అవును మౌనాన్నే మాట్లాడుతున్నా' వంటి కవితలు స్త్రీల దుస్థితిని వివరిస్తాయి. 'జీవితం అత్యంత ప్రియమైంది/ దాన్ని నక్షత్రాలతో అలంకరించుకోవాలని చెప్పాం/ ఇప్పుడు ఆ అమ్మాయి దగ్గర / గాయపడ్డ జ్ఞాపకాలేమీ లేవు' (టచ్ మి నాట్) అంటూ అఘాయిత్యం చేయబడ్డ స్త్రీలకు ధైర్యం చెప్పడం చూడవచ్చు. 'పసి కిరణాలను కాల్చే / సుడిగుండాల్ని/ తెగనరికే/ రుతుగీతాలను నేర్పిస్తాను/ పిశాచ హేలల్ని ఉసిగొల్పే / వాడి ద్వంద్వ వైఖరుల్ని పసిగట్టే నిఘా నేత్రాన్నవుతాను' (దగ్ధహృది) అంటూ ఎప్పటికప్పుడు దూరదృష్టితో 'జాగ్రత్త' అనే నేత్రంతో ఉండాలని చెప్తుందీ కవయిత్రి. 'ఇక ప్రతి ఆడపిల్లనీ / లేడిపిల్లలా కాక / వేటకత్తిలా పెంచే రోజొస్తుంది/ జాగ్రత్త / మేం కనకపోతే మీరెక్కడ?' (యుద్ధం మాకు కొత్తకాదు) అంటూ మరో కవయిత్రి ఎలుగెత్తుతుంది.

ఈ సంఘటిత సంకలనానికి 'ఉరుముతున్న ఆకాశాలు' అంటూ ముందుమాటగా కొల్లాపురం విమల శక్తివంతమైన వాక్యాలు రాశారు. 'సంఘటిత యుద్ధ సంసిద్ధత' అంటూ కాత్యాయనీ విద్మహే వివరణాత్మక వ్యాసం రాశారు. 'స్త్రీవాదం.. వాదాలేవైనా.. న్యాయం కోసం చేస్తే పోరాటాలే' అనే శీర్షికతో ఝాన్సీ కేవీ కుమారి రాసిన పీఠిక స్త్రీవాద సాహిత్య ఆవశ్యకతను తెలుపుతుంది. 'విస్మరణను ఛేదించే ప్రయత్నం' అంటూ.. స్త్రీవాద కవిత్వాన్ని గుచ్చిన మాల ఇదని ఈ సంకలన కర్త జ్వలిత చెప్పారు. అక్షర సత్యం. అనాదిగా సకల వివక్షలకు గురవుతున్న స్త్రీ జాతికి, వారి తరపున బాధ్యతతో ఐక్యంగా కలాలు పట్టిన 115 మంది కవయిత్రులకు ఈ సంఘటిత అంకితం అని సంపాదకురాలు వినమ్రంగా ప్రకటించడమూ న్యాయసమ్మతంగా ఉన్నది. తాను నడిచిన నేలపై అడుగుల ఆనవాళ్లను చెరిపేసే శక్తులుంటాయి. అది పసిగట్టాలి. హృదయపేటిక పీఠంపైన కూర్చున్న బాధల తుట్టెను కదిలించడమే స్త్రీవాద కవిత్వం పని. ఈ పని చేసిన కవిత్వాన్నంతా ప్రోది చేసి 300 పేజీల 'సంఘటిత' కవితా సంకలనాన్ని అందించిన జ్వలితకు అభినందనలు.!

## ఒక స్వప్నం తర్వాత ఊరు మళ్ళా ముచ్చటయ్యింది సాయంత్రం పశు ధూళితో సాంబ్రాణి వేసిన దేవాలయమయ్యింది



ఒక స్వప్నం తర్వాత
ఊరు మళ్ళా ముచ్చటయ్యింది
సాయంత్రం పశు ధూళితో
సాంబ్రాణి వేసిన దేవాలయమయ్యింది
పొక్కిలైన వాకిల్లు అత్తరు బుడ్డీలై
జానపద సంగీతంలో గజ్జెల మోతయ్యింది
అధికారాన్ని కాక నీళ్లను నమ్ముకున్న వారి పాలనలో ఎండిన నేలల్లో తడిజాడల పలకరింత
నిండిన చెరువులతో ఊరంతా పులకరింత..
దోబూచులాడిన దొంగాటకు ఇక తెర పడినట్టే
ఈ రోజు నా నేల మీద పొర్లాడిన గోదారి
ఇక తెలంగాణ దారుల వెంట పచ్చని గాలై కమ్ముకుంటుంది
ఎండిన నేలను, ఎగిరే దుమ్మును
తన తడి స్పర్శతో తైల్లె హత్తుకుంటుంది
పంటల మీద పక్షుల జోరు
పిల్ల బాటన కైకిలి సందడి
బండి గిర్రలు, నాగలి కర్రులు
ఎద్దుల గిట్టలు, పెద్ద గుమ్మలు
ఇప్పుడు మళ్లీ మొలకెత్తే పాత గుర్తులు
తెలంగాణ కొప్పులో కాళేశ్వరం
నీటికి నడక నేర్పిన మహోజ్వల ఘట్టం
ఎండిన స్తన్యం
ఎండమావులు ఇక చరిత్రే
ఇక నేల నేలంత నీటి ఊట
నేటి కొత్త నీటితో రేపటి
బోనం తలంటుకుంటది
తంగేడు పూవు తనువారా ఆటాడుకుంటది
వాడవాడంత డప్పుల దరువు
కాళ్ల గజ్జెలకు కొత్త నెలవు
నీరు ఎత్తు నెరుగు
తెలంగాణ పంటై వెలుగు

## ఎప్పుడొస్తుందో...??



మట్టి గోడల చాటున ఒట్టి మనుషులు
వానకి తడిచి ఎండకు ఎండి
గాలికి తుళ్ళి చలికి వణికి
అర్ధ ఆకలితో, అర్ధ నిద్రలతో
రోజులు గడుస్తున్నా
చలనం లేని జీవితాలు
నిత్యం సాగుతున్న ప్రయాణాలు
నిత్యం ఆగుతున్న ప్రాణాలు
ఆ..ఆగిన ప్రాణాలకు
ప్రాణం ఎప్పుడొస్తుందో..?
ఊరు పేరు లేని
పల్లె గుడిసెల చాటున
ఎక్కడో దూరంగా
మూలుగుతున్న శబ్దాలు
అన్నార్తుల ఆర్తనాదాలు
బోరుమని విలపిస్తున్న రోదనలు
ఒక్క పూటకోసం
ఒక్క బతుకు కోసం
బతక లేక బతుకుతున్న బతుకులు
కాలగర్భంలో కలిసిపోతు
ఎన్ని జీవితాలు కరిగిపోతున్నాయి
ఆ కరిగిన జీవితాల్లో
వెలుగు ఎప్పుడొస్తుందో..?
మొండి మనసుతో దష్ట చిత్తంతో
క్రూర మృగాలులా మారి
లేలేత చిరు మొగ్గలును
మూర?పు బుద్ధితో
చిత్ర విచిత్రమైన ఆకృత్యాలతో
మారణహోమం సృష్టిస్తుంటే
మనిషిలో మానవత్వం మరణిస్తుంది
మానవత్వం ప్రజ్వలించే క్షణం
ఎప్పుడొస్తుందో..?
కార్మికుల కష్టాన్ని శ్రామికుల శ్రమని
నిరుద్యోగుల జీవితము
తాకట్టు పెట్టుకొని
పెట్టుబడి దారులు
బతుకు సాగిస్తున్నారు
ఆ దోపిడీదారుల జీవితాలు
భస్మాసురుని చేతుల్లో
భస్మం అయ్యేరోజు
ఎప్పుడొస్తుందో..?
ఐదేళ్లకొక్కసారి
వేషాలు వేసుకొని, ఊరూరా తిరిగి
పూట పూట కొత్త కొత్త మాటలతో
కొత్త ఆశలు పుట్టిస్తూ
పురిటిలోనే ఆశలు చంపేస్తు
రాజ్యమేలుతున్న నాయకుల
రాక్షస పాలన నిప్పుల్లో కలిసిపోయి
మనిషిని బతికించే రాజ్యం
ఎప్పుడొస్తుందో..?

## ముమ్మాటికీ ఎత్తుగడే!



మాకు భావోద్వేగం ఎక్కువ
ద్రవ్యం మా ఇంట లేనందున
బంధాల భావాలు
మా నరనరాన
హక్కుల కోసం
మా బతుకుల కోసం
కాగడాలై మండేది మేం
ఏ ఉద్యమమైనా
ఏ పోరాటమైనా
ఏ రాస్తారోకోనైనా
ముందువరుసలో మేం!
తూటా దిగినా
లాఠీ విరిగినా
థర్డ్ డిగ్రీ ప్రయోగమైనా
ఎన్ కౌంటర్ అయినా
ఆవేశంలో ఆత్మహత్యైనా
పోయేది మా ప్రాణాలే!
మా శవాల మీద
పేలాలు ఏరుకుంటూ
రాజ్యాన్ని ఏలేది మీరూ!!
మా తల్లిదండ్రులకో దుశ్శాలువ
తరాల సరిపోయే సంపద మీ వాకిట
మా పేరు మీద ఓ స్మారకం
రాజ్యమే నిర్మాణం ఓ కొత్త ఒరవడి
డబ్బులు మావే
దరువులూ మావే
రాజ్యంలో భాగస్వామ్యం మేమెరుగం
మేం కానరాం
ఏనాడో ఒకనాడు
ఉప్పెనై విరుచుకుపడక మానదులే!
మేం నిర్మించుకుంటేనే
అది యాది
మీరు నిర్మిస్తే
అది ముమ్మాటికీ ఎత్తుగడే!

# కిమ్ జోంగ్ ఉన్ తాగే వైన్ ధర ఎంత ఉంటుందో తెలుసా



ఉత్తర కొరియా: ప్రస్తుతం ఉత్తర కొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. అయినప్పటికీ కూడా ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ విలసవంతమైన సౌకర్యాలు మాత్రం తగ్గడం లేదు. అతడు ఎక్కవగా రూ.5 లక్షలకు పైగా విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని సేవిస్తాడని యూకేకు చెందిన రక్షణ రంగ నిపుణులు ఓ పత్రికకు తెలిపారు.

ప్రస్తుతం ఉత్తర కొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. అయినప్పటికీ కూడా ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ విలసవంతమైన సౌకర్యాలు మాత్రం తగ్గడం లేదు. అతడు ఎక్కవగా రూ.5 లక్షలకు పైగా విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని సేవిస్తాడని యూకేకు చెందిన రక్షణ రంగ నిపుణులు ఓ పత్రికకు తెలిపారు.

ప్రస్తుతం ఉత్తర కొరియా తీవ్రమైన ఆహార సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. అయినప్పటికీ కూడా ఆ దేశ అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ విలసవంతమైన సౌకర్యాలు మాత్రం తగ్గడం లేదు. అతడు ఎక్కవగా రూ.5 లక్షలకు పైగా విలువ చేసే హెన్నెస్సీ మద్యాన్ని సేవిస్తాడని యూకేకు చెందిన రక్షణ రంగ నిపుణులు ఓ పత్రికకు తెలిపారు.

అలాగే కిమ్ జోంగ్ ఉన్‌కు ఇష్టమైన బ్రెజిలీయన్ కాఫీ కోసం ప్రతిఏడాది 9.6 లక్షల డాలర్లు ఖర్చు చేస్తున్నారు. అంతేకాదు అతడు తాగే సిగరెట్లు కూడా బంగారు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. అలాగే కిమ్‌కు మద్యంతో పాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారుచేసే పర్మా హెూమ్ ఇంకా స్విస్ చీజ్‌ను ఆ దేశం దిగుమతి చేసుకుంటుంది.

అలాగే కిమ్ జోంగ్ ఉన్‌కు ఇష్టమైన బ్రెజిలీయన్ కాఫీ కోసం ప్రతిఏడాది 9.6 లక్షల డాలర్లు ఖర్చు చేస్తున్నారు. అంతేకాదు అతడు తాగే సిగరెట్లు కూడా బంగారు రేకుతో చుట్టి ఉంటాయని పేర్కొన్నారు. అలాగే కిమ్‌కు మద్యంతో పాటు తినేందుకు ఇటలీలో ప్రత్యేకంగా తయారుచేసే పర్మా హెూమ్ ఇంకా స్విస్ చీజ్‌ను ఆ దేశం దిగుమతి చేసుకుంటుంది.

గతంలో కిమ్, అతని తండ్రి కలిసి కొబే స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో కూడిన ఆహారం తీసుకునేవాడని అతడి దగ్గర పనిచేసిన వాళ్లు చెప్పారు. 1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ప్రత్యేకంగా ఇటలీ నుంచి ఓ చెఫ్‌ను కూడా తీసుకొచ్చినట్లు తెలిసింది.

గతంలో కిమ్, అతని తండ్రి కలిసి కొబే స్టీక్స్, క్రిస్టల్ షాంపైన్‌తో కూడిన ఆహారం తీసుకునేవాడని అతడి దగ్గర పనిచేసిన వాళ్లు చెప్పారు. 1997లో కిమ్ కోసం పిజ్జాలు చేసేందుకు ప్రత్యేకంగా ఇటలీ నుంచి ఓ చెఫ్‌ను కూడా తీసుకొచ్చినట్లు తెలిసింది.

అలాగే కిమ్ 2014లో తన లైంగిక సామర్థ్యం పెంచుకోవడం కోసం ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని విషయం తెలిసింది. గతంలో అతడు 136 కిలోలు కూడా దాటిపోయారు. ఇది అప్పట్లో దక్షిణ కొరియా ఇంటిలిజెన్స్ సంస్థ తన పరిశోధనల్లో కిమ్ ఆహరపు అలవాట్ల గురించి చెప్పిన నివేదికలో వెల్లడైంది.

అలాగే కిమ్ 2014లో తన లైంగిక సామర్థ్యం పెంచుకోవడం కోసం ఖరీదైన స్నేక్ వైన్ తాగేవాడని విషయం తెలిసింది. గతంలో అతడు 136 కిలోలు కూడా దాటిపోయారు. ఇది అప్పట్లో దక్షిణ కొరియా ఇంటిలిజెన్స్ సంస్థ తన పరిశోధనల్లో కిమ్ ఆహరపు అలవాట్ల గురించి చెప్పిన నివేదికలో వెల్లడైంది.

రోనా తర్వాత ఉత్తర కొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొంది. దీనిపై పలు అంతర్జాతీయ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. చెనా నుంచి కూడా ఎరువులు, ఆహారోత్పత్తికి అవసరమైన పరికరాలతో పాటు ధాన్యాల దిగుబడి కూడా ఆ దేశం ఆపివేసింది. దీనివల్ల ఆ దేశంలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలైంది.

కరోనా తర్వాత ఉత్తర కొరియాలో తీవ్ర ఆహార సంక్షోభం నెలకొంది. దీనిపై పలు అంతర్జాతీయ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. చెనా నుంచి కూడా ఎరువులు, ఆహారోత్పత్తికి అవసరమైన పరికరాలతో పాటు ధాన్యాల దిగుబడి కూడా ఆ దేశం ఆపివేసింది. దీనివల్ల ఆ దేశంలో పంట దిగుబడి లేక ఆహార సంక్షోభం మొదలైంది.

# మనిషి చేస్తున్న పనులతో ప్రకృతి కన్నెర్ర.. పెరుగుతున్న ఉష్ణోగ్రతతో ప్రమాదంలో కంటి చూపు..



**అమెరికా:** వాతావరణ మార్పు మనిషి దృష్టిపై చెడు ప్రభావాన్ని చూపుతోంది. ఇదే విషయంపై అమెరికాలోని 50 రాష్ట్రాల్లో 1.7 మిలియన్ల మందిపై జరిపిన పరిశోధనలో వెల్లడైందని శాస్త్రజ్ఞులు చెప్పారు. మానవ తప్పిదాలతో పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయి. కాలాలు మారుతున్నాయి. రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అయితే ఇలా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మనుషులను అంధులను చేస్తున్నాయి. ఇటీవలి పరిశోధనలో ఈ విషయం వెల్లడైందని కెనడియన్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అమెరికాలోని 50 రాష్ట్రాల్లోని 1.7 మిలియన్ల మందిపై జరిపిన పరిశోధనలో వాతావరణ మార్పులు మనిషి చూపుపై చెడు ప్రభావాన్ని చూపుతోందని వెల్లడైంది. పరిశోధనలో శాస్త్రవేత్తలు వేడి ఉష్ణోగ్రతలో నివసించే ప్రజలపై ఉష్ణోగ్రత గరిష్ట ప్రభావం ఎలా కనిపిస్తుందో చెప్పారు. మానవ తప్పిదాలతో పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయి. కాలాలు మారుతున్నాయి. రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. అయితే ఇలా ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు మనుషులను అంధులను చేస్తున్నాయి. ఇటీవలి పరిశోధనలో ఈ విషయం వెల్లడైందని కెనడియన్ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అమెరికాలోని 50 రాష్ట్రాల్లోని 1.7 మిలియన్ల మందిపై జరిపిన పరిశోధనలో వాతావరణ మార్పులు మనిషి చూపుపై చెడు ప్రభావాన్ని చూపుతోందని వెల్లడైంది. పరిశోధనలో శాస్త్రవేత్తలు వేడి ఉష్ణోగ్రతలో నివసించే ప్రజలపై ఉష్ణోగ్రత గరిష్ట ప్రభావం ఎలా కనిపిస్తుందో చెప్పారు. శీతల ప్రదేశాలతో పోలిస్తే వేడి ప్రాంతాల్లో నివసించే వారిలో 50 శాతం మంది కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు పరిశోధనలో తేలిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనికి సాధారణ కారణం సూర్యుడి నుండి భూమికి వచ్చే అతినీలలోహిత కిరణాలు. ఇవి కంటిలోని కార్నియా, లెన్స్, రెటీనాను దెబ్బతీస్తున్నాయి. అంతేకాదు కళ్లు దురద, ఇన్ఫెక్షన్ కలిగి ఇబ్బంది పడతారు.

శీతల ప్రదేశాలతో పోలిస్తే వేడి ప్రాంతాల్లో నివసించే వారిలో 50 శాతం మంది కంటి సమస్యలతో బాధపడుతున్నట్లు పరిశోధనలో తేలిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. దీనికి సాధారణ కారణం సూర్యుడి నుండి భూమికి వచ్చే అతినీలలోహిత కిరణాలు. ఇవి కంటిలోని కార్నియా, లెన్స్, రెటీనాను దెబ్బతీస్తున్నాయి. అంతేకాదు కళ్లు దురద, ఇన్ఫెక్షన్ కలిగి ఇబ్బంది పడతారు. దీంతో పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఇదే అనేక ప్రమాదాలను సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.1 సెల్సియస్‌కు చేరుకుంది. గ్లోబల్ టెంపరేచర్ మరింత పెరిగే అవకాశం ఉందని ఈ అధ్యయనాన్ని నిర్వహించిన యూనివర్సిటీ ఆఫ్ టొరంటో పరిశోధకుడు ఎస్మే ఫుల్లర్ థామ్సన్ చెప్పారు. అటువంటి పరిస్థితిలో వృద్ధుల కంటి సమస్య మరింత పెరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దీంతో పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ఇదే అనేక ప్రమాదాలను సృష్టిస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.1 సెల్సియస్‌కు చేరుకుంది. గ్లోబల్ టెంపరేచర్ మరింత పెరిగే అవకాశం ఉందని ఈ అధ్యయనాన్ని నిర్వహించిన యూనివర్సిటీ ఆఫ్ టొరంటో పరిశోధకుడు ఎస్మే ఫుల్లర్ థామ్సన్ చెప్పారు. అటువంటి పరిస్థితిలో వృద్ధుల కంటి సమస్య మరింత పెరగకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిశోధకుడు థామ్సన్ మాట్లాడుతూ తగ్గుతున్న కంటి చూపుకి సగటు ఉష్ణోగ్రత మధ్య ఉన్న సంబంధం ఆశ్చర్యకరమైనదని చెబుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఆందోళన పెరుగుతున్నది. జర్నల్ ఆఫ్తాల్మిక్ ఎపిడెమియాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం, ఈ అధ్యయనంలో 2012 నుండి 2017 వరకు 65 ఏళ్ల వయస్సు ఉన్నవారి డేటా ఉంది. అంతే కాదు పరిశోధనలో పాల్గొన్న వ్యక్తుల నుంచి కంటి దృష్టిపై సమాచారాన్ని తీసుకున్నారు. కొందరికి కంటి అద్దాలు పెట్టుకున్నాచూపు తగ్గడం, వెలుతురు తగ్గడం గమనించారు. పరిశోధకుడు థామ్సన్ మాట్లాడుతూ తగ్గుతున్న కంటి చూపుకి సగటు ఉష్ణోగ్రత మధ్య ఉన్న సంబంధం ఆశ్చర్యకరమైనదని చెబుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఆందోళన పెరుగుతున్నది. జర్నల్ ఆఫ్తాల్మిక్ ఎపిడెమియాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం, ఈ అధ్యయనంలో 2012 నుండి 2017 వరకు 65 ఏళ్ల వయస్సు ఉన్నవారి డేటా ఉంది. అంతే కాదు పరిశోధనలో పాల్గొన్న వ్యక్తుల నుంచి కంటి దృష్టిపై సమాచారాన్ని తీసుకున్నారు. కొందరికి కంటి అద్దాలు పెట్టుకున్నాచూపు తగ్గడం, వెలుతురు తగ్గడం గమనించారు.

తాజా పరిస్థితిలో అనేక కంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. కంటి శుక్లాలతో ఇబ్బంది పడే అవకాశం ఉంది. కంటి లెన్స్ అస్పష్టంగా కనిపిస్తాయి. ఈ వ్యాధి అంధుడిని చేస్తుంది. అంతేకాదు గ్లకోమా ప్రమాదం కూడా ఉందని కళ్ళ ఆప్టిక్ నరం దెబ్బతింటుంది. న్యూయార్క్ లాంటి ప్రాంతాల్లో రిస్క్ తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. అదే సమయంలో ఫ్లోరిడా, టెక్సాస్, జార్జియా వంటి అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రదేశాలలో దీని ప్రమాదం ఎక్కువగా ఉందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. తాజా పరిస్థితిలో అనేక కంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. కంటి శుక్లాలతో ఇబ్బంది పడే అవకాశం ఉంది. కంటి లెన్స్ అస్పష్టంగా కనిపిస్తాయి. ఈ వ్యాధి అంధుడిని చేస్తుంది. అంతేకాదు గ్లకోమా ప్రమాదం కూడా ఉందని కళ్ళ ఆప్టిక్ నరం దెబ్బతింటుంది. న్యూయార్క్ లాంటి ప్రాంతాల్లో రిస్క్ తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. అదే సమయంలో ఫ్లోరిడా, టెక్సాస్, జార్జియా వంటి అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రదేశాలలో దీని ప్రమాదం ఎక్కువగా ఉందని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు.

# థంప్స్ అప్ ఎమోజి పెట్టాడు.. రూ. 50 లక్షల జరిమానా కట్టాడు.. కోర్టు తీర్పుతో షాకయ్యాడు..

**అమెరికా:** సోషల్ మీడియాలో రాయడానికి బదులు ఎమోజీలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అన్ని రకాల ఎమోజీలను విచక్షణారహితంగా ఉపయోగిస్తున్నారు. ఇది మొబైల్‌లో అభివృద్ధి చేయబడిన కొత్త ఫీచర్. కానీ అది కూడా చిక్కుకుపోవచ్చు.సోషల్ మీడియాలో మనం తరచుగా వివిధ రకాల లైక్-డిస్‌లైక్ ఎమోజీలను ఉపయోగిస్తుంటాం. వాటిలో ఒకటి థంప్స్ అప్ ఎమోజి.. దీనిలో బొటనవేలు ముద్ర పైకి చూపబడుతుంది. అయితే ఈ ఎమోజీ ఇప్పుడు ఓ వ్యక్తిని చిక్కుల్లోకి నెట్టేసింది. ఇప్పుడు చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోనేందుకు కారణంగా మారింది. థమ్స్ అప్ ఎమోజీతో సమ్మతి తెలిపినందుకు ఒక వ్యక్తికి కోర్టు రూ. 50 లక్షల జరిమానా విధించింది. ఈ ఘటన కెనడాలో జరిగింది. థమ్స్ అప్ ఎమోజీని సంతకంగానే పరిగణించాలని కోర్టు ఇచ్చిన తీర్పు%ా% ఇప్పుడు పెద్ద సంచలనంగా మారింది. కాబట్టి మీరు పబ్లిక్‌గా ఇలాంటి ఎమోజీ ఉపయోగించేటప్పుడు అజాగ్రత్తగా ఉండండి.ఎరు ఒకరి ప్రపోజల్‌పై థమ్స్ అప్ ఎమోజీని పంపినట్లయితే.. మీరు ఆ ప్రతిపాదనపై సంతకం చేశారని అర్థం. ఇది ఒక రకమైన ఒప్పందం అవుతుంది. కెనడాలోని సస్కట్చేవాన్‌లోని కింగ్స్ బెంచ్ కోర్టులో ఈ నిర్ణయం వెలువడింది.ఈ కేసుకు రెండేళ్లు పూర్తవుతుండగా.. ఇప్పుడు నిర్ణయం కోర్టు నుంచి వెలువడింది. ఒక ధాన్యం వ్యాపారి ఒక రైతు నుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి ఒప్పందాన్ని పంపాడు. ధర వగైరా ఆ ఒప్పందంలో రాసి ఉంది. మొబైల్‌లో ఒప్పందం పొందిన తర్వాత.. రైతు ఆ వ్యాపారికి థమ్స్ అప్ ఎమోజీని పంపాడు. డీల్ జరిగిందని వ్యాపారికి అర్థమైంది. అయితే డెలివరీ వంతు రాగానే ధర పెరుగుతుందని రైతు నిరాకరించాడు.ఈ విషయమై ధాన్యం వ్యాపారి కోర్టును ఆశ్రయించగా.. రైతు పంపిన థమ్స్అప్ ఎమోజీని రుజువుగా చూపించాడు. అయితే థమ్స్అప్ ద్వారా తనకు ఆఫర్ వచ్చిందని



చెప్పదలుచుకున్నట్లు రైతు తెలిపాడు. ఒప్పందానికి సమ్మతించినట్లుగా కాదని వివరణ ఇచ్చుకున్నాడు. కానీ, దాని అర్థం అలా కాదని కోర్టు తీర్పులో తెలిపింది. ఇంతకుముందు కూడా ఇలాంటి కేసులు తెరపైకి వచ్చాయని కోర్టు తన తీర్పులో పేర్కొంది. కొత్త సాంకేతిక మార్గాల యుగంలో, థంబ్స్ అప్ ఎమోజి మీరు పంపిన పత్రంపై సంతకం చేయడానికి సమానం.సూపర్ లాయర్స్ నివేదిక ప్రకారం, ఎమోజీని ఉపయోగించడం కోర్టు, చట్టం సందర్భంలో చోటు చేసుకుంది. వర్జీనియాలోని 12 ఏళ్ల బాలుడు ఎమోజీని ఉపయోగించి బెదిరింపు సందేశాలు పంపినందుకు నేరారోపణలు ఎదుర్కొన్నాడు. అదే సమయంలో, టెక్స్ట్ సందేశాల ద్వారా పంపబడిన ఎమోజీతో కూడిన వీలునామా కూడా న్యూజిలాండ్‌లో ఉంచబడింది.

## 20 ఏళ్ల క్రితమే వేడిని తట్టుకునేలా సృష్టించిన ఈకలు లేని కోళ్లు..



ఇజ్రాయెల్: సాధారణంగా వేసవి కాలంలో కోళ్లు ఉష్ణోగ్రతలు తట్టుకోలేక మరణిస్తుంటాయి. అయితే ఇలాంటి సమస్యను పరిష్కరించేందుకు ఇజ్రాయెల్‌కు చెందిన ఓ శాస్త్రవేత్త ఈకలు లేని కోళ్లను సృష్టించాడు. వాస్తవానికి ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న బాయిలర్ కోళ్లు జన్యుపరంగా మార్పు చేసినవి. మరో విషయం ఏంటంటే అవి దాణా ఎక్కవగా తింటాయి.

సాధారణంగా వేసవి కాలంలో కోళ్లు ఉష్ణోగ్రతలు తట్టుకోలేక మరణిస్తుంటాయి. అయితే ఇలాంటి సమస్యను పరిష్కరించేందుకు ఇజ్రాయెల్‌కు చెందిన ఓ శాస్త్రవేత్త ఈకలు లేని కోళ్లను సృష్టించాడు. వాస్తవానికి ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న బాయిలర్ కోళ్లు జన్యుపరంగా మార్పు చేసినవి. మరో విషయం ఏంటంటే అవి దాణా ఎక్కవగా తింటాయి.

సాధారణంగా వేసవి కాలంలో కోళ్లు ఉష్ణోగ్రతలు తట్టుకోలేక మరణిస్తుంటాయి. అయితే ఇలాంటి సమస్యను పరిష్కరించేందుకు ఇజ్రాయెల్‌కు చెందిన ఓ శాస్త్రవేత్త ఈకలు లేని కోళ్లను సృష్టించాడు. వాస్తవానికి ప్రస్తుతం మార్కెట్లో అందుబాటులో ఉన్న బాయిలర్ కోళ్లు జన్యుపరంగా మార్పు చేసినవి. మరో విషయం ఏంటంటే అవి దాణా ఎక్కవగా తింటాయి.

వి దాణా ఎక్కువగా తినడం వల్ల జీవప్రక్రియ వేగంగా జరగడంతో వాటి శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవి వేగంగా పెరగడంతోనే వ్యాపారులు డిమాండ్‌కు తగ్గట్లు మాంసాన్ని సరఫరా చేయలేకపోతున్నారు. ఇలాంటి కోళ్లు పెంచేందుకు కూలర్లు వాడాల్సిన పరిస్థితి వస్తోంది. ఒకవేల ఇవి వాడకపోతే కోళ్లు చనిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఈకలు లేని కోడి ఆలోచన పుట్టింది. అవి దాణా ఎక్కువగా తినడం వల్ల జీవప్రక్రియ వేగంగా జరగడంతో వాటి శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవి వేగంగా పెరగడంతోనే వ్యాపారులు డిమాండ్‌కు తగ్గట్లు మాంసాన్ని సరఫరా చేయలేకపోతున్నారు. ఇలాంటి కోళ్లు పెంచేందుకు కూలర్లు వాడాల్సిన పరిస్థితి వస్తోంది. ఒకవేల ఇవి వాడకపోతే కోళ్లు చనిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఈకలు లేని కోడి ఆలోచన పుట్టింది.ఇజ్రాయెల్‌కు చెందిన జన్యుశాస్త్రవేత్త అవిగ్డోర్ మొదటిసారిగా 2002లో ఈకలు లేని కోళ్ల జాతిని అభివృద్ధి చేశారు. అయితే కొత్త రకం చికెన్‌ను అభివృద్ధి చేయడానికి ఆయన పలు అసహజ, అనైతిక జన్యుమార్పులు చేశారని విమర్శలు కూడా వచ్చాయి. కానీ అవిగ్డోర్ మాత్రం ఈకల లేని కోళ్లను, బాయిలర్ కోళ్లను మాత్రమే తీసుకొని ప్రయోగాలు చేశానని స్పష్టం చేశారు. తాను అభివృద్ధి చేసిన కోళ్లు జన్యుపరంగా మార్పు చేసింది కాదని తెలిపారు. ఇజ్రాయెల్‌కు చెందిన జన్యుశాస్త్రవేత్త అవిగ్డోర్ మొదటిసారిగా 2002లో ఈకలు లేని కోళ్ల జాతిని అభివృద్ధి చేశారు. అయితే కొత్త రకం చికెన్‌ను అభివృద్ధి చేయడానికి ఆయన పలు అసహజ, అనైతిక జన్యుమార్పులు చేశారని విమర్శలు కూడా వచ్చాయి. కానీ అవిగ్డోర్ మాత్రం ఈకల లేని కోళ్లను, బాయిలర్ కోళ్లను మాత్రమే తీసుకొని ప్రయోగాలు చేశానని స్పష్టం చేశారు. తాను అభివృద్ధి చేసిన కోళ్లు జన్యుపరంగా మార్పు చేసింది కాదని తెలిపారు.ఈ రకం కోళ్లల్లో 50 ఏళ్ల నాటి లక్షణాలు ఉన్నాయని తెలిపారు. అలాగే వాటి రూపం అసాధారణంగా ఉండటం వల్ల ప్రపంచం దృష్టిని అవి ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. తక్కువగా ఆహారం తీసుకోవడం, తొందరగా పెరగడం, కూలర్లు లాంటివి అవసరం లేకుండానే వేడిని తట్టుకనే లక్షణాలు ఆ జాతి కోళ్లలో ఉన్నట్లు పేర్కొన్నారు. వడదెబ్బ, అధిక ఉష్ణోగ్రతలు, చర్మవ్యాధులు, దోమకాట్లను ఈ కోళ్లు తట్టుకుంటాయని తెలిపారు. ఈ రకం కోళ్లల్లో 50 ఏళ్ల నాటి లక్షణాలు ఉన్నాయని తెలిపారు. అలాగే వాటి రూపం అసాధారణంగా ఉండటం వల్ల ప్రపంచం దృష్టిని అవి ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. తక్కువగా ఆహారం తీసుకోవడం, తొందరగా పెరగడం, కూలర్లు లాంటివి అవసరం లేకుండానే వేడిని తట్టుకనే లక్షణాలు ఆ జాతి కోళ్లలో ఉన్నట్లు పేర్కొన్నారు. వడదెబ్బ, అధిక ఉష్ణోగ్రతలు, చర్మవ్యాధులు, దోమకాట్లను ఈ కోళ్లు త్టుకుంటాయని తెలిపారు. అయితే ఈ ఈకలు లేని కోడిని సృష్టించి 20 ఏళ్లు దాటినప్పటికీ అవి మార్కెట్లోకి ఎక్కవగా రాకపోవడానికి ముఖ్య కారణం వాటి అసహజ రూపం. అలాగే మగ కోళ్లు కూడా వాటితో సంభోగం చేసేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవి. మరో విషయం ఏంటంటే నాన్ వెజ్ ప్రియులు కూడా వీటిని అసహ్యించుకున్నారు. ఇవి అనారోగ్యం అని మరికొందరు ఈ కోళ్లను వ్యతిరేకించారు.అయితే ఈ ఈకలు లేని కోడిని సృష్టించి 20 ఏళ్లు దాటినప్పటికీ అవి మార్కెట్లోకి ఎక్కవగా రాకపోవడానికి ముఖ్య కారణం వాటి అసహజ రూపం. అలాగే మగ కోళ్లు కూడా వాటితో సంభోగం చేసేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవి. మరో విషయం ఏంటంటే నాన్ వెజ్ ప్రియులు కూడా వీటిని అసహ్యించుకున్నారు. ఇవి అనారోగ్యం అని మరికొందరు ఈ కోళ్లను వ్యతిరేకించారు.

## ప్రియురాలి కోసం రూ. 900 కోట్ల వీలునామా.. ఇటలీ మాజీ ప్రధాని బెర్లుస్కోనీ ప్రేమ కథ ఇది



ఇటలీ: ప్రియురాలి కోసం రూ. 900 కోట్ల వీలునామా రాసిన ఓ ప్రేమికుడు. తాను చనిపోతూ ఈ వీలునామా రాయడం ఇప్పుడు పెద్ద చర్చకు దారి తీసింది. ఇటలీలో బిలియనీర్‌గా పేరున్న టైకూన్..బెర్లుస్కోనీ దశాబ్దాలుగా ఇటలీలో బిలియనీర్ మీడియా టైకూన్, ప్రధాన మంత్రిగా అధికారంలో ఉన్నారు. అతను 86 ఏళ్ల వయస్సులో జూన్ 12 న మరణించారు. ది గార్డియన్ నివేదిక ప్రకారం, ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ గత నెలలో మరణించారు.

బెర్లుస్కోనీ దశాబ్దాలుగా ఇటలీలో బిలియనీర్ మీడియా టైకూన్, ప్రధాన మంత్రిగా అధికారంలో ఉన్నారు. అతను 86 ఏళ్ల వయస్సులో జూన్ 12 న మరణించారు. ది గార్డియన్ నివేదిక ప్రకారం, ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ గత నెలలో మరణించారు.

సిల్వియో బెర్లుస్కోనీ తన 33 ఏళ్ల ప్రియురాలు మార్టా ఫాసినా కోసం రూ.900 కోట్లను తన వీలునామాలో రాసిపెట్టారు. ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ నికర విలువ 6 బిలియన్ యూరోల కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేయబడింది.

సిల్వియో బెర్లుస్కోనీ తన 33 ఏళ్ల ప్రియురాలు మార్టా ఫాసినా కోసం రూ.900 కోట్లను తన వీలునామాలో రాసిపెట్టారు. ఇటలీ మాజీ ప్రధాని సిల్వియో బెర్లుస్కోనీ నికర విలువ 6 బిలియన్ యూరోల కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేయబడింది.

బెర్లుస్కోనీ, మార్టా ఫాసినా మధ్య సంబంధం మార్చి 2020లో ప్రారంభమైంది. అయితే వారిద్దరూ చట్టబద్ధంగా పెళ్లి చేసుకోలేదు. బెర్లుస్కోనీ, మార్టా ఫాసినా మధ్య సంబంధం మార్చి 2020లో ప్రారంభమైంది. అయితే వారిద్దరూ చట్టబద్ధంగా పెళ్లి చేసుకోలేదు.మార్తా ఫసినా, 33, 2018 సాధారణ ఎన్నికల నుండి ఇటాలియన్ పార్లమెంట్ దిగువ సభ సభ్యురాలు.వార్తా ఫసినా, 33, 2018 సాధారణ ఎన్నికల నుండి ఇటాలియన్ పార్లమెంట్ దిగువ సభ సభ్యురాలు.ర్తా ఫాసినా 1994లో బెర్లుస్కోనీ తొలిసారిగా రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు స్థాపించిన ఫోర్జా ఇటాలియాలో సభ్యుడు. మార్తా ఫాసినా 1994లో బెర్లుస్కోనీ తొలిసారిగా రాజకీయాల్లోకి ప్రవేశించినప్పుడు స్థాపించిన ఫోర్జా ఇటాలియాలో సభ్యుడు.